కాంచి శ్రీజయమణి పబ్లికేషన్స్

RNI No. APTEL / 2014/1297158

# శ్రీ మణికంఠ

ఆధ్యాత్మిక, సామాజిక త్రైమాసిక పత్రిక

సంపాదకులు: పచ్చార్ల ఆంజినేయులు నాయుడు
సహసంపాదకులు : కోడూరు శ్రీకాంత్

Valume :3 Issue : 3 March - May - 2017 Pages: 10 Rs.6/-

సంపుటి :3 సంచిక : 3 మార్చి - మే , 2017 పేజీలు :10 వెల : 6/-

**శబరిమలై ఆలయంలో అయ్యప్ప స్వామి దర్శనానికి మహిళల ప్రవేశం అనుమతి సబబేనా...?**

**పాఠకులు తమ అభిప్రాయాలను ఈ క్రింది చిరునామాకు పంపగలరు.**

పేరు.........................................................................

చిరునామా..................................................................

సెల్:...........................................................................

మీ అభిప్రాయం ...........................................................

.................................................................................

.................................................................................

చిరునామా : శ్రీమణికంఠ త్రైమాసిక ఆధ్యాత్మిక, సామాజిక పత్రిక
ఎడిటర్ : పచ్చార్ల ఆంజనేయులు నాయుడు, డి.నెం. 1/54, తుమ్మలకుంట్లపల్లి (పోస్ట్),
ఓ.డి.చెరువు మండలం, అనంతపురం జిల్లా - 515 561.

## బ్రహ్మ వయస్సు 155521972949113 సం॥



మనం మన కుటుంబ సభ్యుల యొక్క మా పెద్దల, గురువుల, మానవాతార పురుషుల యొక్క పుట్టినరోజు పండుగలను ఘనంగా జరుపుకుంటూ ఏ ఏటికాయేడు కలుపుకుంటూ వారి వారి వయస్సులను లెక్కించుకొంటున్నాము. అలాగే భారతదేశమందలి చాతుర్వర్ణముల వారు ఈ సృష్టికర్తయిన బ్రహ్మదేవుని పుట్టిన రోజగు చైత్రశుద్ధ పాడ్యమిని పరంపరగా జరుపుకొంటూ ఏ సంవత్సరమునకు ఆ సంవత్సరం కలుపు కుంటూ నాటి నుండి నేటి వరకూ 'శ్రీ మహావిష్ణోరాజ్ఞయా ప్రవర్తమానస్య అద్యహ బ్రాహ్మణహా ద్వితీయ పరార్థేశ్వేత వరాహ కల్పే...' మొదలుగా సంకల్పమను చెప్పుకొనుచూ లేక చెప్పించుకొనుచూ లెక్కించుకొంటున్నాము.

వివరాలు 2లో...

## శ్రీమద్బ్రహ్మాండపురాణమున రుద్రనారద సంవాదరూపమగు

# "ఖాదిరి మహాత్మ్యము"



**మార్చి 18న, బ్రహ్మరథోత్సవము.**

4,5,6,7 పేజీలలో...

## సౌర, చాంద్రమానాల సమన్వయమే

# "యుగాది"

మార్చి 29న ఉగాది సందర్భంగా

వివరాలు 3లో...

## పుట్టినప్పటి నుండి బాల్యదశ వరకు పిల్లలకు ఇవ్వవలసిన ఆహారం...



**డా॥ సి.వి.మదన్‌కుమార్‌తో ఇంటర్వ్యూ**

8వ పేజీలో...



## అంతా రామమయం... జగమంతా రామమయం

ఏప్రిల్ 5న శ్రీరామ నవమి

## నాటి అమరావతే... నేటి అమడగూరు



# ఇఫ్తార్ ప్రేమైక విందు

మే 28న రంజాన్ ప్రారంభం సందర్భంగా

వివరాలు... 9వ పేజీలో...

## ఓడిసిలో శివలింగం ఆకారంలో ఆలయ నిర్మాణం !!



శివలింగం రూపంలో ఉన్న ఆలయం నమూనా

ఓడిచెరువు సమీపంలో యం.కొత్తపల్లి బండపైన వెలసిన శ్రీ అయ్యప్పస్వామి దేవాలయం వద్ద శివలింగం రూపంలో ఆలయం నిర్మించే ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు తెలిపారు. నెల్లూరుకు చెందిన సందీప్‌రెడ్డి బెంగుళూరులో నివాసం ఉంటూ జనవరి 18న అయ్యప్పస్వామి ఆలయం వద్ద శివాలయం నిర్మాణానికి శివలింగం అందించినట్లు తెలిపారు. శివలింగం ప్రతిష్ట కొరకు ఆలయాన్ని శివలింగం రూపంలో నిర్మించేందుకు దాతల సహాయ సహకారాలు కోరుతున్నట్లు తెలిపారు. అలాగే శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని సుమారు 33 అడుగులు ఎత్తు నిర్మించేందుకు దాతలు ముందుకు వస్తున్నారన్నారు.



# బ్రహ్మ వయస్సు 155521972949113 సం॥



మనం మన కుటుంబ సభ్యుల యొక్క మా పెద్దల, గురువుల, మానవాతార పురుషుల యొక్క పుట్టినరోజు పండుగలను ఘనంగా జరుపుకుంటూ ఏ ఏటికాయేడు కలుపుకుంటూ వారి వారి వయస్సులను లెక్కించుకొంటున్నాము. అలాగే భారతదేశమందలి చాతుర్వర్ణముల వారు ఈ సృష్టికర్తయిన బ్రహ్మదేవుని పుట్టిన రోజగు చైత్రశుద్ధ పాడ్యమిని పరంపరగా జరుపుకొంటూ ఏ సంవత్సరమునకు ఆ సంవత్సరం కలుపుకుంటూ నాటి నుండి నేటి వరకూ 'శ్రీ మహావిష్ణోరాజ్ఞయా ప్రవర్తమానస్య అద్యహ బ్రాహ్మణహ ద్వితీయ పరార్థేశ్వేత వరాహ కల్పే...' మొదలుగా సంకల్పమను చెప్పుకొనుచూ లేక చెప్పించుకొనుచూ లెక్కించుకొంటున్నాము.

ఆ విధముగా లెక్కించుకొంటూ రాగా బ్రాహ్మణమున ఆయనకు నేటికి అనగా ఈ 'హేమలాంబి నామ సంవత్సరమునకు ఏబది సంవత్సరములు నుండి ఏబది నాల్గువ సంవత్సరములో మొదటిరోజగు ఈ 'శ్వేత వరాహ కల్ప' సృష్టి నడక ఆరంభించినది లగాయత్తు నేటికి అనగా ఈ వైవస్వత మన్వంతర 28వ కలియుగం 5109 సం॥నకు (ఎ.డి.2007-2008) లెక్కించు కొంటే ఆయనకు ఇది 155521972949113 సంవత్సరములు నిండి 113 సం॥ పుట్టిన రోజు పండుగవుతుంది. ఇదే సూర్యసిద్ధాంతమండలి లెక్కకూడాను. ఈ బ్రహ్మ వయోగణనంతర భాగంగా ఈ కల్పాది సృష్టికి ఇది 197294113వ పుట్టిన రోజు బ్రహ్మ యొక్క పగలు, రాత్రి కలిసిన రోజులు 869 కోట్ల సౌర సంవత్సరములు. ఈ సంఖ్యచే నూరు సంవత్సరములు బ్రహ్మకు పమాయుద్ధాయము. అనగా 31104000000000 కోట్ల సౌరసంవత్సరములు.

దీనినే మనము ఉగాది, యుగాది, సంవత్సరాది అను పేర్లతో పండుగగా జరుపుకొంటున్నాము. ఈ పేర్లు ఎలా వచ్చాయో ముందుగా తెలుసుకొన్న పిమ్మట ఆనాడు ఆచారంగా సేవించే ఉగాది పచ్చడిలోని అంతరార్థాన్ని వివరంగా తెలుసుకొందాం. ఇక ఈ సృష్టి ఎప్పుడు జరిగిందో నారద పురాణంలో ఈ విధంగా చెప్పబడినది ॥శో॥ చైత్రే మాసి జగద్బ్రహ్మ ససర్ణ ప్రద్మేహని ॥శుక్ల పక్షే సమగ్రం వై తదా సూర్యోదయే సతి వత్సరాధౌ వసంతాదౌ రవిరాజ్యే తదైవ చ॥

అనగా 'సంవత్సరాదిన, వసంతఋతువు ప్రారంభమున, చైత్రమాస, శుక్లపక్ష పాడ్యమి రోజున సూర్యమవుతున్న కాలమున, సూర్యుడధి నాయకుడుగా యున్న దినమున (అనగా ఆదివారమున) బ్రహ్మదేవుడీ సృష్టిని బహిర్గత మొనర్చియున్నాడు.

'సృష్ట్యాదౌ బ్రహ్మణా క్రంతి వుత్తరేవతి యోగతారాసన్న ప్రదేసే సర్వగ్రహణం నివేశితత్వాత్త దవధితో గ్రహచలాత్ సృష్టిదౌ అర్కవార సద్భవత్ తదద్య, దినమాన వర్షేశ్వరహా అని చెప్పబడింది.

మన చాంద్రమానమున అనుసరించి నిర్మించిన పంచాంగము ప్రకారం 60 సంవత్సరములు కాల చక్రము. గత శతాబ్దిలో, 1987లో మొదటిదైన 'ప్రభవ' నామ సంవత్సరము మొదలైనది. ప్రస్తుతము 2017-18 నామ సంవత్సరములోనికి అడుగుపెట్టాం.

## వరుసగా 60 సంవత్సరముల పేర్లు తెలుసుకుందాం.

| క్ర.సం. | తెలుగు సం॥ | ఆంగ్ల సం॥ | క్ర.సం. | తెలుగు సం॥ | ఆంగ్ల సం॥ | క్ర.సం. | తెలుగు సం॥ | ఆంగ్ల సం॥ | క్ర.సం. | తెలుగు సం॥ | ఆంగ్ల సం॥ |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1. | ప్రభవ | 1987-88 | 16. | చిత్రభాను | 2002-03 | 31. | హేమలాంబి | 2017-18 | 46. | పరీధావి | 2032-33 |
| 2. | విభవ | 1988-89 | 17. | స్వభాను | 2003-04 | 32. | విళంబి | 2018-19 | 47. | ప్రమాదీచ | 2033-34 |
| 3. | శుక్ల | 1989-90 | 18. | తారణ | 2004-05 | 33. | వికారి | 2019-20 | 48. | ఆనంద | 2034-35 |
| 4. | ప్రమోదూత | 1990-91 | 19. | పార్థివ | 2005-06 | 34. | శార్వరి | 2020-21 | 49. | రాక్షస | 2035-36 |
| 5. | ప్రజోత్పత్తి | 1991-92 | 20. | వ్యయ | 2006-07 | 35. | ప్లవ | 2021-22 | 50. | నల | 2036-37 |
| 6. | అంగీరస | 1992-93 | 21. | సర్వజిత్ | 2007-08 | 36. | శుభకృత్ | 2022-23 | 51. | పింగళ | 2037-38 |
| 7. | శ్రీముఖ | 1993-94 | 22. | సర్వధారి | 2008-09 | 37. | శోభకృత్ | 2023-24 | 52. | కాలయుక్తి | 2038-39 |
| 8. | భావ | 1994-95 | 23. | విరోధి | 2009-10 | 38. | క్రోధి | 2024-25 | 53. | సిద్ధార్థ | 2039-40 |
| 9. | యువ | 1995-96 | 24. | వికృతి | 2010-11 | 39. | విశ్వావసు | 2025-26 | 54. | రౌద్రి | 2040-41 |
| 10. | ధాత | 1996-97 | 25. | ఖర | 2011-12 | 40. | పరాభవ | 2026-27 | 55. | దుర్మతి | 2041-42 |
| 11. | ఈశ్వర | 1997-98 | 26. | నందన | 2012-13 | 41. | ప్లవంగ | 2027-28 | 56. | దుందుభి | 2042-43 |
| 12. | బహుధాన్య | 1998-99 | 27. | విజయ | 2013-14 | 42. | కీలక | 2028-29 | 57. | రుధిరోద్గారి | 2043-44 |
| 13. | ప్రమాది | 1999-2000 | 28. | జయ | 2014-15 | 43. | సౌమ్య | 2029-30 | 58. | రక్తాక్షి | 2044-45 |
| 14. | విక్రమ | 2000-01 | 29. | మన్మథ | 2015-16 | 44. | సాధారణ | 2030-31 | 59. | క్రోధన | 2045-46 |
| 15. | వృష | 2001-02 | 30. | దుర్ముఖి | 2016-17 | 45. | విరోధికృతు | 2031-32 | 60. | అక్షయ | 2046-47 |

సేకరణ : పచ్చార్ల ఆంజనేయులు నాయుడు, సంపాదకులు

# గోపూజ పోస్టర్ విడుదల



పోస్టర్లు విడుదల చేస్తున్న అధికారులు

తిరుమల తిరుపతి దేవ స్థానం, హిందూ ధర్మప్రచారపరిషత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైకుంఠ ఏకా దశి సందర్భంగా గోపూజ కార్యక్రమం పోస్టర్‌లను విడుదల చేశారు. ఈ సందర్భంగా అయ్యప్ప దేవాలయ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గోపూజ కార్యక్రమాన్ని గ్రామాల్లోని దేవాలయాల్లో నిర్వహించాలని కోరారు. గోపూజ చేస్తే సర్వదేవతలను పూజించినట్లేనని ఆయన పేర్కొన్నారు. ఉదయం 5 గంటల నుండి 7 గంటల వరకు పూజాసామగ్రి, తీర్థప్రసాదాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మండల ప్రత్యేక అధికారి శివప్రసాద్ రాజు, తహసీల్దార్ ఆంజనేయులు, ఎంపీడీఓ కావలి నాగరాజు, డిప్యూటీ తహసీల్దార్ మహబూబ్‌పీరా, ఏఎస్ఓ గంగాధర్, వీఆర్‌ఓలు బాలప్ప, అఖిలేష్‌రెడ్డి, అయ్యప్ప మాలధారులు టిన్ను మల్లిఖార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో గో పూజలు

తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఆధ్వర్యంలో ఓడిచెరువు మండలంలోని కొత్తపల్లి అయ్యప్ప ఆలయంలో / జనవరి 8వతేదీన వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని పూజారి తోయరాజు గోపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ గోపూజకు ముఖ్యఅతిథులుగా కేజీబీపీ ఎస్ఓ ధనలక్ష్మి, టిన్నూ విద్యాసదన్ పాఠశాల కరస్పాండెంట్ మల్లికార్జునరెడ్డి హాజరయ్యారు. అనంతరం తిరుమల తిరుపతి దేవస్థానం వారు పంపిన తీర్థప్రసాదాలను విచ్చేసిన భక్తులకు అందజేశారు.



# అయ్యప్ప ఆలయానికి శివలింగం వితరణ



ఓడిచెరువు మండల పరిధిలోని ఎం.కొత్తపల్లి అయ్యప్ప దేవాలయానికి దాల్ మైల్స్ సెంటర్ ఎంటర్ ప్రైజర్స్ ఛైర్మెన్ సందీప్‌రెడ్డి రూ. 50 వేలు విలువ చేసే శివలింగాన్ని వితరణ చేశారు. బెంగుళూరు నుంచి ప్రత్యేక వాహనంలో శివలింగాన్ని తీసుకువచ్చి అయ్యప్ప దేవాలయ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడుకు అందించారు. ఈ సందర్భంగా ఆలయ సంకల్పకులు మాట్లాడుతూ.. బెంగుళూరులో బిల్డర్‌గా ఉన్న ఈయన ఆలయానికి శివలింగం ఇవ్వడానికి ముందుకు వచ్చారన్నారు. ఆలయ ఆవరణంలో సర్వదేవత విగ్రహ ఉప ఆలయాలు నిర్మాణంలో భాగంగా శివలింగాన్ని ఎం.కొత్తపల్లి వాసులు భాస్కర్‌రెడ్డి సహకారంతో దాత ముందుకు రావడం హర్షనీయమన్నారు. శివలింగాన్ని నీళ్లలో ఉంచి పూజారీ కొయరాజు ప్రత్యేక పూజలు ననిర్వహించారు. ఈ కార్యక్రమాలంలో ఆలయ సభ్యులు సూరి, రాము, ఉత్తమరెడ్డి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



స్వాగతం... సుస్వాగతం...
శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి
బ్రహ్మరథోత్సవానికి విచ్చేయు
అశేష భక్తజనానికి స్వాగతం... సుస్వాగతం...
శ్రీ హేమలాంబి నామ తెలుగు
నూతన సంవత్సరాది 'ఉగాది', మరియు
'శ్రీరామనవమి', శుభాకాంక్షలు...


కందికుంట వెంకటప్రసాద్
టిడిపి కదిరి ఇన్‌ఛార్జ్


# శ్రీవారి సేవలో కందికుంట దంపతులు



శ్రీమత్ ఖాద్రీ నరసింహస్వామి 2017 బ్రహ్మోత్సవాలలో భాగంగా కళ్యాణోత్సవమునకు కదిరి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కందికుంట వెంకట ప్రసాద్ దంపతులు లక్షలాది రూపాయలతో ఆలయంలో విద్యుద్దీపాలంకరణ, పుష్పాలంకర ణలతో పాటు, పలు చోట్ల ఆర్చీలు, అన్నప్రసాద వితరణను ఏర్పాటు చేయించారు. అంతేకాకుండా బ్రహ్మోత్స వాలలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు చేపట్టాలని అధికారులతో సమీక్షలు జరిపి స్వామివారి సేవలో పాల్గొంటున్నారు.

# సౌర, చాంద్రమానాల సమన్వయమే

# 'యుగాది'



ప్రకృతిని, ప్రకృతిలో జరిగే ప్రతి పరిణామాన్ని చూస్తూ, అర్థం చేసుకుంటూ మనిషి విజ్ఞానం పొందుతూ వచ్చాడు. తన నిత్యజీవనానికి సాయపడుతూ, సంతోషం నింపే ప్రతి ముఖ్యపరిణామాన్ని పండుగ సందర్భంగానే భావిస్తూ వచ్చాడు. అలా ప్రారంభమైనదే ఉగాది పండుగ కూడా. మనం ఇప్పుడు 'ఉగాది' అనడానికే అలవాటుపడిపోయాం కానీ, కొందరు విజ్ఞుల అభిప్రాయం ప్రకారం ఈ పండుగను 'యుగాది' అనాలి. అలా అనడానికి ఒక కారణం ఉంది. ఆ కారణాన్ని తర్వాత చెప్పుకుందాం. చీకటి, వెలుగులను, కాలగమనాన్ని అర్థం చేసుకొనే క్రమంలో మనిసి మొట్టమొదట ఆధారపడింది చంద్రుడిమీదే. ఏ ఒక్క ప్రాంతంలోనో కాక, దాదాపు ప్రపంచంలోని ప్రతి ప్రాంతంలో మనిషి కల్పించుకున్న విశ్వాసాలు, కథలు, ఆచారాలు అన్నీ చంద్రుడితో సంబంధించే ఉంటాయి. ఆ తర్వాతే సూర్యుడు వ్యవసాయ సంస్కృతి అడుగుపెట్టాక కాలగమనాన్ని రుతువులను వగైరాలను గమనంలో ఉంచుకోడానికి సూర్య, చంద్రులు ఇద్దరు ఆధారమయ్యారు. ఆవిధంగా 'చాంద్రమాసం' పేరుతో చంద్రుని ఆధారంగా సాగించే కాలగణననూ, 'సౌరమానం' పేరుతో సూర్యుని ఆధారంగా సాగించే కాలగణననూ – రెండూ అమలులోకి వచ్చాయి. దానితో కాలగమనంలో కొంత తికమక ఏర్పడింది. ఇప్పటికీ ఆ తికమక అలాగే ఉంది.

**తిథులు, తేదీల తికమక :**

ఉదాహరణకు మనం ఇప్పుడు గ్రిగేరియన్ క్యాలండర్‌ను అనుసరిస్తున్నాం. ఇది సౌరమానాన్ని అనుసరించే కాల్యండర్. ఇందులో పండుగలు, పుట్టిన రోజు, పెళ్లిరోజు, వర్ధంతిరోజు, ఇతర ముఖ్యమైన రోజులు ఏటా ఒకే తేదీన వస్తాయి. ఇందులో సమస్య ఉండదు. కానీ మనలో చాలా మంది ఇలాంటి సందర్భాల్లోనూ, మతరపరమైన తంతుల్లోనూ పంచాంగాన్ని, తిథులను అనుసరిస్తూ ఉంటారు. ఏటా ఆ తిథి ఒకే తేదీన సాధారణంగా రాదు. ఒకే రోజున రెండు తిథులు రావడమూ జరుగుతూ ఉంటుంది. దానితో సాంప్రదాయికంగా చేసుకునే పండుగలు, మతపరమైన తంతులు ఏ రోజున చేసుకోవాలన్నది ఒక్కోసారి వివాదాస్పదం కావడం చూస్తుంటాం. ఇది చాంద్రమాన, సౌరమానాలు రెండు అవసరమై, రెండింటినీ సమన్వయం చేసుకోవలసి రావడం వల్ల కలుగుతున్న ఇబ్బంది. ఈ రెండింటి సమన్వయానికి ఒక గుర్తు ఉగాది, లేదా యుగాది.

**పుష్యంశమానం, దశాంశమానం :**

ఇప్పుడు కాలగణనంలో రోజు, నెల, సంవత్సరం – వీటినే ప్రధానంగా తీసుకుంటున్నాం. నెలలను జనవరి మొదలైన పేర్లతోనూ, సంవత్సరాలను అంకెలతోనూ సంకేతించుకుం టున్నాం. చాంద్రమానంలో రోజులకు అంటే తిథులకు, నెలలకే కాక, సంవత్సరాలకు కూడా పేర్లు ఉన్నాయి. అంతేకాదు, చాంద్రమానంలో అదనంగా 'పక్షం' అనే ఒక కొలమానం, దానికి పేరు ఉన్నాయి. పక్షం అంటే పదిహేను రోజులు. ఆ కొలమానం చంద్రుని వల్ల ఏర్పడినదే. చంద్రుడు పదిహేను రోజులు వృద్ధినీ, పదిహేనురోజుల పాటు క్షీణతను పొందుతూ ఉంటాడు. వృద్ధిచెందే రోజులను 'శుక్లపక్ష'మనీ, క్షీణించే రోజులను 'కృష్ణపక్ష'మనీ అంటారు. పాడ్యమి, విదియ, తదియ మొదలైన తిథుల పేర్లు కూడా చంద్రుడితో ముడిపడినవే. చైత్రమూ, వైశాకమూ మొదలైన తెలుగు నెలల పేర్లు చంద్రుడివల్ల ఏర్పడినవే. చంద్రుడు చిత్తా నక్షత్రాన్ని సమీపించినపుడు చైత్రమాసం, విశాఖ నక్షత్రాన్ని సమీపించినపుడు వైశాఖ మాసం అవుతాయి. ఇలాగే, మిగిలిన మాసాలు కూడా. ఇక సంవత్సరాల పేర్ల విషయానికి వస్తే, ప్రభవ, విభవ మొదలైన 60 సంవత్సరాల పేర్లు మనకు ఉన్నాయి. ఇలా 60 సంవత్సరాలను ఒక కొలమానంగా తీసుకోవడం మన దగ్గర ఉంది. విశేషమేమిటంటే, ఇప్పుడు అనుసరిస్తున్న క్యాలండర్‌లో ఈ కొలమానం లేకపోయినా ఇతర అంశాలలో ఉంది. ఉదాహరణకు, ఇప్పటికీ వలయానికి అరవై డిగ్రీలు, గంటలకు అరవై నిమిషాలు, నిమిసానికి అరవై సెకండ్లు, పంచాంగం ప్రకారం రోజుకు అరవై గడియలు. గడియకు అరవై విగడియలు, రెండు గడియలు ఒక ముహూర్తం. దీనిని 'షష్ట్యంశమానం' అంటారు. ఈ మానంలో అంకెలను అరవైతో హెచ్చిస్తూ ఉంటారు. అయితేత, మనం ఇప్పుడు పాటించేది దశాంశమానం. ఈ షష్ట్యంశమానానికి వేల సంవత్సరాల చరిత్ర ఉంది. ప్రాచీన మెసపొటేమియాకు చెందిన సుమేరులు, అసరురులు (అసీరియన్లు) ఈ షష్ట్యంశమానాన్నే పాటించేవారు. వీరే నక్షత్ర, గ్రహగతులకు సంబంధించిన శాస్త్రాన్ని అభివృద్ధి చేశారని చరిత్రకారులు అంటారు. వీరు వ్యవసాయదారులు కూడా. వీరు అనుసరించినది ప్రధానగా చాంద్రమానం. రుతువులు, కార్తెల దగ్గరికి వచ్చేసరికి సౌరమానం అవసరమైంది. ఇవి సూర్యగమనం వల్ల ఏర్పడేవి. ఇలా చాంద్రమాన, సౌరమానాలను సమన్వయం చేయవలసిన అవసరం నుంచి పుట్టిన పండుగే యుగాది లేదా ఉగాది.

అసురులు, సుమేరుల లెక్కలో కూడా నెలకు ముప్పైరోజులే కానీ, నెలకు ఆరు వారాలు, వారానికి అయిదు రోజులు. ఈ లెక్కన సంవత్సరానికి 360 రోజులు అవుతాయి. ఇందుకు భిన్నంగా సౌర సంవత్సరానికి 365 రోజులు ఉంటాయి. సౌరమానం సూర్యుని చుట్టూ భూమి తిరిగే కాలాన్ని ఆధారం చేసుకొని ఉంటుంది. ఈ భూభ్రమణకాలాన్ని 365 రోజులపైన ఒక పావురోజుగా లెక్కిస్తారు. ఈ పావు రోజును పక్కనపెట్టి 365 రోజులను సంవత్సరంగా తీసుకుంటారు. వదిలేసిన పావురోజును నాలుగో సంవత్సరంలో ఒక పూర్తి రోజుగా కలుపుతారు. ఆ ఏడాది 366 రోజులు అవుతాయి. దానిని 'లీప్ ఇయర్' అంటున్నాం.

భూమి చుట్టూ చంద్రుడు తిరిగే కాలం చాంద్రమానానికి ఆధారం. ఇందులో నెలకు 30 రోజులు, అంతే తిథులు, సౌరమానంలోని మాసంలో రోజులు 27.32 మాత్రమే. చాంద్ర, సౌరమానాలను సమన్వయం చేయవలసివచ్చేసరికి సమస్య వచ్చింది. దానితో చాంద్రమానంలో అధికమాసాలు అడుగుపెట్టాయి. ఇంతకీ సంగతేమిటంటే, ఈ రెండు మానాలనూ సమన్వయం చేయడాన్నే 'యుగం' అంటారు. చాంద్రమానానికి, సౌరమానానికీ అయిదు రోజులు తేడా వస్తోంది. కనుక ఆ అయిదు రోజులను లెక్కలోకి తీసుకోకుండా ఉంటే సరిపోతుందని ఆనాటి అసురులు, సుమేరియన్లు అనుకున్నారని చరిత్రకారుల కథనం. ఆ అయిదు రోజులను ఉగాది పండుగగా జరిపేవారు. అదొక ఆటవిడుపు కాలం. ఆ రోజుల్లోనే పాచికలు వేసి వ్యవసాయభూముల్ని సాగు కోసం పంచి పెట్టేవారు. ఆ రోజుల్లో భూమి ప్రైవేటు ఆస్తి కాదు. ఉమ్మడి ఆస్తి. అందుకే ఏటా ఉగాది రోజున భూమి కేటాయింపు జరుగుతూ ఉండేదని అంటారు. ఈ విధంగా చాంద్ర, సౌరమానాల సమన్వయాన్ని సూచించే 'యుగం' అనే పేరు నుంచే 'యుగాది' పుట్టిందన్న మాట. ఇప్పటి క్యాలండర్ ప్రకారం ఈ సమన్వయం నాలుగేళ్ళ కోసారి జరుగుతోంది. కనుక సూత్రరీత్యా యుగాది కూడా అప్పుడే జరుపుకోవాలి. కానీ సుమేరియన్ల పద్ధతిలో మనం ఏటా జరుపుకుంటున్నాం. అదీ సంగతి.

– కోడూరు శ్రీకాంత్, సహసంపాదకులు

## ఘనంగా అయ్యప్ప మండల పూజ

ఓ.డి.చెరువు మండల కేంద్రంలో అయ్యప్ప స్వామి మండల పూజను మాలధారులు ఘనంగా నిర్వహించారు. మండల ంలోని ఎం.కొత్తపల్లి వద్ద వెలసిన అయ్యప్ప ఆలయం నుంచి పంచలోహ విగ్రహ వీక్షణ ఉత్సవం ఘనంగా ప్రారంభించారు. అయ్యప్ప ఆలయం నుంచి అయ్యప్ప విగ్రహ ప్రతిమను పూల మాలలు, అరటి వంబలతో సుందరంగా అలంకరించిన ట్రాక్టర్‌లో ప్రతిష్టించి అయ్యప్ప భక్తులు, భజనలు, జానపద కళాకారుల నృత్య ప్రదర్శనలు, భజనలతో ఊరేగించారు. భక్తులు ఇంటింటా పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నదాన కార్యమ్రం నిర్వహించారు. కార్యక్రమంలో అయ్యప్ప ఆలయ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు, పురోహితుడు తోయరాజ్ స్వామి, అయ్యప్ప భక్తులు, భజన కళాకారులు పాల్గొన్నారు.



**కదిరిలో... 40వ మండల పూజ :**

కదిరి పట్టణంలో శివాలయం వీధిలో వెలసిని శ్రీ అయ్యప్ప స్వామి సన్నిదానంలో డిసెంబర్ 10,11 తేదీలలో శ్రీ అయ్యప్ప స్వామి 40వ మండల పూజ మహోత్సవం ఆలయ కమిటి అధ్యక్షులు డా॥ శంకరయ్య, కె.వి. రమణ ఆధ్వర్యంలో, పూజారి తులసి గురుస్వామి శ్రీ అయ్యప్ప స్వామి పంచలోహ విగ్రహానికి పూజలు నిర్వహించారు. 10వ తేది మొదటిసారి మాలవేసిన కన్నెస్వాము లకు, 11వ తేది 18వసారి మాల వేసుకున్న గురుస్వాములు పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వామి విగ్రహాన్ని పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. అనం తరం జయస్వామి అగ్నిగుండం ప్రవేశం చేశారు.కోటి గురుస్వామి, అప్పల్ల గురుస్వామి, ఆవుల శీనా గురుస్వాములు, కమిటి సభ్యులు పాల్గొన్నారు.

–కొత్తపల్లి శివయ్య

## రూ. 68 లక్షల నగలు బహుకరణ





నల్లమాడ మండలం దొన్నికోట గ్రామానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు బసిరెడ్డి బాలిరెడ్డి కుమారులు శివశంకరరెడ్డి, మహేంద్రరెడ్డి ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామికి రూ. 68 లక్షలు విలువ చేసే బంగారు ఆభరణాలు బహూకరించారు. వీటిని ఆలయ కమిటి ఛైర్మెన్ పి. నరేంద్రబాబు, ఆయలన ఈ.ఓ. వెంకటేశ్వరరెడ్డిలకు అందజేశారు. ఆభరణాల్లో స్వామివారికి కిరీటాలు, మీసం, నాలుగు కరపత్రాలు, రెండు కన్నులు, నాలుక, ముక్కు, 500 గ్రాముల వెండి పంచపాత్ర, స్వామివారికి నామాలు కానుకగా ఇచ్చారు.

**జన్మనిచ్చిన తల్లిదండ్రులనూ, విద్య నేర్పిన గురువునూ గౌరవించాలనే ఉత్కృష్టమైన సంప్రదాయాన్ని మన పెద్దలు పాటించి మనకు ప్రబోధించారు. వారి అడుగు జాడల్లో నడవడమే మన కర్తవ్యం. - ఎడిటర్**



**శ్రీమణికంఠ పత్రిక యాజమాన్యం &**

**ఓడిసి (యం.కొత్తపల్లి)**

**శ్రీధర్మశాస్త్ర అయ్యప్పస్వామి ఆలయ**

**సంకల్పక బృందం**





# స్వాగతం...

శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి

బ్రహ్మరథోత్సవానికి విచ్చేయు అశేష

భక్తజనానికి స్వాగతం... సుస్వాగతం

**శ్రీ హేమలాంబ నామ తెలుగు నూతన సంవత్సరాది**

**'ఉగాది', మరియు 'శ్రీరామనవమి', గుడ్‌ఫ్రైడే**

**పర్వదిన శుభాకాంక్షలు...**



# సుస్వాగతం...





**బసిరెడ్డి మహేంద్రరెడ్డి,**

**ల్యాండ్‌లార్డ్, దొన్నికోట.**

**నల్లమాడ మండలం.**





శ్రీమతే నారసింహాయ నమ: .... శ్రీ విఖనసే నమ:

# శ్రీమద్బ్రహ్మాండపురాణమున రుద్రనారద సంవాదరూపమగు

# "ఖాదిరి మహాత్మ్యము"

**"శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి మహత్యము గ్రంథమును పురోహితుడు "శ్రీధాళవట్టం వెంకటరామాచార్యులు" నాలుగు దశాబ్ధాల క్రితం రచించినట్లుగా తెలుస్తోంది. ఈ గ్రంథమును ప్రధానోపాధ్యాయులు స్వర్గీయ కోడూరు చంద్రమౌళి గారు సేకరించగా, వీరి కుమారుడు కోడూరు శ్రీకాంత్ (శ్రీమణికంఠ సహసంపాదకులు) శ్రీ ఖాద్రీలక్ష్మీనరసింహ బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీమణికంఠ పత్రికలో (రచయిత రచించిన విధంగా) యథాతథంగా ప్రచురించదలిచాము. ఈ గ్రంథములోని శ్లోకాలతో కాకుండా కేవలం సారాంశమును మాత్రమే పాఠకులకు, భక్తాదులకు, ప్రజలకు అందిస్తున్నాము" ఇందులో అక్షరదోషాలు ఏమైన దొరలి వుంటే క్షమించగలరని అభ్యర్థిస్తున్నాము.**

## మొదటి అధ్యాయము



నారదుడు చెప్పుచున్నాడు: - ఓ మహాదేవా! శ్రీరంగము మొదలగు పుణ్యక్షేత్రముల యొక్కయు విశేషించి కావేరినది యొక్కయు ప్రభావమును నీవు చెప్పితివి. స్వయం వ్యక్తము దివ్యము సైద్ధము మానువము నని నాలుగు విధములగు క్షేత్రములందు అర్చాబింబముల రూపముగ సాన్నిధ్యము చెందెడి శ్రీమహావిష్ణుస్వరూపం గుణచేష్టితములను స్తోత్రాద్రి యని ప్రసిద్ధి చెందినట్టి ఖాదిరీ క్షేత్రముయొక్క మహాత్మ్య మును దయతో నాకుపదేశింపుము. (1-3)

పూర్వము చతుర్భుజునివలన నీ క్షేత్రమహాత్మ్యము సంగ్రహముగా చెప్పబడుటను వింటిని. కాని దానిని వివరముగా నీ వలన వినగోరెదను. ఓ శంకరా ! స్తోత్రాద్రి యను నా పర్వతము యొక్కయు అందలి ఖాదిరీ క్షేత్రము యొక్కయు వేదారణ్యమును వనము యొక్కయు అందలి పుణ్యతీర్థముల యొక్కయు మహాత్మ్యమును విస్తరించి చెప్పుము. నిన్ను శరణము జెంది వినయముతో ప్రార్థించువాడను. (4-6)

ఇట్టు నారదునిచే అడుగబడిన శంకరుడు చెప్పుచున్నాడు. ఓ నారదా అడుగదగిన ప్రశ్నము నడిగితివి. భగవత్కథాశ్రవణమును చేయ ఆశపడెడి నీవు ధన్యుడవు. వినుము సువర్ణము ఖరీనదీరమున వేంకటాచలమును నొక పర్వత రాజము కలదు కదా. మనుపేరిట ప్రసిద్ధమగు నొక పుణ్యవనము కలదు. ఆ వన ము నందు స్తోత్రాద్రి యను పేరున ప్రసిద్ధిమై భగవానుడగు శ్రీ మహావిష్ణుని పాద చిహ్నము గల పర్వత మొండు కలదు. (10)

ఆ పర్వతమున అనేకములగు వృక్షములు మృగములు మనోహమ ములగు చరియలు కొలనులు కలవు.

అచ్చట వ్రతనిష్టులగు మహభాబుషులు తపము సేయుచుండిరో అచ్చట విద్యాధరులు దేవతలు గంధరుర్వలు అప్సరసులు గుంపులుగా చేరి కమలోత్పలవాసితములగు న.ఇర్మలోదకములుగల సెలయేళ్ళ చెంత నుండెడి పుష్కరిణులందు జలక్రీడల నానందించుచుందురు. (11-12)

ఆ పర్వతమునకు పడమరదిశను వికసించిన కలువలు తామరలు కలిగి హంసములు మొదలగు జలచర జంతువులచే కలకలలాడెడి అర్జున నది యను నొక నది కలదు. ఆ నది నుండి వీచెడి గాలి సోకినంత మాత్రమున సకల పాపములు శమించును. అందు స్నా.నము చేయుచు అ యుదకమును పానము చేయుచు ఆ తీరమున నిత్యనివాసముచేయు మహాభాగ్యము లభించిన వారియదృష్ట మేమమని చెప్పవచ్చును ? ఓ నారదా ఆ తీర్థ మహాత్మ్యమును చెప్పెద వినుము. (13-16)

కపిత్థ బిల్లకుంద ఏలా మాకంద అర్జున కింశుక చంపక ఉదుంబర ప్రహ్వ నాళికేర కదంబక కాదంబ నక్తమాల సిందువారక విద్రుమతమాల హింతాల సాల తక్కోల ధవ పిప్పల తింత్రిణీ వట జంజీర జంబూ బిదర కర్ణిక జపా పనస బంధూర పాట ఆమ్ర కురంటక కృతమాల కురవక తిలవంజుల ఖదిర పారిజాత దేవదారు సహాసన ఖర్జూర కదలీ పూగ మాలతీ కేతకీ మల్లీ కుంద మందార చందన ఖర్జూర కరవీర సాగంధిక సహాసన సప్తవర్ణ రంభా నేమ న్తికా వాసన్తీ మొదలగు మహావృక్షములు గుల్మములు లతలు వీనిచే నిండి నిబిడమై యున్నది. (17-24)

కలాయకుసుమములచేతను స్వర్ణవర్ణములచేతను శోభించు నట్టియు ఆకాశము నంటి పెరిగినట్టియు వృక్షము లెన్నియో అచ్చట కలవు. (25)

అచ్చటి పర్వతమందు అనేక వర్ణములు గల సింహసంకాశములగు వానరములు వానరజాతికి చెందిన గోలాంగూలములు మొదలగు జంతువులు కలవు. (26)

ఆ వృక్షశాఖలయందలి వివిధములగు పక్షిజాతులతో గూడి సంపన్నా హారపుష్టములై మదించిన ఆడనెమళ్ళు ఆన.ందతాండవము సేయుచుండును. అందు గుంపులుగా చేరి కోవెలపక్షులును చిలుకలును క్రౌంచపక్షులు సారసములు మొదలగు స్థలజలవిహారులగు విహంగమములు మధురముగ పాడుచుండును. వసంతకాలమున నీ ప్రదేశమున నెక్కడ చూచినను మధురగానము వినవచ్చు చుండును. మనోహరములగు నిట్టి యారామములతో ఆవరింపబడిన నది యొక్కటి అచ్చట కలదు.

షడంగములచే నలంకరింపబడిన వేదమువలె నియ్యది యారు తీర్థము లచే కూడియున్నది. ఆ నది పశ్చిమ తీరమున చక్కని వనప్రదేశము కలదు. ఆ వనము కేసర పున్నాగ పిప్పల చంపక, ఆ నది మధుమత్తములగు భృంబగముల తోడను గుమికూడి సంచరించెడి సారంగములతోడను టిట్టిభపక్షులచేతను క్రీడామందిరములచేతను స్థూలశరీరములచేతను అమరియుండును. (32)

ఆ నది యొక్క తూర్పు దిక్కున సర్వేశ్వరుడగు నరసింహదేవుని దివ్యాల య మున్నది. భగవానుని దివ్యాలయము నవరత్న ఖచితములును మనోహరములు నగుమండపములచే ఆవరింపబడినది. అందలి ద్వారములు గోపురములు బంగారు వికారములైనవి. గోపురములు సూర్యచంద్ర మండలములను తాకునంత ఎత్తైనవి. ఆలయమును చుట్టి భగవానుని పరిషత్పరివారముల మందిరములు కలవు. (33-36)

ఈ విధమగు దివ్యాలయ ప్రదేశమున మధ్యభాగమందు సహస్ర స్తంభములు కలిగి రత్నకాంతిచే ప్రకాశించునట్టియు బంగారు వర్ణముగల రత్న ప్రతిమలచే యలంకరింపబడిన భిత్తిభాగములు కలట్టియు రత్నములచేతనే నిర్మింపబడినట్టియు మనోహరమైనట్టియు గర్భగృహమందు దైత్యభయంకరుడగు శ్రీనృసింహదేవుడు సాన్నిధ్యము చెందియున్నాడు.

భగవానుడు సహస్రకోటి సూర్యుల ప్రకాశము కలిగి సర్వకామప్రకుడై యష్టభుజములతో నొప్పుచున్నవాడు. దైత్యేంద్రుడగు హిరణ్యకశిపుని పాదములను శిరమును పట్టినట్టివి రెండుకరములు. అతని వక్ష:స్థలమును భేదించుట కుద్యుక్తములగునట్టివి రెండు కరములు తక్కిన నాల్గు హస్తములు క్రమముగ ఖేటకము ఖడ్గము శంఖము చక్రముననను నాలుగాయుధములను ధరించి యుండును. మాణిక్య ఖచితమగు కిరీట మాయానశిరము నలంకరించును. కంఠమున వెలలేని హారములు కౌస్తుభమణియు భుజములందు కేయూరకటక కంకణములు కటిభాగమున కటిబంధనము చెవులకు సూర్యకోటి ప్రతీకాశములగు కుండలములు కలిగి పీతాంబరమును ధరించిన యాదివ్యమంగళ విగ్రహము పుష్పదామములచే నిబిడ ముగ నలంకరింపబడి యుండును. విశాలమగు నాభీకుహరమును పద్మపత్ర ములబోలిన లోచనములును వజ్రసారములగు కోరపండ్లును కలిగి శరచ్చంద్ర చంద్రికవలె ప్రసన్నమగు చిరునగువుతో భగవానుని కుచితమగు ఔదార్యగాంభీర్య చాతుర్య శౌర్యలావణ్యము లాదిగాగల యాత్మగుణసంపత్తిచే ఆ దివ్యమంగల విగ్రహ మాకర్షణీయమైనది. శుద్ధస త్త్వమయమైన యా యార్చాబింబము శ్రీభూమిదేవులతో నమరియున్నది. (40-46)

పద్మాసనమందుండి నిత్యశ్రీసంపన్నుడై యజేయుడైన వైకుంఠ వాసి యగు పురుషోత్తముడీతమే. సర్వసముడన.ఉ శాన్తినిధానమునైనను రౌద్రగుణముతో సాక్షాత్కరించువాడు ప్రహ్లాదునిచే ప్రార్థింపబడి ప్రసన్నుడై యుండును. పద్మాక్ష మాలాధారియు స్థూలాక్షుండును శిక్షితాక్షుండును కపాలధారియు సటాచటా ధరుండునై త్రిశూలము ధరించి ఘోరదర్శనుడయ్యెను. భక్తులయార్తిని శమింపజేసి భయమరురడై శాశ్వతపుణ్యకీర్తిని వెలసినట్టిది నృసింహుని యవతారము. అతడు జ్ఞానశక్తి బలైశ్వర్యవీర్యతేజంబులను షడ్గుణంబుల కేకాశ్రయుడు. కాలమునకు కాలము మృత్యువునకు మృత్యుయవు నైనవాడు. బీషణాకారుడయ్యు భక్తులకు సుఖనేప్యడు. ఈతడు త్రినేత్రములు కలిగిన మహావీరుడగు శ్రీమహావిష్ణువు సంతతప్రకాశము కలవాడు. సకల లోకవశంకరియగు వైష్ణవమాయ ఈతని వశవర్తిని. శేషశేషాశనులు విష్వక్సేనుడు కుమదాదిపరివారములు ఈ దేవుని పరిచర్య చేయుచుందురుర. (47-52)

నిత్యులు ముక్తులు సనకాదిమహనీయులు మూర్తివంతములగు వేదములు నానాలోకనివాసులగు బ్రహ్మాద్యాధికారిక పురుషులు సప్తర్షులు నృసింహదేవుని నారాధింతురు. (53)

ఇట్టి నరసింహదేవుడు నిత్యనివాసముచేయు నవధిరించిన ఖాదిరీ నగరమునకు మించినట్టిగాని తుల్యమైనట్టిగాని నగరము త్రిలోకముల నెచ్చటను లేదు. ఈ నగరమందలి విప్రశ్రేష్టులు చతుర్వేదములను వేదాంగములను ఇతిహాసపురాణములను ధర్మశాస్త్రములను అధ్యయనము చేసి స్వకర్మనిరతులై యుందురు. బుద్దియందు బృహస్పతివలెను గాంభీర్య మందు మహావర్ణనమువలెను ప్రకాశింతురు. ఆచారసంపన్నులై భగత్కదలనే నిరంతరముగ చెప్పుకొనుచు పాడుచు ఆడుచు కాలక్షేపము చేతురు.పరస్త్రీలను కన్నెతియైన చూడరు. సామాన్య శాస్త్ర జ్ఞానముచే కలుషితముకాక వారి హృదయము వేదాస్తజ్ఞానమందు లగ్నమై యాజ్ఞానము అపవర్గపర్యవసాయియై ఫలించినది. ఇట్లాధ్యాత్మికచింతనము కలిగినను వారల యైహిక విషయానుభవము సైతము పరాకాష్ట నందియున్నది. అరువదినాలుగు కళలయందును వారికి గల నైపుణ్యము సాటిలేనిది. (54-62)

దీనితోపాటు తాము అభ్యసించిన శాస్త్రములను అనుష్ఠానపర్యంతము తెచ్చి నిత్యనైమిత్తికములగు యజ్ఞదానతపంబుల నుత్తమరీతిని భగవన్ముఖోల్లాస మురగ నాచరించుచుందురు. భాగవతమతము నవలంభించెడి తెగవారలు భాషాప్ర బంధములను చక్కగ పఠించి వానిని వ్యాఖ్యానము సేయుచు ప్రొద్దుపుచ్చుచుందురు.

ఆ నగరమందలి క్షత్రియులు ధనుర్వేదమునందు పారంగతులై ధర్మమార్గముననే సంచరించుచుందురు. శూరులును కృతవిద్యులునై వేదార్థములను గురుముఖముగ నెరింగి ప్రజలను పక్షపాతములేక పాలించుచు దయామయులును అనుకూలురును సదాచారసంపన్నులును దేవద్విజగురుశుశ్రూషాతత్పరులును పురాణజ్ఞులును నీతిశాస్త్రజ్ఞులును భూతభవిష్యత్తుల నెరుంగగలవారును అశ్వశిక్షయందును గజశిక్షయందును కుశలురును వాస్తుకర్మ ప్రవీణులును రథచర్యయందు నైపుణ్యము గలవారు యుద్ధమందు జయము నాకాంక్షించెడివారలునై యుందురు. మహాపురుషలక్షణ పరిష్కృతములగు సకలలక్షణములతో కూడిన సకలావయవసన్నివేశము కలిగి మన్మథుని మరపించెడి విగ్రహసౌందర్యము కలిగియుందురు. (62-66)

ఆ నగరమందలి వైశ్యప్రవరులును కృషిగోరక్షవాణిజ్యములందు సిద్ధహస్తులై ధనముతోడను ధాన్యసంపదతోను తులతూగుచుండియు స్వవృత్తియగు వ్యాపారమునందు ధర్మమునకు విరోధము రాకుండ ప్రవర్తించుచు ధర్మపరులై యుందురు. (67)

అచ్చటి శూద్రులును ద్విజపరిచర్యయందును భాగవతశుశ్రూష యందును తత్పరులై ఆయా సంప్రదాయము ననుసరించి శైవచిహ్నములగు భస్మరుద్రాక్షములను వైష్ణవచిహ్నములగు శంఖచక్రలాంఛనములను ధరించి కర్మనిరతుడై యుందురు. తక్కుంగల వర్ణములవారును స్వకర్మనిరతులై రేఆజేవయం దుండి ధనధాన్యసంపదలతో కూడి యుందురు.

అచ్చటి వారాంగనలు లోకోత్తరలావణ్యశాలినులై దేవలోక సుందరులగు నప్సరసలను స్పర్థించెడి చక్కదనము కలిగి శ్రీనృసింహ దేవుని యాస్థానము లందు భగవానుని కల్యాణగుణములను పాడుచు నర్తనము సేయుటకు వలయు దివ్యమోహనములగు సాముద్రిక శాస్త్ర ప్రసిద్ధిములగు లక్షణముల నన్నిటిని పరిపూర్ణముగ కలిగి యుందురు.భగవానుని దివ్యచేష్టితములను తనివిదీర యనుభవింపచేయగల్గుటకు వలయు హావభావముల నభినయించుటకు వలయు దేహసంపత్తియు గాననైపుణ్యమును ఈ వేశ్యలయందు మూర్తీభవించి ఈ మోహనదేవతలచే ప్రాకృతజనులును అయత్నముగ భగవత్సన్నిధానమున కాకర్షింపబడుచుందురు. భగవత్సన్నిధానమున నిత్యకైంకర్యములందు నిరతలగుటచే వారలకు మితిలేని భూషణసంపదయు సాటిలేని దేహసౌష్టవమును కలిగియుండును. వారలు ఆయా కాలములందు వాద్యవిశేషములతో మేళవించి గానము నృత్యములతో శ్రీనరసింముని సేవించుచుందురు (70-76)

ఆయాలయసమీపప్రదేశములందు అరటి తోటలు కలవు (77)

ఆ పట్టణమందు చిత్రచిత్రములగు చిన్నకట్టడములు, పెద్ద మేడలు రాజసౌధ ములు పెక్కులు కలవు. క్రీడాగృహముల యందనేక మృగములు పక్షులు పెంచబడుచుండును. విశాలములై నిడివిగల వీధులచే యా పట్టణము శోభాయన మగుచుండును. ఆకాశము నంటిన కొబ్బరి తోటలు నగరము నావరించి యుండును. హంసములాదిగాగల జలచర విహంగమముల సంచారముకలిగిన పుష్కరిణు లచ్చట కలవు. పక్షిసంఘముల మధుర నినాదములచే పరిసరవాసులు శ్రవణసుఖము ననుభవింతురు. ఆ కొలకులందలి సహస్రదలపద్మముల తావి నా ఘ్రాణించి మధువును గ్రోలిన తుమ్మెదల ఝుంకారము శ్రావ్యమై యుండును. శతపత్రముల సమృద్ధిచే ఆ కొలకులందలి జలములు తెల్లగ ప్రకాశించును. ఆ పుష్కరిణులను చుట్టి రత్నములచే నిర్మింపబడిన సోపానములు వేదికలు వెలయుచుండును. సరసశీతలములగు నుదకములు గల బావులందలి నిర్మలోదకములు ఘర్మకాలములందు శైత్యమును శీతకాలములందు ఔష్ణ్యమును యిచ్చుననై యుండును. అందు నీలోత్పలములు ఉదకరసమును యుథోచితముగ పరిష్కరించి యానందరసాస్వాదపరులగు సాదుజనహృదయ ములవలె నిర్మలము జేయుచున్నవి (78-85)

ఆ నగరమునకు నలుదెసలను మహర్షుల యాశ్రమములు చాలా కలవు. వేదార్థచింతనము సేయుచు తేజోభాస్వరులై యమనియమాదులచే వాయుజయము చేసి ఇంద్రియగ్రామమును స్వవశము జేసికొని స్వకర్మనిరతులై భగవదారాధనము చేయుచు భగవద్దర్శనానందపారవశ్యమున. కాలక్షేపము చేయు మహానుభావులాయాశ్రమములందు వసియింతురు. (86-87)

అచ్చటి పర్వతసాను ప్రదేశములందు బహువిధములగు సుగంధి పుష్పముల నుత్పత్తిచేసెడి మహావృక్షములును ఆశ్చర్యమును కలుగజేయు మృగపశుపక్షి సంఘములును కలవు. ఆ ప్రదేశములందు దేవయోని విశేషములగు యక్షవిద్యాధరాదులును అప్సరసులును విహరింతురు.

ఆ ప్రదేశము యొక్క మహిమమును వర్ణింప నేరికి శక్యము ? ఈ రహస్యము పూర్వ మొకప్పుడు చతుర్ముఖుని సభయందు పులస్త్యునిచే పృచ్ఛింపబడిన సనకుడు చెప్పినరీతిని నేను నీకు తెలియజేయగల్గితిని. ఇట్టి ప్రభావమునకు కారణము ఆ ప్రదేశమునందు భుక్తిముక్తులను ప్రసాదించెడి నరసింహదేవుని సాన్నిధ్యము తప్ప వేరేమి యుండును ? ఈ ఖాదినగరమును చుట్టి రెండు యోజనముల దూరము వానముచేయు


స్వాగతం... సుస్వాగతం...

శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మరథోత్సవానికి విచ్చేయు అశేష భక్తజనానికి స్వాగతం... సుస్వాగతం



శ్రీ హేమలాంబ నామ తెలుగు నూతన సంవత్సరాది 'ఉగాది', మరియు 'శ్రీరామనవమి', గుడ్‌ఫ్రైడే పర్వదిన శుభాకాంక్షలు...







అత్తార్ చాంద్‌బాషా
ఎమ్మెల్యే, కదిరి

ప్రాణిజాతము స్వర్గాపనర్గముల కధికారియై యుండును. ఈ ప్రదేశమున పుట్టి వాసముచేయు మహాభాగ్యమును పొందినట్టి స్థావరముక్తి చెందినవారలై పునరావృత్తిరహితమగు శ్రీవైష్ణవలోక మును సులభముగ పొందుదురు. మనోవాక్కాయకృతములగు సమస్తదోషములును సంచితాగమప్రారబ్ధములగు సకలకర్మబంధముల నుండి విముక్తి చెందుదురు. ఆ క్షేత్రమహిమమును ప్రశంసించుటకు పరమావధిని ఇంత కంటె అధికముగ చేయుటకు వలనుకాదు.

ఇట్లని పరమశివునిచే యుపదేశింపబడిన క్షేత్రమహాత్మ్య ఉపోద్ఘాతమును అవధానముతో వినిన నారదుడు ప్రసన్నుడై సంతసించెను. ఇట్లు సుధామధురమగుట హృద్యమగు శ్రీనృసింహదేవుని నిలయమగు ఖాదిరీక్షేత్రమహిమమును వినిన నారదుడు రామనామమహిమమును స్మరించుచు భగవదాలయ విశేషములను వినసాశపడుచుండెను (95–96)

ఇది శ్రీ బ్రహ్మాండపురాణమున రుద్రనారదసంవాదమందు ఖాదిరీ మహాత్మ్యగ్రంథము నందలి ప్రథమాధ్యాయము.

## రెండవ అధ్యాయము

నారదుడు ప్రశ్నించుచున్నాడు.

ఓ పరమశివమూర్తీ! శ్రీనృసింహదేవుని యావాసమగు నీక్షేత్రమునకు స్తోత్రాద్రియను పేరేల కల్గినది ? ఈ పర్వతశిఖరమందు శ్రీమహావిష్ణుని పాదచిహ్నా మేల కల్గినది ? ఈ వ్యవహారములందు గల హేతువులను దయతో నాకు వివరించి యుపదేశిం పవేయని నారదుడు పృచ్ఛింపగా పరమశవుడిట్లని చెప్ప నారంభించెను (1–2)



ఓ నారదా ! సావధానమనస్కుడవై యాకర్ణింపుము. పూర్వకాలమందు కాశ్యపప్రజాపతికి దితియం దుద్భవించిన హిరణ్యకశిపుడను దానవుడు బ్రహ్మచే వరముల నంది త్రిలోకములందు ప్రసిద్ధుడై స్వచ్ఛంద విహారము సేయుచుండెను. అతనికి దైవయోగమున విష్ణుభక్తి సంపన్నుడగు ప్రహ్లాదుడను పుత్రుడు జన్మించెను. (3–4)

ఒకానొకప్పుడు హిరణ్యకశిపుడు పుత్రునివిద్యను పరీక్షింప గోరి ప్రహ్లాదు నడుగగా నాతడు వైష్ణవపారమ్యమును ప్రశంసించుచు సకల విద్యలకు సారము విష్ణుని పరదైవతముగా తెలియుటయే యని చెప్పెను. హిరణ్యుడు గురురవగుచండా మర్కుల బిలచి తన కుమారురనికి వైష్ణవభక్తి కల్గుటకు గతము గురువుల ప్రమత్తతచే యేర్పడినదని యనుకొని వారలను బహుప్రకారముల దూరెను. తన సోదరుడగు హిరణ్యాక్షుని బలాత్కారముగ సంహరించినట్టి విష్ణునియందు తన కేర్పడిన. వైరమును అతడు స్మరించి యావిష్ణునియందు తన కుమారునికి గల్గిన భక్తి తన వంశమునకే హాని దెచ్చునని భయముతో గురువులను బెదిరించగా వారలు ఖిన్నులై యిట్లనిరి.

ఓ రాజా ! మేము నీకును, నీ కుటుంబమునకును హితచింతకులమే గాని విరోధచింత కులము కాము. మా విద్యాభ్యాసమును నీ కుమారుడు వినుట లేదు. అతనికి హరిభక్కిత పుట్టుకతో కల్గినది. దానిని మార్చుటకు మేమే గాక నీవు ను శక్తుడవు కాజాలవు అని చెప్పగా రాజు వారలను కనికరించి విడచెను. (10–13)

ఆవల పుత్రుని యంకమున జేర్చి లాలించియు ప్రయోజనము గానక హిరణ్యకశిపుడు క్రోధావిష్టుడై పుత్రుని వధించుటకు సంకల్పించి పెనుబాముల రావించి కరిపించెన. ఉ. కాలకూటవిషమును వెడల గ్రక్కుచు తీక్షణదంష్ట్రలచే యాసర్పములు ప్రహ్లాదుని శరీరమాపాదమస్తకము కరచెను. దాసర్పవిషము ఎట్టి యాలోపమును కలుగజేయ జాలకపోయెను.

ఆప్రయత్నము కార్యసాధకము కాకపోగా హిరణ్యకశిపుడు మదించిన యేరనుగల రావించి వానిచే బాలుని ద్రొక్కించెను. ప్రత్యేకముగా విషయమును దెప్పించి నోటబోయించి త్రావించెను. పర్వతములపై నెక్కించియు యెత్తైన ప్రదేశముల నుండియు క్రిందికి త్రోయించెను. ఇట్లు యెన్నియో వధోపాయంబుల నాచరించినను చావక వైష్ణవశక్తిచేర సురక్షితుడై భయము లేక యానందపరవశుడై తిరిగెడి కుమారుడు నొకనాడు సభామధ్యమున దెప్పించి హిరణ్యకశిపుడు ఇట్లని యడిగెను. (17–18)

ఓ దురాత్మా ! నీవు నాకు పుత్రుడవు కావు. నేను చేసిన వధోపాయముల నుండి నిన్ను కాపాడిన నీ దేవుడెవ్వడు ? అతనియునికి యెచ్చట ? చెప్పవే యనిన ప్రహ్లాదుడు సంకోచము లేక బదులుచెప్పనారంభించెను. (19)

సర్వాధారుడును సర్వరక్షకుడనగు శ్రీమహావిష్ణుడే నాకును రక్షకుడు, అతని కొక్క స్థానమనునది లేదు. అతడు సర్వవ్యాప్తి నీ యందు కూడా కలడు. అతడు సర్వశక్తుడు. సనాతనుడు అతనికి పరిభవములేదు. బ్రహ్మస్వరూపియై సృష్టికార్య ము విష్ణుస్వరూపియై రక్షణ కార్యమును రుద్రస్వరూపియై సంహారకార్యమును అతడే చేయుచున్నాడు. అతనినే నారాయణుడనియు చెప్పుదురు. అనతికంటె వేరుర దైవము లేదు. అతడు ప్రపంచమునంతటను లోపలను బయటకు నిరంతరముగ వ్యాపించియు తద్వ్యాప్తములగు పదార్థముల యొక్క దోషమునంటక సాక్షిభూతుడై మాత్రమే యుండును. అణువుకంటె అణువుగను మహత్తుకంటె మహత్తుగను అతని స్వరూప ముండును. కరచరణాదులు లేకనే సర్వకార్యముల నాతడు నిర్వహించును. అతడు స్వయంప్రభువు. అతని నాజ్ఞాపించువారు లేరుర. అతడు కలిదోషములను పోగొట్టి దుష్టసంహారముచేయుచు సాధువులను రక్షించును వేదాస్తవేద్యు డాతడే. అతనికి శ్రీదేవి భూదేవియను నిర్వురు భార్యలు కలరుర. దివ్యభూషణ దివ్యాయుధములచే యాతని దివ్యమంగళవిగ్రహ మలంకరింపబడి యుండును., చరాచరస్వరూపియై కన్నుల కగుపడని స్వరూపము కలవాడు. అతడు లేని పదార్థము లేదు.

ఇట్లని పుత్రుని మాటలు విని కోపించి దురహంకారముచే కర్తవ్యమును తెలియక హిరణ్యకశిపుడు పుత్రుని బెదిరించి పరుషవాక్యములచేర దూషించి తాను ప్రశంసించిన విష్ణుని సభాస్తంభమున చూపుమని యరచెను.(29–31)

ప్రహ్లాదుడు సంతోషమున వినయావనతుడై సర్వవ్యాపియగు పురుషోత్త ముడు తాను కోరిన స్తంభమందును తప్పక సాన్నిధ్య మందియున్నాడని బదులు పలికెను.

ఆ మాటలు విని క్రుద్ధుడైన హిరణ్యకశిపుడు సమీపమందుండెడి యొక స్థంభమును కాలితో తన్నుట కుద్యుక్తుడగు సమయమున నా స్తంభము నుండి యొక్క ఘర్ఘర ధ్వని వినసాగెను. ఉత్తరక్షణ?మున నా ధ్వని ప్రళయకాలమందలి పిడుగుపాటు ధ్వనివలె మహాభయంకరమైన వృద్ధిచెందగా సభయంబదలి మనుష్యులందరును తమ యాసనముల నుండి లేచి నిలచి ఆయుత్పాతమును ఆత్రముతో చూచుచుండిరి. అంతలో నా స్తంభము బ్రద్దలై యా స్తంభమధ్యమందుండి సహస్రకోటి సూర్యప్రకాశమును దుర్నిరీక్ష్యమునగు నొక్క దివ్యతేజ ముద్భవించెను. ఆ తేజస్సు మధ్యము నుండి శ్రీ నృసింహ భగవాను డావిర్భవించి యెదుల నిలిచియున్న భక్తద్రుహుడగు హిరణ్యకశిపుని బట్టి తన తొడల యందుచికొని వజ్రతీక్షణములగు గోళ్ళతో నాతని వక్షఃప్రదేశమును చీల్చి యందలి ప్రేవులను దీసి వానిని తన కంఠ మందు హారములవలె ధరించినవాడై భయంకరముగ గర్జించెను. (33–39)

అంతలో యుద్ధార్థులై మూగిన హిరణ్యునిసేన నెదుర్కొని కాలనాభుడు మహానాథుడు స్థూలాక్షుడు స్థూలపాడుదు దంభుడు అరిష్టుడు ప్రమాథుడు టంకుడు సాలకటంకటుడు పృథుమాలి మహామాలి సర్పాస్యుడు రుధిరాశనుడు ప్రజంఘుడు జంఘుడు మొదలుగాగల భయంకరులగు రాక్షసులను చూడగా వార లందరును నరసింహదేవురని ప్రతాపమును జూచి భీతులై పర్వతసానువులకు బరువులిడుచుండ వారల వెన్నంటి యందరను సంహరించెను. (40–44)

అంత నాకాశమందు దేవగంధర్వాదులు మహర్షులు బ్రహ్మను పురస్కరి ంచుకొని భగవానుని నిట్లు స్తోత్రము సేయ మొదలిడిరి. (45)

ఓ దేవదేవా జగన్నాథా క్ష్మ నీకు జోహారులు నీవు సర్వభావనుడవు పురాణపురుషుడవు. లక్ష్మీసహాయుడవు. షాడ్గుణ్యపరిపూర్ణుడవు భూతభావనుడవు. సహస్రశిరంబులు సహస్రపాదములు సహస్రనేత్రములు సహస్రబాహువులు కలిగిన విశ్వరూపియగు విరాట్పురుషుడవు. నీవు త్రింశత్కోటి దేవసంఘాతమున కేకైక నియంతవు. అజ్ఞానతిమిరాంధము నీకు దూరమున నుండును. నీవు పరాత్పరుడవు నీవు ప్రణవావయవమగు నకారము యొక్క స్వరూపమవు అస్తి నాస్తి శబ్దముల కవిరోధముగ నీవు వాద్యుడవై యుండెదవు. నీవు విభుస్వరూపుడవు యజ్ఞస్వరూపడవు నీవు ఋగ్యజుఃసామాధర్వ వేదస్వరూపుడవు. తత్ప్రతిపాద్యుడవు గూడ నీవే. వేదషడం గములు నీవే. ధర్మము లోభము సత్యము బుద్ధియు నీవే. నీవు సర్వగతుడవు శాస్తియు వషట్కారము నీవే. నీవే ప్రజాపతివి. ఇంద్రుడు అగ్ని యముడు సూర్యుడు వరుణుడు కుబేరుడు ఈశానుడు వాయువు నారదుడు మొదలగువార లందరు నీవే. నీకంటె వేరగు పరాశక్తి వేరు లేదు. నీ యొక్క మహాత్మ్యమును ఉన్నదానిని ఉన్నట్లుగ నిజరూ పమును యెవ్వ రెరుంగ గలరు ? అని స్తుతియించిరి (48 – 53)

దేవయోని విశేషంబులు భగవానుని క్షేత్రమం దీయవసరమున నున్నట్లు స్తోత్రము సేయుటచే నీ ఖాదిరీక్షేత్రమునకు స్తోత్రాద్రి యను పేరు సార్థకనామముగ వ్యవహరింపబడినది. (54)

అంతపార్షదులగు విష్వక్సేను డాదిగా గల మహానుభావులు శ్రీ మహా లక్ష్మిని ప్రహ్లాదుని ముందిడుకొని శ్రీభగవానుని సమీపమునకు వచ్చి చేరిరి.

ఓ దేవా ! ఈ నీ నృసింహరూపమును మేము సేవింపజాలకున్నాము. ఈ దివ్యరూపము భయవహమైయున్నది. ఈ రూపమును నుపసంహరించుకొని సౌమ్యరూపముతో నుండుమని ప్రార్థించి ప్రహ్లాదుని భగవత్సామబీప్యకమునకు పోయి అట్లే ప్రార్థింపుమని వేడిరి (58–59)

ప్రహ్లాదుడును అట్లు చేసి భగవానుని ననునయము చేసెను. అంతట శ్రీనృసింహదేవుడు డగుట బ్రసన్నుడై సౌమ్యరూపము నవధరించి మందస్మితముఖా రవిందముతో ప్రహ్లాదుని జూచి వరమును కోరుమనెను. (60–61)

ప్రహ్లాదుడు ప్రాంజలియై నిలచి భగవదనుగ్రహముచే మనసు పరవశమై ఇట్లని స్తుతియింప నారంభించెను. ఓ దేవా! నీవు హిరణ్య గర్భుడవు. సృష్టిస్థితి సంహారకారణమవు, వాసుదేవుడవు. సూక్ష్మ స్వరూపివి. దేవతల కధిపతివి. నీవు సహస్రాంశుడగు సూర్యుని మధ్యమందు సాన్నిధ్యము జెందినవాడవు నీవు సహస్ర రములు కలవాడవు. సింహరూపివి. అణువుకంటె అణువైనవాడవు. పరిపాలకుడవు. కాలస్వరూపివి. గండభేరుండవక్త్రము కలవాడవు. సింహవక్త్రముగలవాడవు. మహావీరుడవు. గంభీరాంభములం దుదయించి సుమృష్టనాశమై రవికరవికసితపుండరీ కమువలె విశాలమగు కన్నులు కలవాడవు. గరుడునివంటి వక్రమును నీకు కలదు. నీవు శూలపాణివి. ముప్పది రెండు కోట్ల బాహువులు కలవాడవు. శరణాగత రక్షణ వ్రతము నీది. న. ఈకు శంఖచక్రము లాయుదములు. ఆశ్రితుల యాపదలను నీవు తీర్చెదవుర. ఓ నృసింహ దేవా! నీకు నేను ప్రణామ మాచరింతును. (62–67)

ఇట్లు స్తుతించి మరియు నిట్లని పలికెను. ఓ స్వామీ నారసింహా ! ప్రసన్నుడవు కమ్ము. ఈ క్షేత్రమందు తపంబుడెడి యసంఖ్యాతులగు సాధువులను తపోన. ఇష్ను భయము లేకుండ ననుగ్రహింపవే యని కోరగా భగవానుడు ప్రసన్నుడై మహర్షుల వంక చూచెను (68–70)

మహర్షులును భయంకర రూపోపసంహారమును ప్రార్థింపగా భగవాను డంగీకరించి వారల ననుగ్రహించెను. (71–73)

మరియు నాశిల యందు భగవాన. ఉడు తన పాదచిహ్నములు వ్యక్తమగు నట్లు చేసి యాపాదచిహ్నములు శాశ్వతముగ నట్లే ఆ శిలయం దుత్కీర్ణములై యుండి సాధువులకు సజ్జనులకు దర్శన మొసంగి కామితముల నిచ్చుననియు భక్తివిహీనుల కాపాదచిహ్నము లగుపడి వనియు వర మిచ్చి యట్లు చేసెను. (74–76)

ఇట్లు తన పాదచిహ్నములచే యాశిల నంకితము చేసిన భగవానుడు దయాపరవశుడై యాపర్వతసానువునకు పశ్చిమభాగమునను నదీతీరమునను దిన్యోద్యానపరివృతమగు ప్రవేశమున నొక్క దివ్యాలయ మందు తానే స్వయముగ వసియించెను. (77–78)

ఆయవసరమును ప్రతీక్షించుచుండిన బ్రహ్మాది దేవతలు పరిషత్పరి వారగణములు మహర్షులు తమ తమ విమానములలో ఆకాశమునను అవకాశము లందును గుమిగూడి నరహరి నిట్లని స్తుతింప నారంభించిరి. ఓ! దేవా ! నీవు రూప ములేనివాడవు. ఆదిరూపుడవు. దైత్యసంహారకారకుడవు. భీమరూపుడవు. ప్రహ్లాదుని రక్షించినవాడవు. వజ్రదంష్ట్రముల వజ్రాయుధముబోలిన నఖములు కలవాడవు. పటాచ్ఛటలచే మనోహరమగు రూపము కలవాడవు. త్రినేత్రుడవు. త్రిమూర్తిస్వరూ పుడవు. రత్నములు తాపిన కిరీటముచే నీ శిరమలంకరింపబడినది. నీ బాహువులు కేయకూరముల కలంకారములు. నీనాభియందు చతుర్ముఖుడద్భవించినాడు. నీవు ధర్మరూపుడవు. పీతాంబరముచే శోభించెడి కటిప్రదేశము కలవాడవు. నీ నేత్రముల కమలములకాంతిని ధిక్కరించునవి. నీ కటాక్షములు ప్రసన్నములైనవి. నీవు ఆ వాప్తస మస్తకాముడవగుటచే నీకు మా వలన గాని ఈ బ్రహ్మాండముల వలన గాని కాదగిన ప్రయోజనములేదు. ఈ బ్రహ్మాండములను సృష్టించి రక్షించి సంహరించుటయను నివధికమగు కార్యజాతము నీ యొక్క లీలకే యేర్పడినది. అనాయాసముగ వేడుకకై ఇట్టి జగచ్చక్రమును నీవు నడిపించుచున్నావు. నీవు యజ్ఞస్వరూపుడవు. నీవే వషట్కారము ఓంకారమునై యున్నావు. నీవే ప్రజాపతి ఇంద్రుడు. అగ్నియముడు ఆదిత్యుడు వసువులు చంద్రుడు పరమశివుడునై యున్నావు. వేయేల ప్రపంచమంతయు నీవు అను ప్రవేశించి యున్నావు. నీవు ఆనస్తుడవు. ఆస్తఃప్రవిష్ణుడవు. మేయగుణ శూన్యుడవు. ప్రకృతికతీరుడవు. సమస్తకల్యాణగుణ పరిపూర్ణుడవు. చిదాభాసమవు. స్వప్రకాశస్వరూపుడవు. నిరీహుడవు. నీకల్యాణగుణములు త్రివిధపరిచ్ఛేదములేనివి. నీ ప్రతాపమునకు వెరగొంది దేవత లందరును దూరమున నిలచి ఆసతో చూచు చున్నారు. తల్లియు తండ్రియు రక్షకుడవు నీవే. నీ దర్శనము నపేక్షించియెంతో కాల ము నుండి వీరందరురను తమ శక్తికి మించి వివిధములగు నియమములకు తోనై ఘోరతరములగు తపంబుల నాచరించుచున. ఆన్నారు. అతపః ఫలమే నేడు నీదివ్య స్వరూపమున వారి యెదుట సాక్షాత్కరింపజేసినది. ప్రసన్నుడవు కమ్మని ప్రార్థించిరి.

అంత నరకేసరి వారలస్తోత్రములచే ప్రసన్నుడై వారల నుద్దేశించి ఇట్ల నెను. ఓ ప్రజాపతీ ! దేవత లందరును భయవిముక్తులు కాదగును. ఈ పర్వతసా నువునందలి ఈ శిలయందు నా పాదచిహ్నములు సమర్పింబడియున్నవి. ఈ చిహ్నా ములను దర్శనముచేయువారలపాపములు నశించును. ఆరాధించువారలు సంసార బంధము నుండి ముక్తులగుదురుర. అని వరమిచ్చి యాక్షణమందే ఆశిలకు పశ్చిమ భాగమందు పూర్వము పేర్కొనబడిన దివ్యాలయ మధ్యమున వెలసెను. దేవతలందరను స్వయంవ్యక్తముగ వెలసిన శ్రీనృసింహదేవుని యార్చాబింబమును భక్తియుక్తులై శాస్త్రవిధి ననుసరించి యారాధింపజేయ నారంభించిరి. ఈ రీతిని హిరణ్యకశిపు సంహారమునకై యవతారముజేసిన శ్రీనృసింహదేవుని చరితమును ఆయవతారమును బ్రహ్మాదులు స్తుతించిన ప్రకారమును పరమశివునివలన వినిన నారదమౌనీంద్రుడు పరమానం దభరితు డాయెను.

పరమపురుషుడగు శ్రీ మహావిష్ణువు నామమహత్త్వమును చెప్పుటకు పరమశివుడనకు మించిన యధికారిలేడు. పరమశివుని యుపదేశమును లేశయైనను విడువక యవగాహముచేసికొని లోకోజ్జీవనమునకై వ్యాఖ్యానముచేయుటకు నారదునకు మించినయధికారియు కలుగబోడు. భగవన్మహిమమును పరమ భాగవతుడగు పరమ శివుని ముఖమునుండి వినుటయు తానట్లు వినిన పరమరహస్యమును లోకమునకై వినియోగింప నవకాశము కలుగుటయు నారదునకు కలిగిన యానందమునకు బీజములుగ తెలియదగినది. బ్రహ్మవిష్ణుమహేశ్వరులు సమానులనెడి వాదము వారలు ఒక్కటే ననువాదము వారలకంటె అతిరిక్తమగు బ్రహ్మపదార్థము వేరుగా కలదను వాదమును సమంజసములు కావు. పరమపురుషుడగు శ్రీమన్నారాయణుడు సర్వదేవోత్తముడు.

ఇది శ్రీబ్రహ్మాండపురాణమున రురద్రనారదసంవాదమందు, ఖాదిరీ మహాత్మ్యగ్రంథమునందలి ద్వితీయాధ్యాయము.

## మూడవ అధ్యాయము

నారదుడు పృచ్ఛించుచున్నాడు

ఓ చంద్రశేఖరా ! కైలాసనాథా ! పార్వతీపతీ ! ఖాదిరి నరసింహదేవుని మహోత్సవ వైభవమును వివరించి వినగోరెదను. బ్రహ్మాది దేవతలు పూర్వకాలమందు శ్రీనృసింహదేవుని మహోత్సవమును జరిపించినట్లు వింటిని. ఆ మహోత్సవము ఏ మాస మందు యెవ్వరెవ్వరు కలసి యెట్లు జరిపించిరి. మహోత్సవవైభవమును వివరములను తెలియజెప్పవేయని నారదుడు ప్రశ్నింపగా పరమశివుడు భక్తివివశుడై ఇట్లని వివరింపనారంభించెను (1–2)

ఓ నారదమౌనీంద్రా ! సావధానముగ వినుము భగవానుడగు నరకేసరి యొక్క దివ్యమహోత్సవము సకల దేవతలచే కొనియాడదగినంతటి గొప్పది. ఆయుత్సవము సర్వభూతమనోహారియగు వసంతకాలమున జరురపబడుచున్నది. మామిడి చిగుళ్ళను మెసవి కోకిలలు మధురగానము చేయుకాలమది. సకల దిక్కులందును వృక్షగుల్మలతాదులు చిగిర్చి లేజిగుళ్ళ యొక్క యెర్రనికాంతిని వెదజల్లుచుండును. వికసించిన పూల యందలి మకరందమును ద్రావి మత్తములగు భ్రమరములు ఝుంకార నినాదముల జేయుచుండును. పూల నుండి వెడలెడు పరిమళ గంధమును దిక్కులందు ప్రసరింపజేసెడి మలయమారుతము మెల్లగ వీచుచుండును. వికసించిన మల్లికా కుసుమము లాదిగాగల పుణ్యపుష్పములకావులు ప్రసరించు చుండును. చంపకములు అశోకములు వకులములు పాటలములు కుందములు మందారములు కురంటకములు నను నీ మొదలగు వృక్షములు విశేషించి పల్లవించి మనోహరములై యుండెడి వసంతకాలము కాలచక్రమున శేఖరీభూతమై యమరి యుండును. (3–9)

అట్టి యొకానొక దివ్యవసంతసమయమున తత్కాలోచిత కార్యనిర్వహణ మందు వ్యగ్రుడైన చతుర్ముఖుడు దీషకాలము చింతించి ఈ సమయమున శ్రీ నృసింహదేవుని మహోత్సవము చేసి కృతార్థుడనగుదునుగాక యని నిర్ణయించుకొనెను. ఈ మాసమందు ఉత్తరఫల్గునీ యుక్తమగు పూర్ణిమా శుభదినమున భగవానుని యుత్సవారంభము చేయుట తగునని నిశ్చయించి తనపరివారమగు దేవగణమును సమకూర్చి శ్రీ వైఖానసశాస్త్రనిధి ననుసరించి అంకురారక్పణ మారంభించి శ్రీనృసింహ దేవుని యుత్సవమును ప్రారంభించెను (10–12)

జటామకుటధారియు పద్మాక్షతులసీనామధారియునై నారాయణ పరాయణుడగు వైఖానసుని పురస్కరించుకొని మహర్షులందరును ఆయుత్సవమున పాల్గొనిరి. జాబాలి జహ్ను శాండిల్యుడు విశ్వామిత్రుడు అత్రి గౌతముడు వసిష్ఠుడు






స్వాగతం... సుస్వాగతం...

శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మరథోత్సవానికి

విచ్చేయు అశేష భక్తజనానికి స్వాగతం... సుస్వాగతం...

శ్రీ దుర్ముఖి నామ తెలుగు నూతన సంవత్సరాది 'ఉగాది',

మరియు 'శ్రీరామనవమి' , గుడ్‌ఫ్రైడే పర్వదిన శుభాకాంక్షలు...

డా॥ పల్లె రఘునాథరెడ్డి,

రాష్ట్ర ఐటీ, సమాచార మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు



గోభిలుడు కణ్వుడు మాండ్యవ్యుడు అంగిరప్పు భృగువు శాతాతపుడు భరద్వాజుడు జమదగ్ని మార్కండేయుడు మౌద్గల్యుడు దుర్వాసుడు కపిలుడు అరుణుడు పులస్త్యుడు పులహుడు రక్షుడు హారీశుడు కాశ్యపుడు ఇంకను మహాతపస్సంపన్నులగు నిముపుంగవులు లెక్కకు మిక్కిలిగ నామహోత్సవమును సేవింప వచ్చిరి.

హాహా హూహూ మొదలగు గంధర్వులు అష్టవసువులు ద్వాదశాదిత్యులు ఏకాదశరుద్రులు విద్యాధరులు కిన్నరులు కింపురుషులు ఇంద్రాది దిక్పాలకులు మరుద్గణములు సిద్ధచారణగణములు అప్సరసులు వాసుకి మొదలగు పన్న గగణములు సకలలోకదిగ న్తనివాసులు ఆయుత్సవమును సేవింపవచ్చిరి. వేయేల ! త్రిలోకముల నుండిన ప్రజాసమూహ మంతయు తండోపతండములుగ నచ్చట చేరగా లోకోత్తరమగు సంమర్దము కలవరము యేర్పడినది. భగవదనుగ్రహముచే నాజనసమ్మర్ధము సంకటము చెందక సుఖముగన.ఏ కాలము గడిపినది. మందమారుతము వీచెను. తుంబురు మొదలగు గంధర్వనాయకులు భగవానుని చేష్టికములను మృదుమధురముగ బాడుచుండిరి. రంభాదిదేవకామినులు ప్రక్క వాద్యములు మేలవించగా నర్తన మాచరించుచుండిరి. భగవానుని దివ్యాస్థానము చూడముచ్చటయై యచ్చటి మహాజన మును సర్వవిధముల నాకర్షించి వారల మనోవాక్కాయము లన్యపరములుగాకుండ చేయుచుండెను (18-23)

ఆనాడు ఉత్తర ఫల్గునియుక్త పూర్ణిమాశుభదివసము. నాటి ప్రదోష సమయమున సకలలోకానందకరముగ పూర్ణచంద్రు డుదయించుచుండగా పచ్చ కర్పూరము కుంకుమపూవు కస్తూరి మొదలగు పుణ్యగంధద్రవ్యములచే యలంకరకిం పబడి శ్రీనృసింహదేవుడు ఆస్థానమందు విజయమ చేసెకను. ఆవల ఛత్రదామం ధ్వజపింఛములాదిగాగల చక్రవర్తి లాంఛనములు పరివారింపగా శ్రీనృసింహభగవానుడు గరుడవాహనము నధిరోహించి గ్రామ వీథుల వెంట నూరేగుటకు బయలువెడలెను. (24-28)

భగవానునని శిరమున మేలిమి బంగారుతో చేయబడిన కాంతింతమగు కిరీటము సమర్పించబడినది. ఆ కిరీటమున వెలలేని వజ్రములు విద్రుమములు వైడూర్య ములు ముత్యములు మొదలగు రత్నములు పొదగబడియున్నవి. భగవానుని సేవను చూచుటకు వేయికండ్లు కావలసినట్లుండెను. ఇంకను భగవానుని దివ్యమంగ ళవిగ్రహ మాపాదమస్తకము దివ్యాభరణ దివ్యాయుధములచే పరిష్కరింపబడినది. (27-28)

స్వామి మెరవణకు వెడలగా ఆకాశము నుండి దేవదుందుభులును వెంట భేరీమృదంగపటహాన కాదివాద్యములును దిక్కులు పిక్కటిల్లునట్లు మ్రోగెను. బ్రహ్మాదిదేవతలు భగవానుని సందర్శించి మాటిమాటికి మ్రొక్కుచు లేచుచు ఆనందపారవశ్యముచే పాటలు పాడుచు నృత్యముచేయ మొదలిడిరకి. మహర్షులు వేదాస్త్రవాక్యములచే వేదాంత వేద్యుని బాడిరి. గంధర్వులు గానము చేయగా అప్సరసులు నృత్యముచేసిరి. ఇట్లు ధ్వజారోహణ మాదిగ నుత్సవాంతము వరకు సాయంప్రాత: కాలములందు నృసింహుని యుత్సవము జరిగినది. ఉత్సవాదిని మధ్యమున అంతమున విశేషములను నుపహారములు నివేదనములు సమర్పింపబడెను. ఆవల మహోత్సవము యథావిధిగ నవధృథముతో సమాప్తి కావింపబడెను. (29-32)

అవభృథముతో ఉత్సవమును పూర్తిజేసికొని భగవానుని ననుజ్ఞవడసి బ్రహ్మాదీ దేవతలున.ఇంద్రాది దిగీశ్వరులును గంధర్వులు అప్సరసులు మహర్షులు లాదిగాగల సేవార్థులందరును తమ తమ నెలవులు కేగిరి.

ఇట్లే ప్రతి సంవత్సరమును వంసతర్తువు నందు దేవతాసమూహమును వెంట నిడికొని సత్యలోకము నుండి చతుర్ముఖుడు ఖాదిరీ నగరమునకు వచ్చి నృసింహుని వషోషత్సవమును నిర్వహించి స్వలోకమునకు పోవ నారభించెను. ఈ మహోత్సవమందు బ్రాహ్మణులు క్షత్రియులు వైశ్యులు శూద్రులు తక్కిన జాతులవారుర వీరు వారనక ప్రజలందరురను భగవానుని యుత్సవమునకు భక్తితో వచ్చి సేవించి పూర్ణిమనాటి గరుడోత్సవమును విశేషభక్తితో సందర్శించి పోవుట యాచారమై యొప్పినది. ఈ గరుడసేవను సేవించిన భక్తులు సర్వపాపముల నుండి విముక్తులై సకలైశ్వర్యములను ఆవారితముగ నిహలోకము నందు దీషకాల మనుభవించి దేహాంతమున వైష్ణవలోకములందు విష్ణుసామ్రాజ్యము నంది పరమపదమందే నిత్యవాసము సేయుచు భగవన్నామామృతమును గ్రోలుచు ఆనందింతురు. (35-37)

ఈ విధముగ నృసింహుని బ్రహ్మోత్సవ ప్రకారమును శ్రద్ధతో వినెడి భక్తులకు శ్రీనృసింహదేవుడు దృఢగాత్రమును దీర్ఘాయువును పుష్కలారోగ్యమును తనపాదకములములందు దృఢభక్తిని అనుగ్రహించుచున్నాడు. (39)

ఇది శ్రీ బ్రహ్మాండపురాణమున రుద్రనారదసంవాదమందు, ఖాదిరీ మహాత్మ్యగ్రంథము నందలి మూడవ అధ్యాయము

## నాల్గవ అధ్యాయము

నారదుడు ప్రశ్నించుచున్నాడు :

ఓ మహాదేవా ! భగవానుడు నృసింహరూపమున సర్చాసమాధియందవత రించిన ప్రకారమును స్తోత్రాద్రి యను పేరిట నచ్చటి పర్వతమునకు వ్యవహారము కలిగిన విధమును అచ్చట విష్ణుపాద చిహ్నము లేర్పడుటకు గతమును భగవానుని దివ్యమందిరము వెలసిన పుణ్యనది యొక్కయు ఆ నదీతీరమందలి పుణ్యోద్యానముల యొక్కయు చరితమునునీ వెరింగించితివి. ఆ నదియు ఆరు పుణ్యతీర్థములచే కూడినట్లు నీవు చెప్పి యుంటివి. ఆ తీర్తముల యొక్క మహత్త్వమును వివరించి చెప్పవేయని యడిగిన నారదుని ప్రశ్నమును వినిన చంద్రశేఖరుడు భగవత్కథను వివరింపదనకు కల్గిన సదవకాశమును స్మరించి పరవశుడై ఆనందముతో నిట్లని చెప్పదొడంగెను.(1-4)

ఓ నరశ్రేష్ఠుడా ! భగవత్కథాశ్రవణకుతుకి వగుట నీవు ధన్యుడవు. నీ ప్రశ్నమునకు నేను చెప్పేడి సమాధాన.మును అవధానముతో వినుము. భగవదాలయ మునకుర తూర్పుదిశను విమలోదకపూరితమగు శ్వేతపుష్కరిణి యను సరోవరము కలదు. దాని చరిత్రమును వినుము. పూర్వ మొకానొక మహాప్రళయమందు జలార్ణవ మున శయనించిన చతుర్ముఖుడు ప్రలయాంతమున నిద్రనుండి మేల్కాంచి సృష్టికార్య మును చేసెను. లోకములన్నియు క్షేమముగ వృద్ధిచెందుటకై యాతడు మహావిష్ణుని యనుగ్రహమును బొందగోరి స్తోత్రాద్రి సమీపమున ఘోరతపం బాచరించెను. పరమసాధనము శ్రీమదష్టాక్షరమహామంత్రపురశ్చరణమే యయ్యెను. (5-9)

ఇట్లు దివ్యవర్షసహస్రకాలము తపం బొనరింరచిన చతుర్ముఖునకు ఒక్క శుభసమయుమన శంఖచక్రగదాధరుడును కౌస్తుభాలంకృతపక్షుడును పీతాంబరపరివృతుడును గరుడవాహనారూడుడునై సహస్రసూర్యప్రకాశముతో శ్రీమహా విష్ణువు సాక్షాత్కరించెను. ఆ భగవానుని జూచి చతుర్ముఖుడు దండపత్ర్పణామముల జేసి భగవానుని చరణకమలములను తనకమండలునందలి పుణ్యజలములచే కడిగి యఘ్యాది సకలోపచారంబుల జేసి వేదాంతవాక్యములచేర మానసికముగను వాచికముగను వేవిధముల స్తుతించెను. (10-13)

ప్రసన్నుడగు చతుర్ముఖునియందు ప్రసన్నుడగు భగవానుడు వరమీయ నవధరించి పద్మజున కిట్లనియె (14)

ఓ పద్మసంభవా ! నీతపసుకు మెచ్చితిని. నీ కోరికెను నేనెరురంగుదును. నీవు సృష్టించిన ప్రాణులక్షేమమును కోరి నీవు తపంబొనరించితివి. నీవు సృష్టించితి ననియు నీవే భరింతుననియు భ్రమముచే నీవాయాసపడుచున్నావు. చరాచరములను సృష్టించి సంరక్షించువాడను నేను కలలని నీవు మరచి కష్టపడుచున్నావు. జగత్సృష్టిస్థితి సంయమములకు నేనే కర్తను. ఆ కార్యములను ఏమరుపాటు లేక నేను నిర్వహించు చుందును. నాకింతకు మించిన కార్యమేమున్నది. తత్త్వమును విమర్శించి చూచినరచో నాకీ జగద్వ్యాపారమువలని ప్రయోజనము లేశమేని లేదు. అయినను ఈ వ్యాపారమును కేవలము వేడుకకై చేయుచున్నాను. అదియు ప్రయోజనమే యైనయెడల సమ్మతమే. సృష్టికార్యమునందు నిమిత్తమాత్రముగనే నీవు నియోగింపబడితివి. అందలి కర్తృత్వము నీదికాదు. నీవాయహంకారమును విడచి ఇపుడు నాపై తపస్సు చేసితివి. నేను తుష్టుడనైతిని. నీ ప్రజలను గురించి నీవు తపంబు చేసి సిద్ధిబొందిన ఈ క్షేత్రమున తపంబు సేయుమానవులకీ క్షేత్రము శీఘ్రసిద్ధిప్రదమగు గాక. మరియు నేను నీకు సాక్షాత్కరించిన ఈయవసరమున నిర్మలములగు నీకమండలుజలములచే నా పాదములను కడిగితివి. ఆయుదకములు ప్రవహించి యేర్పడిన యీ పుష్కరిణిలోని జలములు పాపములను పోగొట్టును. ఈ యుదకములను ద్రావిన మానవులు దృఢగాత్రమును దీర్ఘాయువును ఆరోగ్యమును పొందుదురు. వారలకు భగవద్భక్తియందు మనసు లయించి జ్ఞానులగుదురు. అగ్నిష్టోమాది వేదక్రతువుల ననుష్ఠించుటచే కలుగు పుణ్యఫల మీ తీర్థపానమువలన కల్గును. ఈ యుదకములందు భక్తితో స్నానముచేయువారలకును పైచెప్పబడిన సకలఫలములును కల్గును. ఇట్లని యానతిచ్చి శంఖచక్రగదాధరుడగు భగవాను డంతహితుడు డాయెను. చతుర్ముఖుడును సంతుష్టాంతరంగుడై సత్యలోకమునకు మరలెను.

ఇది శ్రీ బ్రహ్మండపురాణమున రుద్రనారదసంవాదమందు ఖాదిరీ మహాత్మ్యగ్రంథమునందలి నాల్గవ యధ్యాయము

## ఐదవ యధ్యాయము

అంతట దేవర్షియగు నారదుడు లోకశంకరుడగు శంకురుని జూచి వినయావనతుడై మృదుమధురముగ ఓ శంకరా ! పై చెప్పబడిన సరస్సునకు శ్వేతపుష్కరి ణియను వ్యవహారమేల కల్గినది. ఈ సరోవరము యొక్క వివరమును చెప్పవే యని యడిగెను. నాదుని ప్రశ్నమునకు బదుచెప్పుచు త్రిపురారియగు శంకరురడిట్లని యుత్తర మొసంగెను. ఓ నారదా ! సమాహితుడవై వినుము. పూర్వము జాబాలి యను తపో నిధికి శ్వేతుడను కుమారుడుండెను. ఆ శ్వేతుడు తపస్వియు సదాచార సంపన్నుడును జతేంద్రియుడునై యుండెను. అతడొకనాడు యాగము చేయుదల పెట్టెను. యాగనిర్వహణమునకు హవిస్సును సంపాదించుటకై యాతడు తపము సేయగోరి తపస్సును శీఘ్రముగసిద్ధి పొందింపదగు స్తోత్రాద్రి యొక్క మహిమమును యెరిగి ఆ యద్రి యందు ఈ పుష్కరిణితీరమున గోవర్ధన మను గిరియందుండి నియతవ్రతుడై శ్రీకృష్ణాష్టాదశాక్షరమహామంత్రమును పురశ్చరణము జేసెను. ఇట్లు శ్వేతుడు చిరలకాము కఫంబు చేసెను. (1-7)

ఆ ప్రవేశమందే నరమాంసాశనుడగు శోణితుడను పేరుగల రాక్షసుడు నివసించుచు సదాచారసంపన్నుడును మహాత్ముడు నగు శ్వేతమునిని చంపదలచి సరస్తీరమందు సమయమునకై వేచియుండెను.

దైవయోగమున నదేసమయమున శ్వేతర్షియు సంధ్యావందనము చేయుటకై యాసరస్తీరమునకు వచ్చెను. అంతట తీక్షణములగు కోరపళ్ళతో గూడి భయంకరాకారము దాల్చియున్న విశాచరుడు వికృతాకారముతో నోరుతెరచి మునిసుతుని మ్రింగబోయెను. అభయంకరుడగు రాక్షసుని జూచి భయముజెందకయున్న మహర్షియొక్క హుంకారముచే రాక్షసుడు నిహతుడై కనురెప్పపాటు మాత్రకాలమున నొక్క దివ్యగంధర్వుడై జగన్మోహనసుందరరూపము ధరించి మనోహరమగు విమానము నెక్కినవాడై యాకాశమున ప్రభామండలమధ్యమున సాక్షత్కరించెను. అతని రూపము శ్రీమహావిష్ణుని రూపమువలె నుండెను. కొంతదడవాతడా కాశమున నుండి మరల నా విమానము నుండి యవతీర్ణుడై మునిపుత్రుడగు శ్వేతుని సమీపించి వినయావనతుడై నమస్కరించి యెదుట నిలచెను. శ్వేతుడును. ఆశ్చర్యచకితుడై గంధర్వుని తన వృత్తాంతమును నివేదింప గోరినంతట నాగంధర్వుడు తనవృత్తాంతము నిట్లని వివరింప నారంభించెను. (11-15)

ఓ శ్వేతమౌనీంద్రా ! వినుము. నేను చిత్రాంగదుడను గంధర్వ రాజునకు పుత్రుడను. నేను గానవిద్యయందు ప్రవీణుడను. దేవలోక గాయకులందరిలోను నేను ఉత్తమగాయకుడను. ఒకప్పుడు గాలవుడను మునిశ్రేష్టుడు. గొప్ప తపమాచరించుచుండ శతక్రతుడగు దేవాధిపతి ఈర్ష్యావలుడై మునిచే తన పదవికి ముప్పు రాదగునని భయపడి యా మహర్షి తపస్సును విఘ్నపరుప యత్నించెను. తన కార్యమును సాధించుకొనుటకై యాతడు నన్ను ప్రధాననిమిత్తమునందు నందజేసి కొని నాకు సహాయముగ తనయాస్థానమందలి యప్సరోగణమునిచ్చి మహర్షియాశ్రమ మునకు పంపెను. నేనును దేవేంద్రుని మోమోటమికి భ్రమపడి యప్సరసులు నా వెంట వచ్చి తమ నృత్యప్రావీణ్యమును జూపి నర్తనము నేయుచుండ నా గానవిద్యా కౌశలమును మహిషాకత్త్తాకర్షకముగ ప్రదర్శించితిని. గాలవుడు నా గానముచే ముగ్ధుడాయెను. ఆ సమయమున నొక మృగశిశువు మహర్షిచెంత నాడుచుండుటను జూచి యా మృగశాలమును బట్టి కంఠమును కొరికి నేనారక్తమును ద్రావితిని. గానము నిలిపి సంకట మహర్షి స్వపశువై యాప్రదేశమున మృగశాబహతిచే చిందిన రక్తబిందువులను గుర్తించి యందుకు హేతువును జ్ఞానదృష్టిచే తెలిసికొని యెదుల నిలిచియుండు గంధర్వుని దుశ్చేష్టితముగా నిర్ణయించినవాడై కోపించి నన్ను శపించెను. ఓయీ దురాత్మా ! నాత పంబు విఘ్నము చేయుటకై యప్సరోగణసహాయముతో నీవు దేవేంద్రుని పంపున నీ యాశ్రమమునకు పంపవబడితివి. చిరకాలము కష్టార్జిత మగు నాతపంబును నీవు చెరుపవచ్చితివి. నాయాశ్రయమందలి నిరపరాధియగు మృగశాబమును రాఓసవృత్తితో నీవు చంపితివి. నీ విట్టి ఘోరపాపమును నాకప చారమునుఏ చేసితివి. కావున నీ గంధర్వరూపమును విడచి ఘోర రాక్షసరూపము చెంనవాడవై శోణితు డను పేరిట లోకముల ద్రిమ్మరుదుపు గాక యని యాతడు నన్ను శపించగా నేను భయగద్గదగాత్రుడనై మహర్షి పాదములపై బడి శాపాంతమును వేడగా నీ యొక్క దర్శనముచే నాకు శాపవిముక్తి నాతడు ప్రసాదించెను (16-25)

శాపఫలము నెంతయో కాలము రాక్షసశరీరముతో ననుభవించి నేటికి నీ దర్శనమహాభాగ్యముచేర స్వస్వరూపము నొందగల్గితి ననిచెప్పి గంధర్వుడు నిలచుండెను. శ్వేతుం డాశ్చర్యచకితుడై సరోమాహాత్మ్యమును ప్రకటించి పానాహక్షములగు నీసరోజలముల స్నానము చేయువారలు పతితులగుదు రనియు చెప్పి గంధర్వుడు విమానారూడుడై తన లోకమునకు వెళ్ళెను. (26-29)

అంతట శ్వేతుడును కృష్ణమహామంత్రమును పూర్వమువలెనే యా పర స్తీరమున జపియించుచుండెను. (39)

స్తోత్రాద్రిని పరివారించి ఆవుల మందలసంఖ్యాతములుగ నుండెను. ఆ మందలలో నొక్క మంద నుండి యొకానొకప్పు డొక్క గోవు సస్యశ్యామళమగు మహర్షి యాశ్రమమునకు వచ్చి యచ్చట పచ్చికలను మేయుచుండి తన మందకు మరలిపోలేక నిలిచిపోయెను. (31-34)

ఆ యాశ్రమమందు గోవర్ధనమను పేరుగల చిన్న పర్వత మొక్కటి యుండెను. ఆ పర్వతమందెల్ల యెడలను సెలయేళ్లు ప్రవహించుచున్నవి. చూతము జంబీరము చాంపేయము కపిర్థము బదరీ పూగము పున్నాగము నారంగము భృంగము సారంగము రంభా ఉరుసప్తవర్ణము ముకుందానంద వర్ధనము మొదలగు వృక్షము లెన్నియో కలవు. వానరములు గోముఖములు మార్జారములు ధేనుకములు మదమత్తములగు మాతంగములు అచ్చట సంచరించుచుండెను. శుకశారికాదిపక్షి విశేషములు శార్దూల చమర సింహ ఖడ్గభల్లి ప్లవంగమ చమూరు ప్రభుతులగు నారణ్యక మృగములు విరివిగ నచ్చట సంచారము చేయును. ఆ పర్వతోపరిప్రదేశ ములందు నిర్భయముగ సంచరించుచు లేతపచ్చికలను దినుచు ఆ గోవు సుఖ ముండెను. మరియు గ్రాహములు కులింగములు కమలములు కర్కటములు మొదలగు మృదుమనోజ్ఞములగు జలచరములతోడ గూడి పుణ్యశాలురగు మహారుషులచే సేవింపబడియెడి సరస్సున తీర్థముల ద్రావి యా గోమాత తనమందను మరచియే పోయెను. ఆ సరస్సునందలి యుదకములన మహిమట్టివి. అయ్యవి ప్రాణతర్పకములే గాక ఆత్మతర్పకములునై మానవులకువలె తిర్యగ్జంతువులకు సైతము హితప్రసాదములై యుండెను. ఆ పచ్చికల దిని ఈ యుదకముల ద్రావి యా గోవు వినరహరియొక్క దివ్యాలయమును ప్రదక్షిణము జేసికొనుచు శ్వేతము యాశ్రమమందే నివసించి యుండెను (35-44)

శ్వేతుడును శ్రీకృష్ణ మహామంత్రమునే యథాపూర్వకముగ జపించుచు తన తపస్సునందే లగ్నచిత్తుడై కాలము పుచ్చుచుండెను (45)

ఇట్లు గడచిన వేయి సంవత్సరముల వెనుక శ్రీనృసింహభగవానుడు కృష్ణరూపముతో శ్వేతుని యెదుట సాక్షాత్కరించెను. (46)

శ్వేతుడును భగవద్దశాక్షనము కలిగినయానందమున పరవశుడై భగవానునికి దండప్రణామములాచరించి యాతని ప్రసన్నుడవు కమ్మని యనేక విధముల స్తుతించెను. (47)

భగవానుడు ప్రసన్నుడై వరమును కోరు మని యడుగగా నాతనికి భగవద్దర్శనజనితమగు నానందపారవశ్యముచే తన తపశ్చరణ కారణము మరపుకు రాగా నాతడు భగవానునిజూచి పునరావృత్తివర్జినమగు మోక్షము ననుగ్రహింపు మని కోరెను. భగవానుడంత చిరురనగవుతో శ్వేతుని ఓయీ ఓమునివర్యా ! నీవు తపము సేయుటకు పరమోద్దేశము నీకు గలిగిన యజ్ఞకార్యనిర్వాహమునకై వలయు హవిస్సం పాదనమై యుండెను. నా దర్శనముచే ముగ్దుడవగు నీకా యంశము స్మృగ్థతిపథము యజ్ఞమును సాధించుట కుపాయము చెప్పెదను. ముందు దానిని నిర్వర్తింపుము. నీయాశ్రమమందొక ధేనువు వచ్చి నాసాన్నిధ్యమున పరిచర్య చేయుచున్నది. ఆ ధేనువును హోమధేనువుగా నీవు స్వీకరించి యథావిధిగ యజ్ఞముల నాచరించితివేని తన్మూలముగ పరిపక్వపాయుడవై జ్ఞానవిశేషము కలిగి నీవు నాపాయుజ్యము చేర గలవు. చతుర్ముఖుడు నాపాదములు కడిగిన యాపుణ్యజలముగల పుష్కరిణి నీపేరిట ప్రఖ్యాతి చెందును. అని వరమిచ్చి యంతహిక్షుతుడాయెను (48-54)

ఆ గోవును కామధేనువై మహర్షికి వశవర్తినియై యొప్పగా నాతడు స్వాశ్రమమున సకలవైదిక కార్యములను అనుష్ఠించుచుండెను. ఇష్టసిద్ధిజెంది యాతడు దేహాంతమున శ్రీవైకుంతమును జేరెను (55)

దాహార్తుడగువానికి శ్వేతపుష్కరిణీ జలము నొసంగువానికి నిర్జన ప్రదేశమందు చలిపందిలిని స్థాపించినఫలము కలుగును. అతడు పుణ్యాత్ముడు ధన్యుడు సుకృతి శ్రేయోవంతుడునగును. (56-57)

శ్వేతపుష్కరిణీతీరమం దెవ్వడు పంచరక్ష్య పరమాన్నములతో బ్రాహ్మణున కాహార మొసంగునో యాతడు బ్రాహ్మణసహస్రమును భుజింపించిన పుణ్యఫలమును పొందగలడు (58)

శ్వేతపుష్కరిణీస్నానము ఖాదిరీనృసింహుని దర్శనము నునియ్యవి మహాత్ములకు కూడా లభించుట కష్టమై యుండును. ప్రాకృత మానవులకియ్యవి

స్వాగతం... సుస్వాగతం...



శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి
బ్రహ్మరథోత్సవానికి విచ్చేయు అశేష
భక్తజనానికి స్వాగతం... సుస్వాగతం

శ్రీ హేమలాంబ నామ తెలుగు నూతన సంవత్సరాది 'ఉగాది',
మరియు 'శ్రీరామనవమి', గుడ్‌ఫ్రైడే పర్వదిన శుభాకాంక్షలు...

డా॥ సిద్దారెడ్డి
వై.ఎస్.ఆర్.సి.పి. కదిరి నియోజకవర్గ సమన్వయకర్త.





# పుట్టినప్పటి నుండి బాల్యదశ వరకు పిల్లలకు ఇవ్వవలసిన ఆహారం...

➡ చాక్లెట్స్, జంక్‌ఫుడ్స్ వలన కలిగే అనర్థాలు ➡ సాంప్రదాయ ఆహారంతో ఎదుగుదల సాధ్యం



## డా॥ సి.వి. మదన్‌కుమార్ శ్రీమణికంఠతో ఇంటర్వ్యూ

ఎలాంటి ఆహారం ఇస్తే వారి పెరుగుదల సక్రమంగా ఉంటుంది అన్న సందేహం సదా అమ్మలను (మాతృమూర్తులను) వేధిస్తూనే ఉంటుంది. ఎక్కువ కేలరీలున్న ఆహారం చిన్నారుల పెరుగులకు అవసరం అన్న అపోహతో చాలా మంది జంక్‌ఫుడ్ ఇస్తుంటారు. అయితే పిలలలకు సంపూర్ణ ఆహారం వారి జీవనశైలికి అనుకూలమైనదిగా ఉండాలి. వారికి ఉదయం ఇచ్చే ఆహారంలో కొవ్వు పదార్థాల కన్నా యాంటీ ఆక్సిడెంట్స్, విటమిన్స్, మినరల్, ఫైబర్,ఫ్యాట్, కార్బొహైడ్రేట్, ప్రోటీన్స్ ఉండే ఆహారం ఇవ్వాలని కదిరి పట్టణానికి చెందిన రిషితా చిన్న పిల్లల ఆసుపత్రి వైద్యులు డా॥ సి.వి. మదన్‌కుమార్ (ఎం.బి.బి.ఎస్., డిసిమెచ్) శ్రీ మణికంఠ పత్రిక సంపాదకుడి ఇంటర్వ్యూలో ' ఛిల్డ్రన్ హెల్త్ కేర్' పై సూచిస్తున్నారు. జంక్‌ఫుడ్స్ దరిదాపులకు వెళ్లకుండా ఎక్కువ పోషకాలున్న చిరుధాన్యాలను చిన్నారుల ఆహారంలో ఎక్కువగా చేర్చి వారి ఆకలి తీర్చితే.. వారి పెరుగుదల సమృద్ధిగా ఉంటుంది. మరి ఆ ఆహారం ఏమిటో ఆయన సూచనలు మనం తెలుసుకుందాం.

**మణికంఠ : శిశువు పుట్టినప్పటి నుండి 6 నెలలు వరకు ఎలాంటి ఆహారం ఇవ్వాలి ?**

**డా॥ మదన్ :** బిడ్డ పుట్టినప్పటి నుండి ఆరు నెలల వయస్సు వరకు సంపూర్ణంగా తల్లి పాలే అత్యుత్తమమైన పోషకాలు బిడ్డకు అందిస్తుంది. బిడ్డకు అనుకూలమైన స్థాయిలో శారీరకంగా, మానసికంగా వృద్ధి చెందానికి అవసరమైన అన్ని పోషక సామర్థ్యాలను తల్లిపాలు అందిస్తాయి. తల్లిపాలు అంటువ్యాధుల బారినుండి సహజసిద్ధమైన రక్షణని (వ్యాధి నిరోధక శక్తిని కల్పిస్తుంది) సమకూరుస్తాయి.

**మణికంఠ : ఆరు నెలల నుండి సంవత్సరం వరకు బిడ్డలకు ఎటువంటి ఆహారం అందించాలి ?**

**డా॥ మదన్:** చంటి పిల్లలు వేగంగా పెరుగుతారు. దాదాపు 6 నెలల వయస్సు వచ్చేసరికి చంటి పిల్లల బరువు రెట్టింపుగా పెరుగుతుంది. అలాంటప్పుడు తల్లిపాలే తమ బిడ్డలకు కావలసినంతగా అన్ని పోషకాలను ముఖ్యముగా ఐరన్‌ని సమకూర్చలేవు. బిడ్డ శారీరకంగా వృద్ధి చెందుతున్నప్పుడు తల్లిపాలతో పాటు పాక్షిక ఆహారపదార్థాలు కూడా ఇవ్వాలి. బిడ్డకు ఇచ్చే పాక్షిక ఘనాహారము సులభంగా జీర్ణం అయ్యే విధంగా ఐరన్ మరియు విటమిన్స్ ఖనిజ లవణాలు ఎక్కువగా ఉండే విధంగా సులభంగా మింగడానికి మృదువుగా ఉండాలి. ఘనాహారం పరిశుభ్రంగా ఉండాలి.

**మణికంఠ : 6 నుండి 12 నెలల వరకు ఆహారంలో ఎలాంటి రకాలు ఇవ్వాలి ?**

**డా॥ మదన్:** 6 నుండి 8 నెలల వరకు బిడ్డలకు బియ్యపు పాయసం, పప్పురసం, బంగాళదుంప వంటి మెత్తటి కూరగాయలు, యాపిల్, అరటి వంటి మెడిపిన పండ్ల సున్నితమైన సులభంగా జీర్ణమయ్యే ఆహారం రోజుకు రెండు నుండి మూడు సార్లు ఇవ్వాలి. 8 నుండి 10 నెలలు వయస్సు వరకు మెడిపిన బంగాళదుపం మరియు క్యారెట్, ఉడగబెట్టిన ఆకూకూరలు, అన్నము, గోధుమరవ్వతో చేసిన మిశ్రమాలను రోజు 3 నుండి 4 సార్లు వరకు బిడ్డకు అందివ్వాలి. 10 నుండి 12 నెలలు వయస్సులో కూరగాయలు, ఉప్మా, కిచిడి, మెడిపిన కూరలతో అన్నం, అన్నంలో వివిధ రకాల ఆకుకూరలు కలిపి ఇవ్వాలి. అన్ని ర కాల పండ్లను మృధువుగా చేసి కూడా ఇవ్వవచ్చు.

**మణికంఠ : సంవత్సరం నుండి రెండు సంవత్సరాల బిడ్డలకు ఎటువంటి ఆహారం ఇవ్వాలి ?**

**డా॥ మదన్:** తల్లిపాలను క్రమక్రమంగా తగ్గిస్తూ, నాణ్యమైన, రుచికరమైన ఆహారపదార్థాలను ఇవ్వాలి తల్లిపాలతో పాటు రోజుకు 3 నుండి 4 సార్లు ఆహారం మరియు బిడ్డ ఆకలిని బట్టి అదనంగా బలవర్థకమైన అల్పాహారాలు అందివ్వాలి. కూరగాయలతో పరోట (చపాతి) కూరగాయలతో సూప్స్, కూరగాయలతో కట్‌లెట్స్, కూరగాయల ముక్కలు, అన్నిరకాలశుభ్రపరచిన పండ్లు పట్ల జాగ్రత్త తీసుకోవాలి మరియు మెత్తగా వుడికించిన కూరగాయలు ఇవ్వవచ్చు. పన్నీరు, గ్రుడ్డు వంటివి ఇవ్వవచ్చును. టూకీగా చెప్పాలంటే తల్లితోనే ఆహారంలో సగం భాగం. తల్లి తీసుకునే ఆహారంలో సగభాగం బిడ్డకు ఇవ్వాలి. గమనిక: ఈ వయస్సు పిల్లలకు గింజలున్న ఫలాలు, పెద్దగా తరగిన ముక్కలు అడ్డుపడవచ్చు. కావున చిన్న చిన్న ముక్కలు ఆహారంలో ఇవ్వాలి.

**మణికంఠ : పిల్లలు ఎక్కువగా తీసుకొనే చాక్లెట్స్, జంక్‌ఫుడ్స్, కూల్‌డ్రింక్స్ వలన కలిగే ప్రమాదాలు ?**

**డా॥ మదన్ :** చాక్లెట్స్ : వివిధ రకాల పరిశోధనలలో తెలిసింది ఏమంటే.. ఈ చాక్లెట్స్‌లో ఎక్కువ పాలలో వుండే తీపి వలన పళ్ళు త్వరగా పుచ్చిపోతాయి. దాదాపు 90% పిల్లలల్లో పిప్పిపళ్ళు రావడానికి కారణం. చాక్లెట్లలో చక్కెర, పాలు, కొవ్వు శాతం (ఫ్యాటి యాసిడ్స్) ఎక్కువగా ఉండి. పోషక పదార్థమైన విటమిన్లు, మినరల్స్, ప్రోటీన్లు తక్కువగా ఉండం వలన అవి అధికంగా తినే పిల్లలకు ఆకలి తగ్గి రోజు తినాల్సిన సమతులాహారం అందదు. ఈ మధ్య కాలంలో ఐదేళ్లు దాటిన స్కూలు పిల్లల్లో విపరీతంగా లావెక్కడం చూస్తున్నాం. దీనికి ముఖ్య కారణం వీరు తినే చాక్లెట్లే. చిన్నతనంలో వచ్చే ఈ ఊబకాయం చాక్లెట్లలోని ఫాటీయాసిడ్ మూలంగా పెద్ద వారిలో కనిపించే దీర్ఘకాల వ్యాధులైన, గుండెజబ్బులు, అధిక రక్తపోటు, హై కొలెస్ట్రాల్ అధికంగా వచ్చే అవకాశం ఉంది. చాక్లెట్లలో వుండే కెఫిన్, థియోబ్రోమిన్ వంటి పదార్థాల వలన అడిక్షన్ (వ్యసనం)గా మారి చాక్లెట్లు తినకుండా ఉండలేని పరిస్థితి రావచ్చును. దీని వలన కాఫీ, టీ అలవాటైన పెద్దవారు అవి తాగకపోతే ఎలా చిరాకు పడిపోతారో అలాగే పిల్లల్లో కూడా చిరాకు, అసహనం ఎక్కువవుతాయి.

**జంక్ ఫుడ్స్ :** జంక్ ఫుడ్స్ అనగా చిరుతిండ్లు. ఈ కాలంలో చిన్నపిల్లలు ఎక్కువగా మామూలు పోషకాహారం కంటే చిరుతిండ్లుపైన ఎక్కువగా ప్రభావితం అవుతున్నారు. జంక్‌ఫుడ్స్ అనగా ఫాస్ట్‌ఫుడ్స్, పిజ్జ, బర్గర్, లేస్, కుర్కురేలు, గోబి మంజూరి, చికన్ నగరెట్స్, కూల్‌డ్రింక్ (అన్నిరకాలు). ఈ జంక్ ఫుడ్స్‌లో కొవ్వు, కెలరీలు శాతం, షుగర్ మోతాదుకు మించి ఉంటాయి. పోషక విలువ (న్యూట్రిటివ్ వ్యాల్యూ) తక్కువగా ఉండి ప్రోటీన్స్, మినరల్స్, విటమిన్స్ తక్కువ మోతాదులో వుంటాయి. ఈ జంక్‌ఫుడ్స్‌లో రుచి, రంగు కోసం మరియు నిల్వ కోసం బెంజిల్ పెరాక్సైడ్, ప్రొఫిలిన్ గ్లైకాల్, డైసోడియం పాస్ఫేట్, కాల్షియం డైనోడియంఎడోటి, సోడియం స్టీరియోలో ల్యాక్విట్ వంటి హానికరమైన రసాయణాలు కలుపుతారు. ఈ జంక్‌ఫుడ్స్ ఎక్కువ తీసుకోవడం వలన ఊబకాయం, గ్యాస్ట్రిక్ ఇబ్బందులు, పిప్పిపళ్ళు రావడం, బి.పి. తొందరగా కిడ్నీ సంబంధించి జబ్బులు వస్తాయి.

ఈ కూల్‌డ్రింక్స్ నందు ఎన్నో హానికరమైన పదార్థాలు కలుపుతారు.ఉదా. సోడియం బెన్‌జాయిడ్, రెజిల్స్ (బి.పి.ఎ.), పాస్‌పోనిక్ యాసిడ్, బ్రోమినినిడ్ వెజిటబుల్స్ ఆయిల్స్ (బి.వి.ఓ.) ఎన్నో హానికరమైన రసాయనాలు ఈ కూల్‌డ్రింక్స్‌లో వుంటాయి. ఇవిఅధికంగా తీసుకోవడం వలన తొందరగా ఒబేసిటి (ఊబకాయం) డయాబెటిక్, రక్త నాళాలకు సంబంధించిన వ్యాధులు, ఎముకలకు సంబంధించిన వ్యాధులు, పిప్పిపళ్ళు వస్తాయి.

**మణికంఠ :** చిన్నారుల ఎదుగుదలకు ఇవ్వవలసిన ఆహారపదార్థాలు ?

**డా॥ మదన్ :** పాలు, పెరుగు : బ్రెయిన్ టిష్యూ అభివృద్ధి చెందడానికి పాలల్లో ఉండే ప్రోటీన్స్ ఎంతో అవసరం. బలమైన కండరాలు, ఎముకల పెరుగుదల కావాలంటే ప్రతి రోజూ తప్పనిసరిగా చిన్నారులకు పాలు అందించాలి. తీసుకున్న ఆహారం తేలికగా జీర్ణం కావడానికి పెరుగు ఎంతో ఉపయోగపడుతుంది. పేగులో ఉండే చెడు బ్యాక్టీరియాలను ఇది నివారిస్తుంది. చిన్నారులకు బ్రేక్‌ఫాస్ట్‌లో పాలు, భోజనంలో పెరుగు ఉండేలా చూడాలి.

**మణికంఠ: డాక్టర్ గారు ..చిన్నారులకు ఉదయం పూట ఆహారంలో ఉండాల్సినవి ఏవి?**

**డా॥ మదన్ :** ఉదయం అనగానే దోశ, ఇడ్లీ, చపాతి మొదలైనవి గుర్తుకువస్తాయి. సాధారణంగా ప్రతి ఇంట్లోనూ అల్పాహారంగా ఇవే తీసుకుంటారు. అయితే వీటితో పాటు తక్కువ కొవ్వుశాతం కలిగిన పాలు, బాదాం, మొలకెత్తిన గింజలు, గుడ్డు, కూరగాలయ జ్యూస్‌లను కూడా అల్పాహారంలో చేర్చితే, చిన్నారుల పెరుగుదల రేటు అధికంగా ఉంటుంది. ఉదయం తీసుకునే ఆహారంలో తప్పనిసరిగా కార్బొహైడ్రేటట్స్, ప్రోటీన్స్, మినరల్, విటమిన్స్, ఫైబర్ ఉండాలి. రోజులో శరీరానికి కావాల్సిన పోషకాలను మూడవ వంతు అందించేలా ఉండాలి. తప్పనిసరిగా బ్రేక్‌ఫాస్ట్ తీసుకోవాలి. స్కూల్‌కు వెళ్లే చిన్నారులకు ఇది మరింత అవసరం. వారి మెదడును చురుకుగా ఉండేందుకు అల్పాహారం ఉపయోగపడుతుంది.

**మణికంఠ : చిన్నారులకు సాంప్రదాయ ఆహారం ఎలా అందించాలి**

**డా॥ మదన్:** చిన్నారుల పెరుగుదలకు కావాల్సిన ప్రోటీనులు, ఖనిజ లవణాలు, విటమిన్లు తృణధాన్యాల్లో అధికంగా ఉంటాయి. వీటిలో ఐరన్, జింక్, విటమిన్ బి, డి, కాల్షియం సమృద్ధిగా ఉంటాయి. చిరుధాన్యాలను ఆహారంలో ఎక్కువగా తీసుకునే చిన్నారులు శారీరకంగా, మానసికంగా ఇతరుల కంటే చురుకుగా ఉంటారు.

**మణికంఠ :** గుడ్లు, పండ్లు, డ్రైఫ్రూట్స్, ఆకుకూరలు, పండ్లు చిన్నారులకు ఇచ్చే విధానం?

**డా॥ మదన్:** ప్రోటీన్స్ పుష్కలంగా ఉండే గుడ్లు తినడం వల్ల పిల్లల ఎముకల పెరుగుదలకు కావాల్సిన కాల్షియం అందుతుంది. పెరిగే పిల్లలకు ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో గ్లాసు పాలతో పాటు ఉడికించిన గుడ్లు ఇవ్వాలి.

**పండ్లు :** ఆయా సీజన్‌లలో వచ్చే అన్ని రకాల పండ్లు పిల్లలకు అవసరమైన విటమిన్లు అందిస్తాయి. వీటిలో ఎక్కువగా ఉండే ఫైబర్ ఆహారం త్వరగా జీర్ణమయ్యేందుకు సహాయపడుతుంది. మలబద్ధకాన్ని నివారిస్తాయి.

**డ్రైఫుడ్స్ :** పిల్లల ఆరోగ్యకరమైన పెరుగుదలకు కావాల్సిన కొవ్వు పదార్థాలు నట్స్‌లో ఉంటాయి. అక్రోట్స్‌లో ప్రోటీన్స్, ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ ఎక్కువగా ఉంటాయి. పిల్లలను చురుకుగా ఉంచడంలో ఇవి కీలకపాత్ర పోషిస్తాయి. వేరుశెనగ, బాదం చిన్నారుల్లో రక్తహీనతను నివరిస్తాయి.

**ఆకుకూరలు :** విటమిన్ ఎ, సి, ఫోలిక్ యాసిడ్, ఐరన్, క్యాల్షియం ఎక్కువగా ఉండే ఆకుకూరలు పిల్లల పెరుగుదలలో కీలకపాత్ర వహిస్తాయి. మెదడు, ఎముకల పెరుగుదలకు ఆకుకూరలు ఎంతో అవసరం. ప్రతి రోజూ తప్పనిసరిగా ఆకుకూరలు చిన్నారుల ఆహారంలో ఉండాలి. ఆకుకూరలు ఇష్టపడిని వారికి వాటిని చపాతి, పూరీ, వడపిండిలో కలిపి అయినాసరే చిన్నారులకు ఇవ్వాలి.

**మణికంఠ :** డాక్టర్ గారు చిన్నారుల చిరుఆహారంపై సూచనలు ఇచ్చినందుకు ధన్యవాదాలు. అలాగే సేవాకార్యమ్రాలు నిర్వహిస్తూ గ్రామాల్లో హెల్త్‌క్యాంపులు, చిన్నారులకు గుండెశస్త్రచికిత్సలు తదితర సేవా కార్యక్రమాలపై రాబోయే సంచికలలో అందించగలరా..

**డా॥ మదన్ :** తప్పక సేవలందిస్తుంటాను... ధన్యవాదాలు...



# అంతా రామమయం... జగమంతా రామమయం



తెలుగువారికి శ్రీరాముడు ఇలవేల్పు. రామనామ స్మరణంతో తెలుగుపల్లెలు నిద్రలేస్తాయి. ప్రజల్లో రామభక్తిబాగా నాటుకుని పోవడానికి భద్రాచలరామదాసు కీర్తనలే కారణం. రామదాసు కీర్తనలు నోటికి రాని తెలుగువారు లేరంటే అతిశయోక్తి కాదు. భద్రాచలం రామదాసుగా పేరొందిన కంచర్ల గోపన్న తెలుగవారిపై వేసిన ముద్ర మరే వాగ్గేయకారుడు వేయలేదు.

త్యాగరాజస్వామి తెలుగువారైనా ఆయన తమిళనాడులోని తిరువాయూర్ లోనే పెరగడం వల్ల ఆయన కీర్తనలు తెలుగువారిలోనే కాక, తమిళుల్లో ప్రాచుర్యాన్ని పొందాయి. భద్రాచల రామదాసు కీర్తనల్లో తెలుగుతనం ఉట్టిపడుతుంది. సామాన్యుల భాషలో ఈ కీర్తనల్లో మనకు కనిపిస్తుంది. ఉదాహరణకు అబ్బ ఈదెబ్బలకు ఓర్వలేనంటూ రామదాసు ఆలపించిన కీర్తనలో ఎంతో సహజత్వం ఉంది.

అలాగే మనం ఎవరి నుంచైనా ప్రత్యుపకారాన్ని ఆశించి భంగపడినప్పుడు పాత విషయాలను గుర్తుచేయడం ఒక విధంగా దెప్పిపొడవడం చేస్తుంటాం. రామదాసు కూడా తానీషా భటులు తనను కొరడా దెబ్బలు కొడుతున్నప్పుడు తాను చేయించిన చింతాకు పతకంతో సహా నగలను అలంకరించుకుని కులుకుతున్న ఓ రామ చంద్రా ఈ దెబ్బలను భరించలేకున్నానయ్యా అంటూ రామదాసు కీర్తనల్లో శ్రీరామచంద్రుణ్ణి ఎత్తిపొడవడంలో ఎంతో సహజత్వం ఉంది అలాగే, శ్రీరాముడు తన మొర ఎంతకీ ఆలకించడం లేదని సీతమ్మ తల్లికి రామదాసు మొరపెట్టుకునే కీర్తన కూడా తెలుగునాట ఎక్కువ ప్రాచుర్యాన్ని పొందింది. ననుబోవమని చెప్పవే సీతమ్మతల్లి అనే కీర్తనలో ఎంతో ఆర్తి ఉంది.

సాధారణంగా తల్లి హృదయం వెంటనే కరుగుతుందనీ వెంటనే స్పందిస్తుందని మన నమ్మకం. అందుకే శ్రీరాముని కన్నా, సీతమ్మతల్లికి మొరపెట్టుకుంటేనే ఫలితం ఉంటుందని భావించి రామదసు ఈ కీర్తన ఆలపించినట్లుగా అనుకోవడంలో తప్పులేదు. ఇందులో కూడా ఎంతో సహజత్వం ఉంది. అంతా రామమయం, జగమంతా రామమయం అనే కీర్తనలో కూడా ఎంతో సహజత్వం ఉంది. శ్రీరామనవమికి ఊరూ, వాడా అంతా రామ కళ్యాణోత్స వాలతో ప్రతి గ్రామం, పట్టణం , వీధుఉలను మూసివేసి చలువ పందిళ్ళు వేసి పెద్ద వేదికలపై శ్రీసీతారామ చంద్రస్వామి వారి పట్టాభిషేక మహోత్సవ తైలవర్ణ చిత్రాలు అలంకరించి ఆ వేదికపై కల్యాణోత్సవాలను జరిపించి ప్రజలు, చిన్న, పెద్దా తేడా లేకుండా పానకం, వడపప్పు కోసం పోటీపడతారు. మండుటెండలను సైతం లెక్కచేయకుండా రామకల్యానోత్సవాన్ని వీక్షించేందుకు ఆరుప దులు దాటిన వృద్ధుల నుంచి ఆరేళ్ళ వయ స్సుగల బాలబాలికలు వరకూ తరలి వచ్చి సీతారామ కళ్యానాన్ని తమ ఇంట్లో జరిగే పెళ్లిలా సంభావించడం తరతరాలుగా తెలుగు వారికి అలవాటు అయింది. సీతారామ కళ్యాణాన్ని నిర్వహించకపోతే అరిష్టం కలుగు తుందన్న బెదురు, సెంటిమెంట్ బలంగా నాటుకుపోవడవే ఇందుకు కారణం. మిగిలిన పర్వదినాలకూ సీతారమకళ్యాణానికి మధ్య తేడా ఉంది. మన ఇళ్ళలో జరిగే పెళ్ళిళ్ళకు శుభలేఖలపై సీతారములు తలం బ్రాలు పోసుకుంటున్న చిత్రాన్ని ముద్రిం చడం, జానక్యాకమలాంజలిపుటే అనే శ్లోకం తో శుభలేఖ రాయడం తరతరాలుగా మనకు అలవాటు. తెలుగువారి జీవితాలతో సీతారా మచంద్రుల కళ్యాణోత్సవం ఎంతగా పెనవేసు కొని పోయిందో ఈ శుభలేఖ ప్రచురణే సంకేతం. సీతారమచంద్రుల ప్రభావం తెలుగు వారిపై ఎంత ఉందో తెలియజేసేదే అంతా రామమయం, జగమంతా రామమయం అనే కీర్తన సారాంశం.

# నాటి అమరావతే... నేటి అమడగూరు

**అమడగూరు... ఇది ఒకప్పటి అమరావతి. చరిత్ర ఆధారంగా... పూర్వం శ్రీరంగరాజు అనే పాలకుడి పాలనలో ఈ ప్రాంతంలో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించేవారు. కానీ, రాజుకు సంతానం లేదు. దీనితో ఆయన ఎంతో కుంగిపో యేవారు. అలాంటి సమయంలోనే చౌడేశ్వరీదేవి కలలో కనిపించి, ఊరుకు రెండువైపులా చెరువులను తవ్వించాలని సెలవిచ్చారు. రాజు ఆ పని సక్రమంగా చేయడంతో సంతాన భాగ్యం కలిగింది. అప్పటి నుంచి అమ్మవారికి ఉత్సవాలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో జ్యోతి మహోత్సవం కన్నుల పండువగా జరుగుతుంది.**



**అమడగూరు అమ్మవారుగా... చౌడేశ్వరీదేవిగా...**

పూర్వం 830 సంవత్సరాల కిందట అమడగూరు ప్రాంతాన్ని అమరావతి పట్టణంగా పిలుస్తుండేవారని చరిత్ర చెబుతోంది. శ్రీరంగరాజు పాలనలో ప్రజలు ఆనందంగా జీవించేవారు. కానీ రాజుకు సంతానం లేక మానసిక ఒత్తిడికి లోనయ్యే వారు. సంతానం కోసం దానధర్మాలు, యాగాలు చేసినా ఫలితం లేదు. అయితే ఓ రోజు రాత్రి రాజుకు అమ్మవారు కలలో కనిపించారట. ఈ ప్రాంతానికి రెండు వైపులా రెండు చెరువులు తవ్వించి తన పేరిట ఆలయాన్ని నిర్మిస్తే నీకు సంతానం కలుగుతుందని చెప్పారట. వెంటనే రాజు పట్టణానికి ఒక వైపు పెద్ద చెరువు మరో వైపు దేవర గుడి చెరువు తవ్వించి అమ్మవారి ఆలయాన్ని నిర్మించారట. అమ్మవారిని అమడగూరు అమ్మగా, చౌడేశ్వరీదేవిగా కొలవడం మొదలుపెట్టారు. ఆ తర్వాత రాజుకు సంతానం కలిగిందట. ప్రజలు కూడా సుభిక్షంగా జీవించారట. కాలక్రమేణా అమరావతి అమడగూరుగా రూపాంతరం చెందిం దట. అప్పటి నుంచి ప్రతి ఏడాదీ ఉగాది పండుగను పురస్కరించుకొని చైత్రమాసంలో ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తూ వస్తున్నారు.

**ప్రతి ఏడాదీ చౌడేశ్వరీదేవి గ్రామోత్సవాలు**

ఉగాది నుంచి పౌర్ణమి వరకు మండలంలోని 16 గ్రామాల్లో రోజుకో గ్రామంలో గ్రామోత్సవాలు నిర్వహించనున్నారు. తిరిగి పౌర్ణమి నాడు అమ్మవారి ఉత్సవ విగ్రహం ఆలయానికి చేరుకోవడంతో బ్రహ్మోత్సవాలు మొదలుపెడ తారు. కుంభకూడు కార్యక్రమంతో కొత్తపల్లి గ్రామస్తుల ఉభయంతో అమ్మవారి ఉత్సవాలను నిర్వహిస్తారు. అమ్మవారి ఆలయం వద్ద కుంభ కూడును భక్తులు తీసుకెళ్లి పొలాల్లో వేసుకుంటే పంటలు బాగా పండుతాయని గట్టి విశ్వాసం. అలాగే పశువులు, ఇళ్లపై దాన్ని చల్లితే అమ్మవారు చల్లగా చూస్తారని నమ్మకం. మరుసటి రోజు అమ్మవారికి శీతిరెడ్డిపల్లి గ్రామస్థుల ఉభయంతో ఉయ్యాలసేవ, సూర్య, చంద్రప్రభ, చవితినాడు జ్యోతి ఉత్సవం వైభవంగా జరుగుతాయి.

**అమ్మవారి జ్యోతి ఉత్సవానికి ప్రత్యేకత**

చౌడేశ్వరీదేవి అమ్మవారి బ్రహ్మోత్స వాల్లో జ్యోతి మహోత్సవానికి ఓ ప్రత్యేకత ఉంది. జ్యోతి ఉత్సవం రోజు రాత్రి ఆలయం వద్ద నుంచి అమ్మవారు గ్రామం నడిబొడ్డున ఉన్న ఉట్టి ప్రాంతానికి చేరుకుంటారు. కొత్తపల్లికి చెందిన పొట్టా పురుషోత్తంరెడ్డి కుటుంబ సభ్యులు ఉభయదారులుగా వ్యవహరించి జ్యోతిని వెలిగిస్తారు. మామిడి మేకలపల్లి గ్రామానికి చెందిన సుధాకర్ అమ్మవారి జ్యోతిని తలపై పెట్టుకుని వెనక్కు తిరగకుండా అమ్మవారి రథం ముందు వెళతారు. భక్తులకు అమ్మవారు జ్యోతి రూపంలో దర్శనమిస్తూ ఆలయం వద్దకు చేరుకుంటారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహిస్తారు. ప్రత్యేకించి అమ్మవారి జ్యోతిని దర్శించుకోవటానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తారు. అమ్మవారి జ్యోతిని దర్శించుకుంటే పుణ్యం కలుగుతుందని, కోరికలు తీరుతాయని భక్తుల నమ్మకం. కాగా జ్యోతి మహోత్సవ ఏర్పాట్లను ప్రత్యేకంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ అధికారులు చెప్పారు.

# ఇఫ్తార్ ప్రేమైక విందు

అరబిక్ భాషలో ఇఫ్తార్ అంటే బ్రేక్‌ఫాస్ట్ అని అర్థం. రంజాన్ నెలలో పగలంతా ఉపవాసం ఉన్న ముస్లింలు సాయంత్రం సూర్యాస్తమయం తరువాత ఆహారం తీసుకునే సందర్భమే ఇఫ్తార్. ఉపవాసాన్ని (రోజా) బ్రేక్ చేస్తారు. కాబట్టే దీనికి బ్రేక్‌ఫాస్ట్ అనే పేరు వచ్చింది. కొంత మంది కలిసి సమూహంగా ఉపవాస దీక్షని విరమించే ఆచారమే ఇఫ్తార్ విందులుగా మారాయి. మహమ్మద్ ప్రవక్త మూడు కర్జూరాలు తిని ఉపవాస దీక్షని విరమించారని అదేవిధంగా తామూ పాటించాలని ముస్లింలు భావిస్తారు. సాధారణంగా ఇతరులతో కలిసి పంచుకోవడం ఇఫ్తార్ విందులో ముఖ్యమైన అంశం. ఇస్లాం సంప్రదాయం ప్రకారం రోజా విరమించేందుకు కర్జూరాలు, పళ్లరసాలు, పాలు, మంచినీళ్లను ఇఫ్తార్‌గా తీసుకుంటారు. అయితే వివిధ దేశాల్లో ఈ ఆహారం భిన్నరకాలుగా ఉంటుంది. మాంసంతో తయారయిన రుచికరమైన వంటలు, డిజర్ట్‌లు, షర్బత్‌లు మొదలైనవి ఇఫ్తార్‌లో ముఖ్యంగా కనిపించే పంటలు

**ఆఫ్ఘనిస్తాన్‌లో...** ఈ దేశంలో ఇఫ్తార్ విందులో కర్జూరాలతో పాటు శారువా (సూప్), కబాబ్, దుపియాజా (ఉల్లిపాయ సాస్‌తో మటన్‌ని ఉడికించడం), పలావులు ఉంటాయి.

**పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లలో** ...జిలేబీలు, హలీమ్, స్వీటు డ్రింకులు, పరాటాలు, బియ్యంతో తయారైన వంటకాలు, మాంసం కూరలు, ఫ్రూట్ సలాడ్లు, కబాబ్స్, పియాజూ, బేగుని తదతర వంటలుంటాయి.

**ఇండియాలో...** మాంసాహారమైన హలీమ్, హరీమ్‌లు ముఖ్యమైన వంటకాలు. హైదరాబాద్‌లో తయారుచేసే హలీమ్‌కి ప్రపంచవ్యాప్తంగా పేరుంది. కేరళ, తమిళనాడుల్లో ముస్లింలు రోజాని నంబు కంజీ అనే పదార్థంతో విరమిస్తారు. దీన్ని మాంసం, కూరగాయలతో తయారు చేస్తారు. దీనితో పాటు పిండి, పప్పుదినుసులతో తయారుచేసి పోరిడ్జ్ అనే వంటకాన్ని సైతం తీసుకుంటారు. ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, బెంగాల్‌లలో రోజాని కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి విరమిస్తుంటారు. చాలా మసీదులలో ఉచితంగా ఇఫ్తార్ ఏర్పాట్లు చేస్తారు. కర్భ్యూజాలు, పళ్ల ముక్కలు, సమోసాలు, పకోడీలతో పాటు పళ్లరసాలు ఇఫ్తార్‌లో ఉంటాయి. మొత్తం మీద ఇఫ్తార్‌లో తీసుకునే ఆహారంలో వంటకాలు ఎక్కువగా ఉంటాయి.

**ఇండోనేషియాలో...**ఇక్డ ఇఫ్తార్‌ని బుకా పాసా అంటారు. మార్కెట్లో రకరకాల ఆహారం అమ్మకానికి పెడుతూంటారు. కర్భ్యూజాలతో పాటు అనేక ప్రత్యేక పదార్థాలు అందుబాటులో ఉంటాయి. ఒక్కోసారి ఈ సమయంలో అక్కడ ట్రాఫిక్ జామ్‌లు సైతం జరుగుతుంటాయి. కొంత మంది ఇఫ్తార్‌కి తమతో పాటు అనాథలను ఆహ్వానిస్తుంటారు.

**ఇరాన్‌లో...** ఇక్కడ చాలా తక్కువ రకాలు మాత్రమే ఇఫ్తార్‌లో కనబడుతాయి. టీతోపాటు బ్రెడ్‌తో పాటు పాలుతో తయారుచేసిన లావాష్, బార్బరీ అనే పదార్థాలుంటాయి. పనీర్, తాజా సుగంధ పరిమళాలు, స్వీట్లు, కర్భ్యూజాలు, హల్వా లాంటి సింపుల్ ఐటమ్స్ ఉంటాయి. కొన్ని కుటుంబాలు కలిసి ఒకే చోట ఇఫ్తార్ విందు చేస్తుంటారు.

**ఇఫ్తార్ సమయంలో ఆహార జాగ్రత్తలు :**

కేవలం పళ్లను తీసుకుని ఉపవాస దీక్షను విరమించవచ్చు. లేదా ఆహారం తీసుకున్న అనంతరం పళ్లను తీసుకోవచ్చు. ఖనిజాలు, కొవ్వులు, ప్రోటీన్స్‌తో నిండిన ఆహారంతో కలిపి పళ్లను తీసుకుంటే జీర్ణక్రియ సమస్యలు ఎదురుకావచ్చు.

సిట్రస్ పళ్లను, పాలతో తయారుచేసిన ఆహార పదార్థాలను కలపకూడదు. ఎసిడిక్ గుణాలున్న నిమ్మ, నారింజ, కమలా లాంటి పళ్లను పాలతో తయారైన ఆహారంతో కలిసి తీసుకోకూడదు. పిండి పదార్థంతో నిండిన ఆహారాన్ని, ప్రోటీన్లతో కలిపి తీసుకోకూడదు. మాంసాహారాన్ని తాజా కూరగాయలతో కలిపి తీసుకోవచ్చు.

ఉదయం నుండి ఆహారాన్ని తీసుకోకుండా ఉండి, సాయంత్రం ఒక్కసారిగా ఎక్కువగా తీసుకోకూడదు. అలా చేస్తే అరుగుదల, గ్యాస్ సమస్యలు రావచ్చు. అలాకాకుండా ఉండాలంటే ముందుగా పళ్లు, పెరుగు, చలువ చేసే షర్బత్‌లు లాంటివి తీసుకొని ఆ తరువాత ఇతర మన ఆహారాలు తీసుకోవాలి.




ఉగాది , శ్రీరామనవమి మరియు గుడ్‌ఫ్రైడ్ సందర్భంగా కస్టమర్లకు, పెద్దలకు శుభాకాంక్షలు

R.R.ఫ్యాన్సీ

కూల్‌డ్రింక్స్ & ఐస్‌క్రీమ్స్

ఎస్.బి.ఐ. (బ్యాంక్) ఎదురుగా, మెయిన్ రోడ్, ఓ.డి.చెరువు.



భవ్యశ్రీ హర్షిణి

ఇండియన్ మొబైల్స్

ప్రొ॥ ఏ. షాకీర్ బాషా,



మెయిన్ రోడ్, పశువైద్యశాల ఎదురుగా, ఓ.డి.చెరువు.

సెల్: 9010029984



మా వద్ద అన్ని రకాల మొబైల్స్ లభించును మరియు మొబైల్స్ సర్వీసింగ్ చేయబడును.

# స్వాగతం... సుస్వాగతం...



శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి
బ్రహ్మరథోత్సవానికి విచ్చేయు
షే భక్తజనానికి స్వాగతం... సుస్వాగతం
యు ఉగాది, శ్రీరామనవమి పర్వదిన
దర్భంగా మా కస్టమర్లకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు...





ప్రతి యేటా శ్రీమత్ ఖాద్రీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా
కళ్యాణోత్సవమునకు లక్షలాది రూపాయలతో ఆలయంలో
విద్యుద్దీపాలంకరణ, పుష్పాలంకరణలతో పాటు, పలు చోట్ల ఆర్చీలు,
అన్నప్రసాద వితరణతో పాటు, నియోజకవర్గంలో ప్రజాసేవా
కార్యక్రమాలను చేపడుతున్న మా అన్నగారు
**కదిరి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్**
**కందికుంట వెంకట ప్రసాద్ గారికి శుభాకాంక్షలు...**

ప్రొ॥ సిద్దా చలపతి నాయుడు (ఇనగలూరు)

## సిటీ లైఫ్ స్టైల్ లేడీస్, జెంట్స్ & కిడ్స్ వేర్

టవర్ క్లాక్, బెంగుళూరు బేకరి ఎదురుగా, మెయిన్ రోడ్, కదిరి.
సెల్ : 9492324160, 9441572221

# స్వాగతం... సుస్వాగతం...











శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మరథోత్సవానికి
విచ్చేయు అశేష భక్తజనానికి స్వాగతం... సుస్వాగతం
**శ్రీహేమలాంబి నామ తెలుగు**
**నూతన సంవత్సరాది 'ఉగాది', మరియు**
**'శ్రీరామనవమి' , గుడ్‌ఫ్రైడే**
**పర్వదిన శుభాకాంక్షలు...**

శ్రీఖాద్రి లక్ష్మీ నరసింహస్వామి సేవలో..
## టి. జయశంకర్,
శ్రీ మణికంఠ టూర్స్ & ట్రావెల్స్, కదిరి.
Cell: 9000955860

శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి ప్రసన్న:

**హృదయపూర్వక శుభాకాంక్షలు...**





శ్రీ హేమలాంబి నామ తెలుగు నూతన సంవత్సరాది 'ఉగాది',
మరియు 'శ్రీరామనవమి', గుడ్‌ఫ్రైడే సందర్భంగా కస్టమర్లకు, మిత్రులకు,
శ్రేయాభిలాషులకు హృదయపూర్వక శుభాకాంక్షలు...

# మారుతి కళా శిల్క్స్

హ్యాండ్లూమ్స్ ప్యూర్ శిల్క్ శారీస్, పెండ్లి పట్టు చీరలు మా ప్రత్యేకత
**తొగట వీధి, ధర్మవరం.**



ప్రొ॥ జల్లా చంద్రశేఖర్
**మారుతి కళా శిల్క్స్, ధర్మవరం**
సెల్: 9440045175

Editor, Printed & Owned by : Pacharla Anjaneyulu Naidu, Harithasri Jayamanikanta Printers, D.No.1-54 Thummalakuntlapalli (Vi.&Po), O.D.Cheruvu Mandal, Anantapuramu Dist. A.P., Anantapur Dist. - 515 561, A.P., Editor : Pacharla Anjaneyulu Naidu , Cell: 9908342433, 9885578756
email: sreemanikanta.haritha@gmail.com

ఏడవ అధ్యాయము

శంకరుడు చెప్పుచున్నాడు

ఓ నారదా ! భగవానుని దివ్యాలయమునకు ఉత్తరభాగమందు సర్వకామప్రదమగు శ్రీతీర్థము కలదు. చంపకములు అశోకములు మందారములు క్రముకములు తిలకములు నాళికేరళములు పున్నాగములు అంకోలములు ప్రియాలములు కర్ణికారములు కురవకములు మాకందములు పనసలు సిందువారములు తమాలములు శ్రీద్రుమములు కుటజములు కేసరములు కింశుకములు సప్తవర్ణములు నారంగములు కుందములు తిందుకములు మొదలగు బహువిధములగు వృక్షరాజములచే నీ శ్రీతీర్థము పరివృతమై యున్నది. సకల ఋతువులందును పుష్కలముగా పుష్పించెడి మాలతీమల్లీకుంద మందారకాంచనభూరుహములచే నీ సరిత్తటము పరిష్కరింపబడియున్నది. వికసించెడి బాణవృక్షములు అర్జున వృక్షములెన్నియో అచ్చట కలవు. తెల్లకలువలు యెఱ్ఱకలువలు తామర లాదిగాగల పుణ్యపుష్పములీ తీర్థమందు కలవు. ఆ పుష్పములతావి దశదిశలు ప్రసరించును. ఇట్టి కారణములచే నీ తీర్థము శ్రీమహాలక్ష్మి కత్యంతయు ప్రీతిసంజనమైయున్నది. మహాలక్ష్మికి ప్రియకరమగుటచే నాయమతోకూడి శ్రీనారసింహప్రభువు సర్వకాలములందును ఈ సరోవరమున జలక్రీడాసుఖము ననుభవించుచుండును. ఈ దివ్యసరోవరమందు శ్రీమహాలక్ష్మి నిత్యసాన్నిధ్యము జెందియుండును. (1-8)

సర్వసంపదలనిచ్చుటచేగూడ నీ తీర్థమునకు శ్రీ తీర్థమను వ్యవహారమొప్పియున్నది. ఈ సరోవరతీరమందు గోభూహిరణ్యదానములు వస్త్రాభరణదానములు మొదలగు దానములను భక్తితో బ్రాహ్మణశ్రేష్ఠుల కొసంగు వారలకు మితిలేని శ్రేయస్సును ఈలోకమునందును పరలోకము నందును గూడ మహాలక్ష్మియనుగ్రహించును. శ్రీ మహాలక్ష్మిని మనసున భక్తిపురస్సరముగ ధ్యానించుచు శుభాశ్రయమగు నీసరోవరమున స్నానముచేయు ననపత్యునకు ఒక్క సంవత్సరకాలమునకు వంశవర్ధనుడగు సత్పుత్రుడు జన్మించును. ఎల్లకాలమునను ఎల్లయెడలను శ్రీమహాలక్ష్మి అట్టి భక్తునకు సకలసంపదలననుగ్రహించును. (9-12)

లక్ష్మీప్రదమగు లక్ష్మీతీర్థవైభవము విప్పుడు చెప్పితిని. గంగాతీర్థ వైభవమును చెప్పెదవినుమని శంకరుడు లక్ష్మీతీర్థమహాత్మ్యవర్ణనమును పసంహరించెను.

ఇది శ్రీ బ్రహ్మాండ పురాణమున శ్రీతీర్థవైభవ కథనమునునది

ఖాదిరీ మహాత్మ్య గ్రంథమునందలి ఏడవ అధ్యాయము.

ఎనిమిదవ అధ్యాయము

శంకరుడు చెప్పుచున్నాడు.

శ్రీభగవానుని దివ్యాలయము కగ్నిదిశను గంగాతీర్థమను పేరిట నొక సరోవరము కలదు. ఈ సరోవరతీరమున వ్యాసభగవానుడు తన శిష్యులకు వేదాధ్యయనము చెప్పెను. ఆ తీర్థము యొక్క మహాత్మ్యమును నేను నీకుపదేశింతును వినుము. ఒకానొక ద్వాపరయుగము యొక్క యువసానమందు వేదమార్గము కృశించగా దేవతలు సంశయావిష్టులై బ్రహ్మను పురస్కరించుకొని సర్వశక్తుడగు శ్రీమహావిష్ణుని వెదకికొని క్షీరసాగరమునకు ఉత్తరపార్శ్వమునకు దనిరి. (1-3)

భక్తరక్షకుడగు భగవానుడు వారలరాకను తెలిసికొని దేవతల నుద్దేశించి 'ఓ దేవతలారా ! మీరలు వచ్చిన గతమును నేనెరింగితిని. ఖిలములగు వేదములనుద్ధరించి పూర్వమువలె వానిని తదుక్తధర్మములను ప్రవర్తింపజేయుటకుఐ మీరు నా సాయమును కోరి వచ్చితిరి. అనతిచిరముగ నేను దాశకన్యయగు సత్యవతియందు పరాశరమౌనీంద్రుని తేజమువలన వ్యాసరూపియై యవతరించగలను అని చెప్పి యచ్చటనే అంతర్థానము నందగా దేవతలు తుష్టులై తమ తమ నెలవులకేగిరి. అట్లే సకాలమున భగవానుడు తన ప్రతిజ్ఞను పూర్తిగావించి కృష్ణద్వైపాయనుడను నన్వర్థ నామముచే యవతరించి వృద్ధిజెందెను (4-6)

ఆవల జై మిని మొదలుగాగల శిష్యబృందము తననుసరించిరాగా కృష్ణదైవపాయనులు సమస్తములగు వేదములను అధికారానుగుణముగను సుబోధముగను ఉండుటకై నాలుగుగా విభజించి వేనవేలుసంఖ్యగ శిష్యుల కధ్యాపనముచేసెను. అట్లే అష్టాదశ మహాపురాణములను అష్టాదశ ఉపపురాణములను సూతపౌరాణికున కుపదేశించెను ( 7-8)

ఆ సమయమున నసురులు కొంత మంది మాయామునివేషమును ధరించి వైదిక ధర్మములను పదేశమందుటకై వ్యాసుని వంచింపవచ్చుటను దివ్యదృష్టిచే జూచిన వేదవ్యాసుడు వారల మాయాలకు లోనుగాకుండుటకై తానును మాయావేషధారియై ఖాదిరీక్షేత్రమునకు విజయముచేసి పావనతమమగు నర్జున నిన్ను గయొక్క తీరమందు వాసమేర్పరచుకుని యచ్చట వసియించుచు యథాప్రకారము శిష్యసంతతిని అధ్యాపనము చేయుచుండెను. (9-11)

వ్యాసభగవానుడు హిమవత్పర్వతమునుండి ఖాదిరీ క్షేత్రమునకు వచ్చుటచే వారియందలి భక్త్యతిశయముచే గంగానదియు గూఢవాహినియై వేదారణ్యమను ఖాదిరీక్షేత్రమున ప్రత్యక్షమై భగవద్వ్యాసుని యనుగ్రహముచే నేటికిని మన బోటులను పవిత్రముచేయుచు వచ్చుచున్నది. (12-13)

ఈ క్షేత్రమందే వ్యాసుడు శిష్యులకు వేదరహస్యముల నుపదేశించెను. (14)

ఈ నదీపరిసరమందలి వనప్రదేశమే వేదారణ్యమని వ్యవహరింపబడి సర్వకామఫలప్రదమై యొప్పుచున్నది. (15)

ఈ వేదారణ్యమున నుపదేశింపబడియెడి రహస్య మంత్రోపదేశములు వీర్యవత్తరములై సాధకులకు శీఘ్రకాలములో సిద్ధినిచ్చుచున్నవి. పూర్వకాలమందు కశ్యపప్రజాపతికి పతివ్రతాలలామమగు వినతయను భార్య కలదు. ఆమె పుత్రార్థినియై భర్తకు తనయభీష్టను నివేదించుట తనకు విష్ణుతుల్యపరాక్రమసంపన్నుడగు పుత్రుననుగ్రహింపుమని వేడెను.

కశ్యపుడు వినతనాశ్వాసముజేసి 'ఓ పతివ్రతాలలామమా! నీకు తేజస్సంపన్నుడును బలసంపన్నుడును విష్ణువుతో తుల్యమగు పరాక్రమము కలవాడునగు పుత్రుడు జన్మించగలడు. నీవు ఏకాస్తముగ స్తోత్రాద్రి యను ఖాదిరీక్షేత్రమునకేగి యచ్చట యష్టాఓర మహామంత్రమును నియమముండి జపియింపుము. స్తోత్రాద్రియను నది విష్ణుపాదాంకితమగు దివ్యక్షేత్రము. విమలోదకపూరితమగు నదియచ్చటకలదు. (19-22)

ఆ నదీతీరమునకు వెళ్ళి యచ్చట నియతవ్రతమై యష్టాఓర మహామంత్రమును జపియింపుము. అంతట తపస్సంతుష్టుడగు భగవానుని యనుగ్రహముచే నీకోరికె ఫలించును. (23)

ఈ యుపదేశమున శ్రద్ధతో పరిపాలించిన వినతయు ఖాదిరీక్షేత్రమునుజేరి శ్రీమహావిష్ణుని దివ్యతారకమంత్రమనుఏ నష్టాక్షరమును ఘోరతపముననుడి పురశ్చరణముచేసెను. వినత యొక్క తపస్సుచే సంతుష్టుడై భగవానుడు అతిశీఘ్రముననే ప్రస్నుడై ' ఓ వినతా ! నీ తపస్సుకు ప్రసన్నుడనైతిని. నీ కోరికెను చెప్పుమని యడిగెను (24-25)

ఆ మాటలు వినిన వినతయు భగవానుని నమస్కరించి స్తోత్రము చేయుచు ఇట్లని తనయభీష్టమును చెప్పెను. ఓ మహానుభావా ! గదాధరా ! భక్తకల్పద్రుమమవగు నీవు ప్రసన్నుడవైనంతట నాకు కావలసినదేయున్నది, నాకేమి కొరత, నీతో తుల్యుడగు పుత్రుడు కావలయునను నాశతో నేను తపంబాచరించితిని. ఈ కోరికెయు తత్ఫలదానమును ఇతరులందు లభింపరానిది. ఈ నా కోరికెను నా భర్తకు నివేదించి వారి దివ్యాజ్ఞను శిరసావహించి నేనీతపస్సున కారంభించితని. నీవు సర్వజ్ఞుడవగుటచే నా కోరికెను నీవెరింగియే యున్నావు. నేను నిన్నిపుడు ప్రార్థించి నీవు తెలిసికొనదగిన విశేషములేదు కదా, అని కోరెను. వినత యొక్క వాక్యములను వినిని గరుడవాహనుడు సంతసించి ' నాతో తుల్యుడగు పుత్రుడు సకాలమున నీకుదయింపగలడు. నీవు ధన్యురాలవు' అని చెప్పి యంతర్హితుడాయెను. (26-29)

భగవానునిచే వరమును పొందిన వినతయు భర్త యొక్క సన్నిధికేగి జరిగిన వృత్తాంతమునంతను సవిస్తారముగ నివేదించి భర్తృపరిచర్య చేయుచుండెను. (30)

అచిరకాలముననే వినత గర్భమును ధరించి తేజోబలసంపన్నుడగు గరుడుని కనెను. అతడు తేజోబలసమన్వితుడై శూరుడై వాయుదేవుని క ంటె వేగముగలవాడై వృద్ధిచెందెను. తన తల్లికి కద్రువను సవతిచే కల్గిన పరిభవముచే యేర్పడిన దాస్యభావము నుండి యామెకు మోక్షము కల్గించుటకై యాయమ నిర్ణయించినట్ల మృతాహరణము చేయుటకుద్యుక్తుడై మహాబలసంపత్తిచే దేవేంద్ర భవనమునకేగి దేవతలను దేవేంద్రుని యుద్ధమందు జయించి అమృతకుంభమును దెచ్చి తల్లికిచ్చి తల్లి పంపున పెదతల్లికి నివేదించి తల్లి దాస్యమును తప్పించెను. వినతయు విస్మయముతో కుమారుని సామర్థ్యమునకు మెచ్చి తనదాస్యవిమోచనమునకు సంతసించి పుత్రునిజూచి 'తండ్రీ ! నీచే నా దాస్యము వీడినది. నా తపస్సు ఫలించినది. నీవుధన్యుడవైతివి' అని చెప్పెను. కుమారునితో కలసి తల్లియు దాస్యవిముక్తురాలై సంతోషముతో స్వనిలయమునకేగెను.

ఇంద్రుడును అమృతాపహరణఖిన్నుడై గరుడుని వెంటాడి పాతాలమునకువచ్చి గరుడుని యనుమతితో దాయాదులను వంచించి తిరిగి అమృతకలశమును దేవలోకమునకు కొనిపోయెను. మహాయుద్ధమందు గరుడునిచే పరాజయమంది కోల్పోయిన యమృతకుంభము యొక్క పునలాభము వలన నింద్రుడు పరమానందభరితుడై గరుడుని వినతను వేవిధముల సుతించెను (36-37)

ఏ పుణ్యనది యొక్క తీరమందు తపమాచరించి వినతాదేవి లోకోత్తర శక్తి సంపన్నుడై సర్వేశ్వరుని వాహనముగా నుండేది పరమభాగ్యసంపత్తి గల్గినట్టి కుమారుని గనెననో ఆ నదీ తీరమహిమము నేమని చెప్పగలము. అట్టి ప్రదేశమున నీతీర్థమందు భక్తియుక్తులై స్నానమాచరించి గురుత్మానునారాధించెడి పురుషులుగాని స్త్రీలుగాని ఇష్టఫలములనందుదురు. పుత్ర సంతతిలేనివారు సత్సంతతిని బడయుదురు. రోగులగువారు నీరోగులును సంత్కాములు సంపన్నులును విద్యాకాములు విద్వాంసులు నగుదురు.

ఈ తీర్థమందు భక్తిశ్రద్ధలతో ప్రతి దినము స్నానము చేసినయెడల కుష్టరోగులకు కుష్టరోగముమానును. ఇందు సంశయలేశములేదు (42)

ఒక సంవత్సరకాలము భక్తిశ్రద్ధలతో స్నానము చేయుభక్తులు ఇహలోకసుఖముల ననుభవించి దేహాంతమందు భగవత్సారూప్యము నొందుదురు. గరుడుని యనుగ్రహుచే పరమవైష్ణవత్వమును గూడ పొందుదురు. ఈ దివ్యక్షేత్రమందు స్నానముచేసి యథావిధిగ గారుడ మహామంత్రమును పురశ్చరణము చేయువారలకు శ్రీగరుడభగవానుడు స్వప్నమందు సౌమ్యమూర్తియై యేయువారలకు శ్రీగరుడభగవానుడు స్వప్నమందు సౌమ్యమూర్తియై సాక్షాత్కరించి సకలాభీష్టములను పరమప్రీతితో ననుగ్రహించుచున్నాడు. (42-45)

శీలవృత్తశ్రుతసంపన్నులగు బ్రాహ్మణుల నుద్దేశించి ఈ దివ్యక్షేత్రమందు దశదానములను కన్యాదానాది ఇతర మహాదానములను జేయు వారలు కోటియజ్ఞములు చేసిన మహాఫలమును పొందుదురు. (46)

బంగారముతో గరుత్మానుని విగ్రహమునుగాని ప్రతిమనుగాని చేసి విష్ణుభక్తునకు దానము చేయువారలకీర్తి స్వర్గము వరకు వ్యాపించి సుఖియింతురు. (47-48)

వ్యాసునిమహిమచే వ్యోమగంగయే స్వయముగ నావిర్భవించి పవిత్రముచేసిన ఖాదిరీక్షేత్రమందు వాసముచేయువారలు వైష్ణవలోకవాససుఖమునుభవింతురు.

ఇది శ్రీ బ్రహ్మాండపురాణమున రుద్రనారద సంవాదమునందలి

ఖాదిరీమహాత్మ్య గ్రంథము నందు ఎనిమిదవ యధ్యాయము

తొమ్మిదవ అధ్యాయము

శంకరుడు చెప్పుచున్నాడు

భగవానుని దివ్యాలయము యొక్క నైరృతి దిగ్భాగమున విమలోదకములగల అర్జునతీర్థము కలదు. ఈ తీర్థము సకల పాపహరమైనది. పాండవులు వనవాసావసరముననుండ ధర్మపుత్రునిచే నిదేశింపబడిన ఫల్గునుడు తీర్థయాత్రకై వెడలి ఈ దివ్యక్షేత్రమునకు వచ్చెను. ఇచ్చటి గంగాతీర్థతీరమున విశాలమగు నొక్క ఖాదిరీవృక్షము కలదు. అర్జునుడావృక్షమూలమునాశ్రయించి యచ్చటి సరోవరమున స్నానముచేసి భగవానుని ధ్యానించుచు నిత్యకృత్యముల నిర్వర్తించుకొని దేవర్షిపితరుల దృష్టిపరచి వైదిక కర్మానుష్ఠానములను పూర్తిగావించుకొని, జితేంద్రియుడై భగవానుని మందిరమునకేగి ధామప్రదక్షిణమాచరించి దైత్యారియు భర్తవత్సలుడునగు శ్రీనరసింహమహాప్రభువును యథావిధిగ నర్చించి ప్రణామవందనాల చేయుచుండెను (1-6)

భగవత్సన్నిధానము నుండి మరలివచ్చి పూర్వము తానాశ్రయించిన యర్జునవృక్షమూలమునుజేరి యథోక్తాసనమున పద్మాసనాసీనుడై యోగమార్గమున ప్రాణాయామముజేసి ఇంద్రియములను ప్రత్యాహారమార్గముచే నియమించి ప్రాణధారముజేసి హృత్పద్మకర్ణికయందు శ్రీనరసింహ భగవానుని ధ్యానించుచు భగవానునియందు స్వాత్మార్పణముజేసి భగవదానందానుభవమున కాలము గడుపుచుండెను. (7-8)

ఇట్లుండ కొంత కాలమునకు భగవానుడు ప్రీతుడై యజర్జునునకు సాక్షాత్కరించి వమరు నడుగుమని యడుగగా శత్రుతాపనుడగు పార్థుడు భగవదనుగ్రహమునకు సంతుష్టుడై ఘోరతపమును మాని వినయావనతుడై భగవానునెదుట సాష్టాంగముగ నమస్కరించి పుష్పగంధ ధూపదీప పాద్యార్ఘ్యాచమనాదులచే యర్చించి ప్రణతుడై దేవవల్లభుడగు నారసింహున కిట్లని విజ్ఞాపించెను. ఓ శూరాగ్రేసరా ! మహాప్రభూతా! నీ దివ్యదర్శనమువలన నేను ధన్యుడనైతిని. నీయనుగ్రహమమోఘము. నేడు నా జన్మము పావనమైనది. నీ పాదకములదర్శనము సంప్రాప్తించినది. నా పాపములు నశించినవి. బాహ్యాభ్యంతర శత్రువులు నశించిరి. సందియములేదు. ఇట్లని నృసింభగవానునితో అర్జునుడు సంభాషించుచుండగా సమీపమందలి యర్జున వృక్షము మునిపుత్రుడై యావిర్భవించెను (9-13)

ఆ ముని కుమారుడు ఆనందభాష్పములు వ్రాలుచుండగా భగవానునని యెదుట సాగిలబడి నమస్కరించి ప్రాంజలియై ప్రసన్నుడవుకమ్మని పలుమారు భగవానునికి విన్నవించుచు నిట్లనెను. ఓ శరణ్యా ! నేను మౌద్గల్యముని యొక్క పుత్రుడను. నా పేరు పుణ్యశ్రవణుడందురు. బాల్యము నుండియు గురుశుశ్రూషనము చేయుచు కాలక్షేపము చేయుచుంటిని. నేనొకనాడు వినయావనతుడనై నా తండ్రిచెంతకేగి ' ఓతండ్రీ ! సకలాభీష్టప్రదాతయగు దైవతమెద్ది' యని ప్రశ్నించితిని. ' ఆదైవము పునరావృత్తి రహితమగు పరమపదము నిచ్చువడుగకూడ నుండవలయును' అని యడుగగా మహానుభావుడగు నా తండ్రి మౌద్గల్యుడు కృపాపరవశుడై ఇట్లనెను. నా తండ్రి సర్వజ్ఞుడు. అస్తృతము తెలియని వాడు. వారు చెప్పినది ' ఓకుమారకా ! దయావశంపదుడును శరణాగతత్రాలు పరాయణుడును జగదుత్పత్తి స్థితిసంహారకారణమునగువాడు శ్రీమన్నారాయణుడు అతడు భజనీయుడు. శ్రీనాథుని యవతార విశేషమగు నృసింహదేవుడు సర్వదేవోత్తముడు. అతడు దైత్యసంహారి ప్రహ్లాదవరదుడు. ప్రణతార్తిహరుడు. కల్యాణగుణగుణసంపన్నుడు. లీలామనుషవిగ్రహుడు అని చెప్పి ఆ దేవుని మహామంత్రమగు నృసింహానుష్టుభ మంత్రమును సాంగోపాంగముగ నుపదేశించి వెండియునిట్లనియె. ' ఓ కుమారా ! స్తోత్రాద్రియను ఖాదిరీ నృసింహక్షేత్రమున భగవన్మందిరమునకు పశ్చిమదిశను పరమపావనియగు నదీలలామముకలదు. ఆ నది శ్రీనృసింహుని మందిరప్రాంతమున ప్రవహించుచున్నది' అని తండ్రి చెప్పిన మాటలను వినిన నేను పరమానందభరితుడనై ఖాదిరీక్షేత్రమునకేగి తండ్రియుపదేశించిన ప్రకారమానదీప్రదేశముజేరి యచ్చట ఒకానొక పవిత్రతమస్థలమందు ప్రసన్నమానసుడవై నిలచి నా హృదయ కమలమున జగత్పతియగు శ్రీనృసింహభగవానునిలిపి చరాచరాత్మకమగు సమస్తజగంబును విష్ణుమయముగ జూచుచు చిరకాలము తపమాచరించుచుంటిని (14-25)

ఇట్లు దుశ్చరమగు తపమాచరించెడి నాకు తెలియకనే ఎంతో కాలము గడిచెను. నేనా నదీతీరమందే నా తపస్సును నిర్విఘ్నముగ కొనసాగించుకొనుచుంటిని. అట్టియెడ అపరిచితుడగు నొక్క విద్యాధరచక్రవర్తి తనరాణులతో కూడి నేను వసియించెడి నది యందే విలాసార్థమై జలక్రీడలాడుటకువచ్చి క్రీడించుచుండెను. నేనును సమాధియందుండియు దైవదుర్విలసితముగ నా విద్యాధరపతి అనుకూలురగు తన రాణులతో విహరించెడి దృశకష్టమును చూచుట తటస్థించెను. నిర్మలమగు నదీజలములందా విద్యాధర ప్రభువు చిరకాలము విచిత్రకీడల విహరించి కొంతతడవుకు ఆ క్రీడల నుండి యుపరతుడై మదనశరాహతుడగుట చుంబనాశ్లేష నఖదంతక్షతాది బాహ్యసురతమం దాశకలవాడై ఉదకములనుండి వెలుపలకువచ్చి విశ్రమించుచుండెను. అంతలో వానియనుభావమునకు శతగుణమగు నుత్సాహముతో పరవశలైనయాతని రాణులు పలువిధములగు కామోద్దీపనచేష్టితములతో నాతని పరివారించి ఉపచచించుచుండిరి. అతడును వారల క్రీడలలో పరవశుడై బహుప్రకారములుగ ఏకకాలమున నందరతో సుఖించుచుండెను. ఇట్లు బాహ్యసురతములందు తృప్తుడై యాభ్యంతర సురతమున తన కామశాస్త్ర పరిచయము ప్రాభవించు రీతిని క్రీడించుచు సుఖియించెడి విద్యాధరచక్రవర్తిని సాసూయముగజూచిన నాకు మనసున హఠాత్తుగ చాపల్యముదయించెను. నేనును విలాసవతులతో నట్లెప్పుడు కామసుఖము ననుభవింతునాయని యారాటము కలుగగా ఆ విలాసవతులతో నొక్క సుందరియందు నాకాస జనించెను (26-35)

నాకాయమయందొక్క యన్యాదృశమగు ప్రీతిజనించి యాముగ్ధనెట్టైన కలియవలయునను నుద్రేకము గాఢముగ నేర్పడి తదేకతానుడనై మైమరచి కొంతతడవుండి కన్నుదెరచి చూచునంతలో నా వలెనే ఆ విద్యాధర సుందరియు పరవశమై చిత్రార్పిత ప్రతిమవలె నిలిచి నన్నే చూచుచు నిలిచియుండెను. అంతలో ద్విగుణీకృతోత్సాహముతో ఆమె సంగమము తప్పక నాకు లభియించి తీరునని చింతింప దొడగితిని. (36-37)

కామబాణాభిహతుడనగు నేను లజ్జావిరహితుడనై క్రమముగా సంజ్వరాద్యవస్థలకులోనై గత్యంతరముగానక ఆ విద్యాధర చక్రవర్తినే శరణము చెంద నిశ్చయించి యాతని సన్నిధికి వెళ్ళితిని.

ఆ విద్యాధరసుందరి పొందున గోరిన కారణమున యాచనమందలి దైన్యదోషమును తెలిసినవాడనగుటచే అట్టి యాచనము ప్రత్యాఖ్యాతమై నంతట కలుగబోయెడి దు:ఖమును స్మరించి భీతుడనయ్యు సాహసించి యాతనినిట్లని వేడితిని.

ఓ విద్యాధరేశ్వరా ! నీకు మంగళముగుగాక, నిన్ను శరణము వేడి నీ సన్నిధికిప్పుడు కార్యార్థినై నేను వచ్చియుంటిని. నీ ప్రియమగు నీ విద్యాధరిసుందరిని నేను ప్రేమించితిని. ఈమెను నాకిమ్ము' అని నేను పల్కినంతట నా యందు కరుణించి దీనవత్సలుడగు నా విద్యాధరపతి నేను వలచిన వనితను ప్రీతిపురస్సరముగ నాకర్పించెను. తానును ఇతర విద్యాధర స్త్రీలచే పరివృతుడై నిమేషాంతరమాత్రమున తనస్థానమునకేగెను. ఆవల నేనావిద్యాధరసుందరిని పరిగ్రహించి ఆయమతో వివిధములగు సురత క్రీడలననుభవించుచు క్షణకాలమైనను ఆమె విరహమునోర్వక చాల కాలము గడిపితిని. (40-46)

నిత్యానుష్ఠానాదుల బరిత్యజించి చెప్పరాని దుష్కృత్యముల నాచరించితిని. (47)

ఒకానొక సమయయంమందామెతో కలసి దిగంబరుడనై జలాశయమందొక్కచోట జలక్రీడాసుఖమునసుభవించుచుంటిని (48-49)

అప్పుడు మహాతపస్వియగు దుర్వాసముని యాదృచ్ఛికముగనా ప్రదేశమునకు విజయముచేయగా కామాంధతచే నేను మహర్షినీ సరకుచేయక ప్రమత్తుడనై యుండుట జూచి భయపడి యా విద్యాధరాంగన లజ్జా భయనమ్రయై తన చీరను ధరించబోయెను. నేను లజ్జలేక పోవుటయేగాక ఆమె వస్త్రమును కూడా ఈడ్చుచుండగా చూచి నా యందు క కోపించిన దుర్వాసుడు నన్ను ఘోరముగా ఇట్లు శపించెను. (50-53)

'ఓ దురాత్మా ! నీవు ప్రమత్తుడవై స్వైరముగ సంచరించుచు నీ చెంతకు వచ్చియుండిన నన్ను దుర్వాసుడనని యెరిగియు యెరుగనట్లు ప్రవర్తించుచున్నావు. భయరహితుడవై ఒడకెరుంగక లజ్జావనతయగు విద్యాధరాంగనను సైతము వివస్త్రనుగజేసి ఆమెతో క్రీడింపదలబడితివి. కావున నీవు ఈ సెలయేటి తీరమందు జ్ఞానశూన్యమగు మద్దివృక్షమవై పుట్టెదవుగాక' యని శపించెను (54-55)

ఈ శాపమును తెలిసికొనిన నేను భయచకితుడనై మునిపాదముల కొరగి యాతని ప్రసాదనమునకై వేడితిని. క్రోధావిష్టుడగు మహర్షి నననునయించి శాపాస్తమును ప్రార్థించగోరి మునిపాదములపైబడి యాతడను గ్రహించునంత తడవు పాదముల నుంచి లేవక పడియుంటిని (56-57)

నా దీనదశకు కరుణించిన మహర్షి కొంతతడవుకు శాపాస్తమునను(గహించి ఇట్లనెను. ద్వాపరమందు పాండవమధ్యముడు తీర్థయాత్ర చేయుచు ఇచ్చుటకు రాగలడు. ఆ సమయమున నాతడు నీవు శాపదగ్ధుడవై జన్మించియుండిన యర్జునవృక్షమూలమున తపమాచరించగలడు. అతనితపసుకు నరకేసరి (ప్రసన్నుడై ఆ వృక్షమూలమందు సాక్షాత్కరించును. అప్పుడు నీకు శాపమోక్షము కలుగును అని చెప్పి దుర్వాసుడంతహితుడు కాగానే నీ వృక్షమునైతిని. ఆ విద్యాధరియు నిజలోకమునకేగెను. (58-62)

చిరకాలము దుర్వాసశాపము యొక్క దుష్ఫలితము ననుభవించి నీయను(గహముచే స్వస్వరూపము నొందగల్గితిని. నీ పాదపద్మములే నాకు శరణము. పూర్వమందు తెలిసియు తెలియకను నేచేసిన యపరాధములను క్షమించ వేడెదను. నీ యను(గహము పొందగోరి నేనీయెడ తపమాచరింపవచ్చితిని. అపరాధ సహ(స్రముల కాటపట్టునై యసహ్యాపచార పర్యంతములగు నపచారములను చేసిన నేను నీ కరుణను (ప్రార్థించుటకు కూడ ఎంత మా(త్రము అర్హుడను కాను. నీ పరమపదమును పొందుటకు యత్నించుట పరమయోగులకు కూడ సంభావితము కానిది. నే నెంతటి వాడను, సౌశీల్యసాగరమవగు నీవు నీ నిహేతుక కరుణచేతనే ననునద్ధరింపవలయును. నన్నీ సంసారము నుండి పునరావృత్తి లేకుండ కాపాడవేయని వేడగా భగవానుడిట్లనెను. (63-69)

ఓ మునికుమారా ! నేను చెప్పెడి రహస్యమును (శ్రద్ధతో వినుము. మానవులకు అందరకు పాపమనునది (ప్రారబ్ధము సంచితము ఆగామియని (త్రివిధముగనుండును. భక్తి యోగసిద్ధులగు భాగవతులకు సంచితాగామి పాతకములు రెండును ఉపాసనబలముచే నశించి వారలకు (ప్రతిబంధములు కాకుండును. (ప్రారబ్ధమను పాతకము మా(త్రము తన యనుభవమును పూర్తికావించియే నశించును (70-72)

నీకు పూర్వజన్మమందలి పుణ్యపాపముల ఫలానుభమున కేర్పడిన కర్మము ఫలదాయియై (ప్రారంభించినది. అందు పుణ్యఫల శేషము విద్యాధరీ భోగమువలనను పాపఫలశేషము స్థావరబావానుభవము వలనను నశించినది. నీవు భయపడనక్కరలేదు అని యోదార్చి నరకేసరి యాముని కుమారునను(గహిపంగా నాతడు యోగాగ్నిచే దగ్ధశరీరుడై మోక్షమందెను. పాండవమధ్యముడును ఈ యాశ్చర్యసంఘటనమును చూచి మిక్కిలి సంతసించి భగవానునిజూచి ‘ఓ దేవా ! నేను తపస్సు చేసిన ఈ వృక్షమూలము ఈ నదియు ఈ రెండును నా పేరిట పిలువబడునట్లు అను(గహింపు’ మని (ప్రార్థించగా భగవానుడును అట్లే కానిమ్మని ఆ వృక్షమున కర్జునవృక్షమనియు నదికి అర్జునతీర్థమనియు వ్యవహారము కలుగునట్లను(గహించి యంతహిర్హితుడాయెను. అర్జునుడును మరియొక చోటికి పోయెను.

కావున మహామహిమహితమగు నీయర్జునతీర్థమున విద్యుక్తముగ స్నానముచేసి నరసింహుని సేవించుచు సేవచేయువారలకు మోక్షము సిద్ధయైయుండును. ఈ తీర్థతీరమున ఆచరింపబడెడి గోభూతిల హిరణ్యాది దానములు అణుమా(త్రమైనను అనన్తఫలము నొసంగగలవు.

యథావిధిగ గురూపదేశము పొందిన మం(త్రరాజమును ఈ తీర్థతీరమునందు నియమముతో పురశ్చరణము చేయువారలకు మం(త్రసిద్ధి త్వరలో చేకూరగలదు. సమస్తకామములును చేకూరును.

ఇట్లు పరమశివునిచే చెప్పబడినట్టియు సకలపాపహారియు శుభ(ప్రదమునునగు నర్జునతీర్థమాహాత్మ్యమును సావధానముగ వినిన నారదమౌనీం(ద్రుడు పరమార్థము నెరిగినవాడై యానందించెను.

ఇది శ్రీ (బ్రహ్మాండపురాణమున రు(ద్రనారదసంవాదమందు

ఖాదిరీ మహాత్మ్య(గంథమందలి తొమ్మిదవ అధ్యాయము

పదవ అధ్యాయము

శంకరుడు చెప్పుచున్నాడు

ఓ నారదమౌనీం(ద్రా ! ఇంకను చెప్పెద వినుము. ఖాదిరిక్షే(త్రమున శ్రీనృసింహదేవుని మందిరమును ఆ మందిరము (ప్రక్క భవనాశిని యను తీర్థమును కలవు. వాని మహత్త్వమును చెప్పెదను. (1-2)

భవనాశినియను పుష్కరిణియందలి తీర్థమందు స్నానము చేయుట వలన సంసారబంధమువీడి జ్ఞానోదయమగును. ఒక్కతూరి ఆవిష్కరిణి యందు స్నానము చేయువారలకు సమస్తపాపములు నశించి మోక్ష(ప్రతిబంధములు తొలగును. నిరంతరము స్నానముచేయువారల ఫలమెట్టిదని యనవచ్చును ? ఆ తీర్థమహత్త్వమును వర్ణించుటకు ముక్కోటిదేవతలు శక్తులు కారు. ఆ తీర్థస్నాము (బ్రహ్మహత్యాది దోషములను పోగొట్టి సకలసంపదల నొసంగును. (3-6)

దీనికొక ఇతిహాసము కలదు. పూర్వకాలమందొకప్పుడు భారద్వాజ గో(త్రోత్పన్నుడగు భూరి(శ్రవుడను వి(ప్రుడు మోక్షార్థియై తీర్థయాత్ర కారంభించి భారతభూమియందలి పుణ్యతీర్థములను సేవించి ఒక్కొక్క చోట మూడు రా(త్రములు వసియింపుచు భగవత్పరుడై తిరుగుచుండెను. ఇట్లా తనికి వేయి సంవత్సరములకాలము గడచియు మనసుకు సమాధానము కలుగలేదు. ఒకానొక సమయమున నాతడు గంగాతీరమున భగవానుడగు వేదవ్యాసుని యా(శ్రమమునకు బోయి శిష్యపరివృతుగు మహర్షిని సేవించి వినయన(మ్రుడై యెదుటనిలువగా వ్యాసభగవానుడు కుశల(ప్రశ్నమడిగినంత తన వృత్తాంతము నాతడు వ్యాసభగవానునకిట్లని నివేదించెను. ‘ఓ మహాత్మా! మోక్షార్థినై నేను వేయి సంవత్సరముల నుండి తీర్థయాత్రల దిగురుగుచున్నాడను. మహాపాపినగు నాకు నేటి వరకును భగవదను(గహము కలుగలేదు. నాకు మోక్షమార్గమునకు (త్రోవకనుబడుట లేదు ’ అని పలికెను (7-13)

ఈ మాటలను వినిన వ్యాసుడను వి(ప్రునాదరించి ఇట్లని హితము చెప్పిపుచ్చెను. ‘ ఓ వి(ప్రోత్తమా ! సావధానుడై విని అట్లాచరింపుము. స్తో(త్రా(ద్రిక్షే(త్రము (ఖాదిరిక్షే(త్రము) నకు పడమటిదిశను అర్జుననదియను నది కలదు. దానికి పూర్వదిక్కున తీరమందు శ్రీనృసింహుని ఆలయము కలదు. ఆ మందిరమున కీశానభాగమున భవనాశినియను దివ్యపుష్కరిణి కలదు. ఆయుదకము సకలపాపహరము. మోక్షద్వారమును (ప్రతిబంధించునట్టి పాతకములన్నియు నిన్ను తక్షణమే విడచిపోగలవు. నీవాతీర్థమునకుపోయి అచ్చట స్నానముచేసి అచ్చట సాన్నిధ్యము చెందిన నరసింహాదేవుని సేవింపుము. నీ కోరికె తప్పక ఫలించును’ అని చెప్పగా నా వి(ప్రవరుడు సంతసించి త్వరితగతిని ఖాదిరీక్షే(త్రమునకుపోయి నారసింహుని దివ్యాలయమును చూచెను. ఆ మందిరము దివ్యకాంతియుతమై (ప్రకాశించెను. ఆ వెనుక నాతడు భవనాశినీ పుష్కరిణికి పోయి అందు నియత(వ్రతుడై స్నానముచేసి నిత్యకృత్యములదీర్చుకొని ఆలయమునకు వచ్చి శ్రీ నరసింహదేవుని సేవించి ధ్యానించెను. ఆ సన్నివేశమును అనుభవించి తృప్తుడగు(బ్రాహ్మనుడు జితేంద్రియుడును జితాహారుడును రాగద్వేషవివర్జితుడునై దైవీసంపత్తి దినదినాభివృద్ధి చెందగా చిరకాలమచ్చటనే భవనాశినియందు స్నానసంధ్యాదుల జేసికొనుచు భగవానునారాధించుకొనుచు కాలముగడచినవిధమును గూడ తెలియక కాలక్షేపము చేయుచుండెను. (14-25)

ఇట్లు చాలకాలము గడచినంత అతని మనఃపరిపాకమును పరీక్షింపగోరిన నరహరి యాతని మోక్షకాంక్షను తీర్చకనే చూచుచుండెను. ఇట్లుండ భగవానుడొకనాడు వి(ప్రుని పరీక్షించుటకై తానొక కామినీవేషమును ధరించినవాడై యాతనియెదుట సాక్షాత్కరించెను. భగవానుడు కార్యార్థియై సృష్టించికొనిన రూపమగుటచే నయ్యది నిష్కాములకు సైతము కామో(ద్రేకమును కల్పించుటకు సమర్థమై యుండగలదనుటలో సందియము లేదు. ఆవనిత తన రూపయౌవనలావణ్యసంపదను తన శక్తికి మించిన తీరున వినియోగించి వి(ప్రుని చిత్తము నాకర్షించి తపోవిఘ్నముచేయుటకై తలపడెను. ఆకారము ఇంగితము చేష్టితములచేత నాతని నాకర్షింప యత్నించెను. ఆ యత్నములు విఫలము కాగా ఒకానొక రహస్యసమయమున నాతని సమీపించి లేనగవుతో నాతని కరమును తనకరముచే బలాత్కారముగ నీడ్చెను (26-31)

(బ్రాహ్మణుడును ధైర్యము వీడక భగవదను(గహాయత్తచిత్తముతో నాయంగన కరమును మహా(ప్రయత్నముతో విడిపించుకుని తనకు సంభవించిన పరిభవమునకు దుఃఖించుచుండగా జ్వలనార్క (ప్రతీకాశములగు మణికుండలములను ధరించిన శ్రీనరసింహదేవుని దివ్యమంగళ వి(గహము మా(త్రమే యాతనికట్టెదుట సాక్షాత్కరించెను. ఆయంగనలేదు.

భక్తశిఖామణియగు భూరి(శ్రవునియందు (ప్రసన్నుడగు భగవానుడు అంగనారూపమును విడచి నరసింహరూపియై వెలసి యాతని నాదరించి ‘ఓ భూరి(శ్రవా! నీతపమునకు సంతసించితిని. (బ్రహ్మాదులకును అలభ్యమగు నాపరమపదమును నీకను(గహించితిని. మోక్ష(ప్రతిబంధమగు నా సంకల్పరూపమైన నీపాపము భవనాశిని తీర్థస్నానమువలన నశించినది అని వరమిచ్చెను (34-35)

ఇట్లని యను(గహము జేసినట్టియు దివ్యపీతాంబరాలంకృతుడును అ(ప్రతిమాన కాంతివిలసితుండును నగు నరసింహదేవుని సేవించి పులకితగా(త్రుడైన భూరి(శ్రవుడు భక్తితో నమస్కరించి ఇట్లని (ప్రార్థించెను (36)

‘ఓ దేవా ! అను(గహింపుము. దవదావమునకు మించిన దుఃఖమును కలిగించెడి ఈ సంసారమందు నాకు మరుజన్మములేకుండునట్లు చేయుము ఏ జన్మమునందెచ్చట యెప్పుడు జన్మించినను నీ పాదపద్మములందు నిరంతరమగు భక్తి నాకు అనువర్తించునట్లు వరమునొసంగుము. నీకు సర్వకాలసర్వావస్థలందును కింకరుడనై యుండునుగాక ’ యని (ప్రార్థింపగా కరుణావరుణాలయమగు భగవానుడు వల్లెయని భూరి(శ్రవునకు ఇతర దురవాపమగు శ్రీ వైకుంతపదమునిచ్చి భవనాశిని తీర్థస్నానమహిమును (ప్రకాశింపజేసెను. (36-38)

భక్తులను (ప్రసన్నులను కంటికిరెప్పవలె కాపాడెడి అవ్యయాత్మకుడును పరాత్పరుడననగు శ్రీనారసింహభగవానుడంట స్వస్థుడై మణిరత్న కల్పితమును మహాఘర్మమును విమలమును మనోహారియునగు తన దివ్యాలయమునకు విజయముచేసెను. (39)

భూరి(శ వుండును ఖాదిరీక్షే(త్రమందలి భవనాశినీ పుష్కరిణియందు స్నానముచేసిన పుణ్యవిశేషమువలన పాపవిముక్తుడై (బ్రహ్మాదులకును దులర్భధమగు పరమపదమును చేరెను. (40)

పం(డెండవ అధ్యాయము

నారదుడు అడుగుచున్నాడు :

‘ఓ గౌరీరమణా! నీవు ఖా(ద్రీనగరమున కా పేరు కల్గిన కారణమును చెప్పితివి. అచ్చటి భగవానునకు ఆ పేరు కల్గుటకు కారణమును తెలియజెప్ప వేడెదను. ఈ పేరు (క్రొత్తగను వింతగను ఉన్నది. ఆ వివరమును తెలియబలుకు’ మని కోరినంతట శంకరుడు చెప్పుచున్నాడు. (1-3)

ఓ నారదమౌనీం(ద్రా ! నీ (ప్రశ్నముకు సమాధానమును చెప్పెదను. సావధానముగ విని జ్ఞాపకముంచుకొనకోరెదను. పూర్వకాలమందు జరిగిన విష్ణుశర్మయను (బ్రాహ్మణోత్తముని చరి(త్రమందు నీ (ప్రశ్నకు సమాధానము తెలియగలదు. వినుము. (4)

పూర్వము దుర్వాసునిశాపముచే వృక్షమై జనించిన ముని కుమారుని శాపమును పోగొట్టి అనితరసులభమగు మోక్షమును సైతమాతని కను(గహించి మునిజనావాసమగు వేదారణ్యమను ఖాదిరీక్షే(త్రమందు అర్జుననదీతీరమున లోకోజ్జీవమును సంకల్పించి (శ్రియఃపతి నరసింహరూపమున నర్చారూపియై వెలసియున్నాడుగదా. అప్పుడు భగవానుడు తనయావాసమును నదియొక్క తూర్పుఒడ్డున సంకల్పించికొనెను. ఆ (ప్రాకృతమగు పరమపదము నుండి (ప్రాకృతమగు భూమికి దిగుట కృపాకార్యముకాక వేరేమున్నది ? ఆవల వారి దివ్యాలయమునసుసరించి నగరము నిర్మింపబడినది. (5-7)

పూర్వకాలమందు (బ్రహ్మమానవసపు(త్రుడగు వైఖానసుడను మునికలడు. అతడు సకలకలాపారీణుడు. ఆచారసంపన్నుడు. జ్ఞాతృజ్ఞానజ్ఞేయముల నెరిగినవాడు. విచక్షణుడు. అతనికి తపస్సంపన్నుడగు విష్ణుశర్మయను పు(త్రుడు కలడు. ఒకానొకప్పుడు తం(డ్రి సకల విద్యాపారంగతుడగు కుమారునిజూచి తత్త్వజ్ఞానోపదేశము నొందుటకై పితామహుని చెంతకాతని పంపెను. అట్లే విష్ణుశర్మ పితామహుని యొద్దకుపోయి నమస్కరించగా (బ్రహ్మ యాతని నోదార్చి తన చేతులతో లేవనెత్తి కుశల(ప్రశ్నమడుగుచు తాను వచ్చిన కారణమును విశదముగ నెరిగింపుమని స్మితపూర్వముగ నడిగెను. విష్ణుశర్మయు సంతష్టుడై తడబాటులేకుండ ఇట్లని (ప్రత్యుత్తరమొసంగెను. (8-13)

‘నేను నా తం(డ్రి సన్నిధిలో నేర్చిన విద్యనంతను విన్నవించెద’ నని చెప్పి అట్లే వినిపించి వినయముతో వెండియు నిట్లని(ప్రార్థించెను. ‘మహానుభావా! నాకొక కోరికె కలదు. నీవు నీ నాల్గు ముఖములతో నాల్గువేదములను అధ్యయనము చేయుచున్నావు. చేయించుచును ఉన్నావు. ఆ వేదములు అనంతములు. అల్పజ్ఞులమగు మాబోటులకు దురధిగమములు. ఆవేదములందు ఇమిడియుండిన సత్సం(ప్రదాయసిద్ధమగు సారమును నాకుపదేశింపవేడెదను’ అని యుడుగగా చతుర్ముఖుడు (ప్రీతుడై విష్ణుశర్మను పలువిధములుగ (ప్రశంసించి వరము నడుగమని చెప్పెను. పర(ప్రదుడగు పితామహుని సమక్షమున విష్ణుశర్మయు భయము విడచి తనకు మోక్షము కావలయుననియు ఏ ఇతరరేచ్ఛగాని లేదనియు మోక్షమునకు మార్గము నుపదేశింపుమనియు వేడెను. అందుకు పితామహుడచ్చెరువొంది ‘ ఓ కుమారా ! నీవు పసివాడవు. సర్వేశ్వరుని లీలావిభూతియందు చేతనులకు కర్మమూలముగ సుఖదుఃఖానుభవము (ప్రాప్తమైయున్నది. చిరకాలము భగవదాజ్ఞారూపములగు కర్మల ననుష్ఠించి సంసారమందలి సుకదుఃఖములను అనుభవించిన గాని మోక్షము లభింపదు. మోక్షమనగా భగవదను(గహమే. ఈ పసితనముననే నీవా కోరికెను కోరకుము అని చెప్పగా (ప్రవృత్తి ధర్మస్వరూపమును దానిననుష్ఠించువారల కపవర్గము నను(గహించెడి పరమ పురుషుని వివేకమును తనకానతీయమని విష్ణుశర్మ వెండియు పితామహునడిగెను. (14-24)

అందుకు పితామహుడును ‘దక్షినాపథమందు వేదారణ్యమను భూభాగము కలదు. అది పవి(త్రమైనచోటు. అందు అర్జునతీర్థమను నొక్కనిది కలదు. ఆ నదికి (ప్రాక్తటమందు మద్దివృక్షములుల వనమున్నది. ఆ (ప్రదేశమునకేగి నీవు తపమొనరించు మని చెప్పి యంతహిర్హితుడుకాగా వి(ప్రకుమారుడు (బ్రహ్మచెప్పిన స్తో(త్రా(ద్రియందు పశ్చిమభాగమున వేదారణ్యమునకు వచ్చి అర్జుననదీతీరమును చూచి తుష్టుడై నదియందు స్నానానుష్టానముల జేసికొని భగవానుని దర్శించి ‘సోహం’ భావనతో నిర్విఘ్నముగ తపస్సును సాగించుకొనుచుండెను. ముండ్లపై నిలచి (ప్రాణాయామనిష్టుడై అష్టాక్షరమహామం(త్రమును జపియించుచు దేహాభిమానమును విడచినవాడై ఏకా(గ్రచిత్తముకలిగి తపస్సుచేయుచుండెను (25-31)

ఇట్లు చాలా కాలము గడిచినవెనుక తపస్సంపన్నుడగు దుర్వాసమౌనీం(ద్రుడు విష్ణుశర్మయుండు (ప్రదేశమునకు వచ్చెను. విష్ణుశర్మ సమాధియందుండి దుర్వాసుని రాక తెలియక పోవుటచే మౌనముననుండెను. దుర్వాసుడాయంశమును పరామర్శింపక వి(ప్రకుమారుడు తనరాకనెరిగియు తనకు స్వాగతము చెప్పక అవమానించెనని యెంచి కోపించినవాడై నే(త్రములందుండి (క్రోధాగ్నిని వెడల(గక్కుచు విష్ణుశర్మను వృక్షమవు కమ్మని శపించెను. మరల పరామర్శించి చూచి దగ్గరకువచ్చి ‘ ఓ వి(ప్రరకుమారా ! నీవు తపస్సు చేయుచున్నట్లున్నదే’ అని పరిహసించెను. విష్ణుశర్మయు (ప్రజ్ఞదెచ్చుకొని మహర్షిశాపమును తెలిసికొని భయముచెంది భగవన్నామమును స్మరించుచు సమాధి నుండి లేచి దుర్వాసుని (ప్రత్యుత్థానాభివాదనములచే గౌరవించి ‘ ఓమహానుభావా! నేను నా హృదయమందు భగవానుని ధ్యానించుచు పరవశుడనై నీ రాకను గుర్తించలేక పోయినందుకు నన్ను మన్నింపుము. భాగవతాపచారము సహ్యముకానిది. నేను సమర్పించెడి పాద్యమును అఘర్యమును యథాశక్తిగ చేయు నుపచారములను దయతో స్వీకరింపుము అని వేడెను. దయామయుడగు దుర్వాసుడును పశ్చాత్తాపముతో విష్ణుశర్మ (ప్రార్థనను ఆలకించి (ప్రసన్నుడాయెను (32-39)

అంత విష్ణుశర్మ ధైర్యముజెంది దుర్వాసముని పాదములపైబడి దీనమానసముతో తనకు శాపాంతము నను(గహింపుమని కోరెను. దుర్వాసుడాతని చేతులతో లేవనెత్తి నిమిరి యంకమందు చేర్చుకొని యాశ్వాసమరచి యానందభాష్పములు (వ్రాలుచుండగా ఇట్లనెను. ‘ ఓ కుమారకా! భయపడకుము. నీవు వృక్షమైపుట్టినను త్వరలో శాపమోక్షము కలుగ గలదు. నా శాపము వ్యర్థము కాజాలదు. నీవు వృక్షమై జన్మించక తప్పదు. నీవొక పుణ్యక్షే(త్రమందు వృక్షజన్మమును పొందెదవు. అది (ప్రథమ లాభము. ఆ (ప్రదేశమునకు భక్తవత్సలుడు శ్రీవత్సలాంఛనుడు పీతాంబరాలంకృతుడు వనమాలావిరాజితుడు శంఖచ(క్రగదాపద్మధరుడు శ్రీభూనాయకుడు గరుడవాహనుడునగు భగవానుడు నీ పూర్వ జన్మ సుకృతముచే (ప్రసన్నుడై త్వరితముననే స్వయముగ రాగలడు. (40-45)

ఆయనరాక సకలలోక క్షేమంకరముకూడ కాగలదు. ఆ (ప్రదేశమున గూడ చెట్టువై నిలచిన నీ మూలముననే యాతడు నరసింహరూపముతో సాన్నిధ్యము చెంది నీ శాపవిమోచనము చేయగలడు. శాపవిముక్తుడవై నీవు నీయభీష్టమును పొందగలవు అని చెప్పుచుండగనే దుర్వాసుడంతహిర్హితుడు కాగా వి(ప్రకుమారుడు వృక్షరూపము నొందెను. ఇట్లు స్వల్ప కాలము గడచెను. భగవానుడు గరుడారూఢుడై వృక్షమగు విష్ణుశర్మ చెంతకు వచ్చెను (46-48)

వెంటనే వెనుక చెప్పబడిన వృక్షము సమూలముగ కదలుట కారంభించి మరుక్షణమున నా వృక్షము వృక్షరూపమును వీడి విలక్షణమగు మునికుమారుని రూపముదాల్చి యెదుట సాక్షాత్కరించిన భగవానుని పాదములకొరగి యాతని యనన్తనామములను వేరువేరుగ నర్థానుసంధానముతో స్తుతించుచు తనకాతని పాదకమలములయందు దృఢభక్తి నిరంతరముగను నివధికముగను నుండునట్లను(గహింపుమని (ప్రార్థించెను.

వెండియు నీదిగువురీతి నాతడు స్తో(త్రము చేసెను (50)

‘వామపార్శ్వముననున్న శ్రీమహాలక్ష్మి యొక్క భుజముపై నుంచిన హస్తముకల్గి దివ్యకాంతియుతుడై పద్మాసనమున నొక్కపాదమును చాచియు వేరొక్క పాదమును కుంచితముగనుంచియు నాసీనుడై యజ్ఞోపవీతమును దివ్యపీతాంబరమును మణిమయము దివ్యకిరీటమును కౌస్తుభమణితో చేరిన హారములను ధరించి భక్తులను (ప్రసన్నదృష్టితో చూచెడి స్మితవదనముతో సాక్షాత్కరించిన శ్రీఖాదిరీనారసింహునకు నా జోహారులు.

ఓ దేవా ! నీవు చరాచర రూపమగు నిఖిల (ప్రపంచమునకు కారణమవు. నీకు (బ్రహ్మరు(ద్రులు కింకరులు. నిన్ను కీర్తించువారలకు కలియుగము విరోధముకాదు. మహర్షులు నిన్ను సేవించి ధన్యత జెందెదరు. సూర్యునకు నీవు తేజస్సునిచ్చువాడవు. శరణాగతరక్షకుడవు. పుండరీక విశాలనే(త్రుడవు. అవ్యయుడవు. చతుర్భుజములు కలవాడవు. శంఖచ(క్రముల ధరించెదవు. పీతాంబరధారివి. మకరకుండకేయూరముక్తాహార కాంచీగుణమణిపాదకములచే నీ దివ్యమంగళవి(గహములంకరింపబడినది. శ్రీదేవియు భూదేవియు నీరాణులు. నీకు పక్షీం(ద్రుడు వాహనము. నూతన వసంతోత్సవము నవధరించి విజయముచేసిన నిన్ను నేను శరణము వేడెదను. నన్నను(గహించి ఇదే రూపముతో నీవిచ్చటనే నిత్యవాసము సంకల్పింపుము. నీ పాదపద్మములను నాశిరముననుంచుము నేనును నా వంశీయులును వైఖానస శాస్త్రముచే నిన్నారాధింతుము. మేము చేయునట్టి నిత్యములు నైమిత్తికములు, కామ్యములగు నారాధనమును ఉపచారములను కృపతో స్వీకరింపుము’ అని (ప్రార్థింపగా భగవానుడచ్చట సాక్షాత్కరించిన నరసింహరూపముతో నట్లే యర్చకపరాధీనమగు సర్చాస్వరూపము నవధరించి సు(ప్రష్ఠితుడై నిలచెను. ఆకారణముచే ఖా(ద్రినరసింహుడను వ్యవహారము కల్గెను.

(52-59)

చతుర్ముఖునిచే యారధింపబడి ప్రసన్న వదనారవిందము కలవాడైన లక్ష్మీపతియగు శ్రీఖాద్రి నరసింహదేవుని నమస్కరించెను.

దేవతలను బ్రాహ్మణులను సంరక్షించు వ్యాజమున రాక్షససంహారముచేసి సకల లోకసంక్షేమమును కల్పించెడి శ్రీ ఖాద్రినరసింహదేవుని నమస్కరించెను. (61)

సర్వేశ్వరుడై లోకములను వృష్టిసృష్టిచే పరిపాలించెడి ఆయా లోకేశరులకంతర్యామియై సర్వచేతనాచేతనములకు హితైకచింతనము చేయు ఖాద్రినరసింహదేవుని దుష్టములగు నాధివ్యాధుల నివారించు వైద్యుడని నమస్కరించెదను. (63)

ప్రహ్లాదుని రక్షించుటచే ప్రాజ్ఞుడై ప్రసిద్ధిజెంది యానందించెడి ఖాద్రినరసింహదేవుని నపమృత్యునివారకుడని నమస్కరించెను (64)

తీక్షణములగు కోరపండ్లు నఖములుకల్గి మహాభయంకరరూపము గల ఖాద్రినరరసింహదేవుని కాలమృత్యునివారకుడని నమస్కరించెదను.

దివ్యతేజస్సుతో ప్రకాశించెడి చంద్రసూర్యులే నేత్రములై వంకరలగు కనుబొమలుగల ఖాద్రినరసింహదేవుని సర్వసంపత్ప్రదాతయని నమస్కరించెదను (66)

రాక్షసశ్రేష్ఠుడగు హిరన్యాసురుని వక్షంబు భేదించిన ఖాద్రి నరసింహదేవుని దుష్టేంద్రియ శిక్షకుడని నమస్కరించెదను. (67)

దేవతలకు మందారవృక్షమై చిరునగవుతో భక్తులకు స్వాగతము చెప్పెడి ఖాద్రినరసింహదేవుని నా నందదాతయని నమస్కరించెదను (68)

ఇట్లని విష్ణుశర్మచే చెప్పబడిన ఖాద్రినృసింహదేవుని స్తోత్రము పద్యములను త్రికాలములందు భక్తితో ననుసంధించువారలకు అపమృత్యువు వలనను కాలమృత్యువు వలనను భయము లేదు (69)

మరియు విష్ణుశర్మ ఇట్లని స్తుతించెను. నిన్ను వైఖానస శాస్త్ర రీతిని నేనును నా వంశీయులును పూజింతుము. ఇతరాగమములను నీవు పరిగ్రహింపవు. హే ఖాదిరీశా ! ప్రసన్నుడవు కమ్ము. (70)

నీ పాదములకు మ్రొక్కునపుడు దేవేంద్రుని కిరీటమందలి రత్నములకాంతి నీకు నీరాజనమైయుండును. అట్టి దివ్యవైభవముగలదేవా ! మా పాపములను పోగొట్టుము. ప్రసన్నుడవు కమ్ము. (71)

పూర్వము గజేంద్రుడు దుర్వాసుని శాపఫలమును చిరకాలమనుభవించి శాపాస్తమున నొక్క బలసంపన్నుడగు నక్రరాజుచే ఇంద్రద్యుమ్న సరస్సున పట్టుబడి చిరకాలము క్లేశమును పొంది తన పౌరుషము సర్వవిధముల వ్యర్థముకాగా నీ నామమును స్మరియించిన మాత్రమున నక్రవక్త్రము నుండి విడిపింపబడి భగవానుడవగు నీ పరివారములో చేర్చబడుట ప్రమాణ ప్రమితము, ప్రసన్నుడవై సంసారబద్ధులమగు మమ్ములను ఈ బంధము నుండి రక్షింపుము (72)

పూర్వమందు గౌతమపత్ని భర్తృశాపముచే శిలయై పడియుండి శ్రీరామావతారమందు నీపాదరజంబుసోకి నిజరూపము నొందెను. అట్టి నీ పాదరజమును మాకనుగ్రహించి ప్రసన్నుడవు కమ్ము (73)

పూర్వము పాండవుల ధర్మపత్నియగు ద్రౌపది రజస్వలయై యుండగా క్రూరులగు కౌరవులామెను సభకీడ్చినప్పుడాయమకు నీ నామస్మరణము వలన రక్షణము కలిగెను. మమ్ములను విషయములలోని కీడ్చెడి దుష్టేంద్రియముల బారినుండి రక్షింపుము. ప్రసన్నడవు కమ్ము. (74)

పూర్వము క్రూరరాక్షసుల బాధల నుండి దేవతలను రక్షించితివి. నీవు సర్వాంతర్యామివి. అంతరదృష్టిలేని మేము నీయంతర్యామిత్వము నెరుగకున్నాము. నీవే మాకు బుద్ధిప్రదానముచేసి నిన్ను తెలిసికొనునట్లు అనుగ్రహింపుము. ప్రసన్నుడవు కమ్ము. (75)

ఓ జగన్నాథా! నీవు సర్వవ్యాప్తివై యుందువు. మేము ప్రమత్తులమై నిన్ను స్మరియింపక యేమరియున్నను నీవుగా మమ్ములను మేలుకొలిపి హితమును చేతువు. భక్తార్తిశమనమునకై నీవు సకలవిధ ప్రహరణాయుధములను సర్వదా ధరింతువు. మాయందు ప్రసన్నుడవు కమ్ము. (76)

కోపించిన దుర్వాసునిచే శపియింపబడి కంటకావృతము వృక్షమై జన్మించిన నాకు నీపాదపద్మముల స్పర్శముచే శాపమోక్షముకల్గి ధన్యుడనైతిని. నీవు భక్తులను కాపాడెడి ప్రభుడవనుటకు నేను సాక్షినై యనుభవించుచున్నాను. నన్ననుగ్రహింపుము. (77)

విష్ణుశర్మచే రచియింపబడిన భుజంగ ప్రయాతవృత్తరూపమై పరమార్థ గర్భితమైన ఈస్తోత్రమును భక్తితో ననుసంధించు వారలకు ఈ దేహాంతమున మరల పుట్టుల యనునది కలుగదు. వారలు నరసింహ దేవుని ప్రసాదమువలన పరమపదమును చేరుదురు. (78)

వేయేల ! శ్రీనారసింహుని నామమును స్మరించినమాత్రమున మోక్షముకల్గుట సిద్ధము. నామస్మరణముచేసెడి వారలపుణ్యము అగణ్యము. ఆవల విష్ణుశర్మ భగవదనుగ్రహశ్రీయుక్తుడై పరమానందముతో స్వాశ్రమమున కేగెను. ఇట్లని నృసింహదేవునికి ఖాద్రినృసింహుడను ఖ్యాతికలిగిన విధమెరుంగదగినది.

ఇది శ్రీ బ్రహ్మాండపురాణమున నృసింహదేవునకు ఖాద్రినృసింహుడను వ్యవహారము కల్గుటకు కారణమును నిరూపించినది పంద్రెండవ అధ్యాయము.

## పదమూడవ అధ్యాయము

నారదుడు అడుగుచున్నాడు :

ఓ పార్వతీనాథా ! శ్రీ నరసింహుని వైభవమును నీవు చెప్పగా విస్తరించి వినియుంటిని. ఇంకను నాకు చెప్పదగిన విశేషములుండునేని వానిని సైతము వినగోరెదను. నీవుపదేశించినది ఆప్తవాక్యము కావున సత్యమనుటలో సందియము లేదు. అయ్యది సకల లోకములకు హితకరమగును. నా ప్రార్థనను ఆదరించి ప్రత్యుత్తరమొసంగుము. భగవన్నామస్మరణము తదారాధనము లోకహితమనుట నిశ్చయమే. ఐనను ఎక్కువ కష్టములేకుండ సులభమారముగా తరించుటకు ఏ క్షేత్రముత్తమమైనది. దయతో నా కెరిగింపుము (1-4)

సంజీవనియను నొక్క లత స్వర్గలోకమున నున్నట్లు వినుచున్నాము. అమృతము కూడ దేవలోకమందే యున్నది. స్వర్వైద్యుడగు ధన్వంతరి భగవానుడు దేవేంద్రునికే ఆరోగ్యమును చేకూర్చుచున్నాడు. అట్లే దేవ వైద్యులగు నశ్వినీదేవతలు కామధేనువు కల్పవృక్షము ఒక్కటి యననేల యేయే పదార్థము సారవంతమైనదో ఆయా పదార్థము స్వర్గలోకమందే కలదు. మర్త్యులకది దుర్లభమై ఉన్నది. తపస్సంపన్నులగు యేకొద్ది మనుష్యులకు మాత్రమే బహు ప్రయత్నమసాధ్యముగ అట్టి శ్రేష్ఠ పదార్థములు లభించుననియు వినుచున్నాము. కావున సంజీవనిలత కంటెను అమృతము కంటెను కూడ దేవతలకును మానవులకును ఈప్సితమగు నుత్తమ పదార్థమును నాకు తెలియజెప్పుము. (5-8)

భారత భూమి యందు లెక్కకు మిక్కిలిగ సాగరములు నదులు నదములు సరోవరములు పర్వతములు వనములు ఉపవనములు దేవాలయములు కలవ. తోతాద్రినై మిశము సాలగ్రామము పుష్కరము కాశి గయ ప్రయాగ శ్రీరంగము శ్రీముష్ణము వేంకటాచలము బదరికాశ్రమమను మొదలగు పుణ్యక్షేత్రములున్నను అయ్యవి ఒక్కొక్కటి ఒక్కొక్క ఫలమును మాత్రమే ప్రసాదించుటకు సమర్థములైనవని చతుర్ముఖుడు చెప్పగా వినియుంటిని. ఈ క్షేత్రములన్నియుచేరి ఎంత గొప్పవో అంతకంటె నెక్కువ ఫలము నీయగల క్షేంత్రము ఖాదిరీక్షేత్ర మొక్కటి కలదనియు వింటిని. స్త్రీలు, పురుషులు మనుష్యులు దేవతలు వర్ణాశ్రమాచార సంపన్నులు వర్ణాశ్రమాచారబాహ్యులు పుణ్యాత్ములు పావులు వీరువారని తారతమ్యములేక సర్వులకు స్నానపానాదులకు అనుష్ఠానాదులకు యోగ్యమైన తీర్థవిశేషములుగలట్టి ఖాదిరీక్షేత్రము సర్వక్షేత్రములలో నుత్తమోత్తమమైనదనియు అందలి జలము త్రాగువారకు వేయేల ! ఆజలములను కంటితో చూచువారలకు చూడకున్నను మనసులో స్మరించువారలకును ఆయురారోగ్య సంపత్తియు పురుషులకు అనుకూల స్త్రీ లాభమును స్త్రీలకు అనుకూలవరలాభమును కల్గి దాంపత్య సుఖము కుటుంబవృద్ధి సంపదృద్ధి ఎడతెగని శోభనపరంపర కల్గి సకల పాపములు పోయి వైష్ణవలోకప్రాప్తియు కలుగునని యందురు. ఇంతటి గొప్ప మహిమము కలుగుటకు యెట్టి కారణముండునో తెలియగోరెదను' అని అడుగగా శంకరుడిట్లని చెప్పెను. (9-16)

ఓ నారదా ! నీవు చెప్పినదంతయు సత్యమే. ఆ తీర్థవైభవమును చెప్పుట చేతకాని పని. ఐనను యథాశక్తిగా చెప్పెద వినుము.

పూర్వకాలమున భృగువు అని యొక మహర్షి యుండెను. ఒకానొక వసంతకాలమందు ఖాద్రి నరసింహదేవుని బ్రహ్మోత్సవమును సేవించుటకై నానాదేశముల నుండి మహర్షులెందరో విజయముచేసి శ్రీనాథుని యుత్సవమును సేవించుచుండిరి. ఒకనాడు మహర్షుల సదస్సునందు భృగుముని భగవత్కథలను వినిపించుచుండెను. పూర్వ మొకప్పుడు భృగుమునిచే తాను శమింపబడిన యంశమును స్మరించుచు చతుర్ముఖుడు మునియందసూయ చెంది నన్ను పిలచి 'ఓ శంకరా ! మనలనిరువురను ఈ భృగువు శపించుటకు మరచితివా !' యని హెచ్చరించి భృగుని ప్రక్కకు పోయెను. నేనును 'ఔను' ! అని తలయూచితిని. అంతట భృగువు నవమానించదలచిన బ్రమ్మ యాతని గరవుడని సర్పములను ప్రేరేపించెను. సర్పమూలాతనిగరచి నిర్వీర్యములై పారిపోయెను.

బ్రహ్మము భగ్నదర్పుడై భృగువుననునయించి యపచారమును నివేదించి క్షమాపణమును వేడెను. ఏనాడో పరీక్షించి భృగువు స్థాపించిన విష్ణుసర్వేశ్వరత్వ సిద్ధాంతమును బ్రహ్మ స్వయముగ అంగీకరించి విష్ణువే సర్వదేవోత్తముడు సర్వశరీరి సర్వాంతర్యామి సర్వస్వామి సర్వసుహృత్తు అని యుద్ఘోషించి శ్రీ మహావిష్ణుని నమస్కరించెను (29-31)

భృగువు సంతసించి బ్రహ్మయభీష్టమును చెప్పుమని యడుగగా బ్రహ్మ తన యభీష్టము నిట్లని చెప్పెను. 'విష్ణువు వేదాస్తవేద్యమగు పరబ్రహ్మయైనచో పరబ్రహ్మపదార్థము వేదాస్తములందు చక్షువులకు వాక్కుకు మనసుకు ఆగోచరమని చెప్పబడుటచే యాతనికొక దివ్యమంగళవిగ్రహఎము కల్గుట యెట్లు సంభవించునను సంశయము నాకు కల్గినది. ఆదివ్యశక్తిని మాకు కనుపింపజేయగోరెదను' అని యడుగగా భృగువు సంతసించి తన హృదయకుహరమందుండి ధ్యానయోగముచే భగవానుని దివ్యమంగళవిగ్రహమును సాక్షాత్కరింపజేసెను. 'ఆహా! ఏమి ఈ రూపము, ఇట్టి దివ్యమోహనరూపము స్వర్గమర్త్య పాతాలములందెచ్చటను కనుబడలేదు అని పరమాశ్చర్యముతో చెప్పుకొనిరి (29-37)

అచ్చట చేరినది సాధారణగోష్టి కాదు. బ్రహ్మను ఆరంభము చేసికొని శాండిల్యుడు జహ్ను జాబాలి విశ్వామిత్రుడు అత్రి గౌతముడు కణ్వుడు గోభిలుడు మాండవ్యుడు వసిష్ఠుడు అంగిరసు శాతాతపుడు శౌనకుడు భారద్వాజుడు కుండినుడు జమదగ్ని మృకండు మార్కండేయుడు దత్తిలుడు దుర్వాసుడు గాలవుడు గార్గ్యుడు పులస్త్యుడు కపిలుడు హారీతుడు పులహుడు దక్షుడు పుణ్యశ్రుతుడు బహుశ్రుతుడు మొదలగు బ్రహ్మవాదఋషులెందరో కలరు. నేనును పై చెప్పిన భాగవత గోష్ఠితోచేరి పరమానందముతో భృగువును పురుషకారముగ జేసికొని భగవానుని స్తుతియించితిని. భగవానుడు నన్నునుగ్రహించి నాచెంతకు కూడవచ్చెను.

'నీవు సర్వవ్యాపివి సర్వాంతర్యామివి ప్రభుడవు లక్ష్మీపతివి భూతాత్మవు భూతభావనుడవు యజ్ఞేశుడవు యజ్ఞభర్తవు యజ్ఞపాలకుడవు లోకపాలకుడవు సంపూర్తవు ప్రభవిష్ణుడవు విశ్వాత్మకుడవు విశ్వతోముఖుడవు విశ్వపాదుడవు విశ్వకుక్షిని విశ్వనాసుడవు విశ్వనేత్రుడవు విశ్వశ్రోత్రకుడవు సాధుపూజ్యుడవు పుండరీకాక్షుడవు క్షీరార్ణవనికేతనుడవు సర్వచేతనులకు ప్రేరకుడవు కర్మఫలదాతవు భక్తిసేవ్యుడవు పురాతనుడవు ముక్తిపదాతవు భక్తవత్సలుడవు వైకుంఠనాథుడవు లక్ష్మికావాసమైనవాడవు దేవతాసంఘముల నుద్ధరించువాడవు యజ్ఞమవు వషట్కారమవు ఓంకారమవు తనూనపాత్తువు స్వాహాకారమవు స్వధాకారమవుహొర హుతము హవ్యము నైనవాడవు తేజస్సవు మహాకాలరూపివి పర్వతములు తేజస్సువు మహాకాలరూపిని పర్వతములు ప్రమాణములు కలాకాష్ఠాముహూర్తపక్షమాసర్తువులునై యున్నవాడవు అఖండకాలమవు కనకాచలమవు కారణము కార్యము నైనవాడవు ఆద్యంతములునివాడవు చిద్రూపివి ఆత్మభువుడవు. ధైర్యమున కాటపట్టవు విశ్వభోక్తవు అనస్తుడవు అప్రమేయుడవు సర్వవ్యాపివి గరుడధ్వజుడవు స్తవ్యుడవునగు నీకు నమస్కారము.

ఇట్లని పలు విధముల స్తోత్రము చేసి పావమానమంత్రములు పురుష సూక్తము వైష్ణవమంత్రములు నారాయణపరములగు ఏకాక్షరాది సూక్తములు పారమాత్మిక మంత్రములు మొదలగు మంత్రములచే తనక మండలి నందలి పుణ్యోదకములచేత చతురాననుడు భగవానుడగు నరసింహదేవుని కభిషేకము చేసెను (51-52)

బ్రహ్మచే నిర్మింపబడిన పై స్తోత్రమును పఠియించువారలకును వినువారలకును ఖాద్రిప్రభుని ప్రసాదమువలన సలకసంపత్తులు చేకూరును.

భగవానునట్లే భృగుముని యారాధించి ఉపవిష్ణుమంత్రములతో పుష్పాంజలిని సమర్పించి అనేకమారులు సాష్టాంగ ప్రణామములాచరించెను. నేనును బ్రహ్మయుకూడ భగవానుని భృగువును దర్శించుచు ప్రక్కను నిలచితిమి. ఏదో ఆశించుచున్నట్లు మా ముఖవైఖరినిబట్టి చింతించిన ఇంగితజ్ఞుడగు భృగువు మమ్ములను జూచి ఇట్లనెను. (54-56)

ఓ పార్వతీనాథా ! ఒకప్పుడు నిన్ను లింగరూపమవగునట్లు నేను శపించితిని. నీ మూలరూపమట్టే యుండక తప్పదు. ఉత్సవ అవసరములో పార్వతీదేవితో కలసిన నీ దివ్యమంగళవిగ్రహమును భక్తులారాధింతురుగాక. ఓ కమలాసనా ! నీయారాధనము యథాపూర్వముగ సత్యలోక మందు జరుగుగాక, భూమండల మందును బహులముగాగాక అక్కడక్కడ నీ కాలయములు నిర్మింపబడుగాక, మీకు చేయబడిన నివేదనములు సాలగ్రామతీర్థముతో చేరినపుడు సేవాకాంక్షులకు గ్రాహ్యములగుగాక, మిమ్ములను పూజించెడి భక్తులకు మీయధికారమునకు లోబడి వారి యెడ మీకు ఫలదాత్వాధికారము లభించుగాక అని చెప్పెను. నీ నామస్మరణమువలన భవ (సంసార) మోచనము కల్గుటచే నీకు భవుడను పేరును గూడ సస్వర్థమగుగాక యని నాకు వరమిచ్చెను. (57-60)

మరియు భృగుముని భగవానుని మరిమరి ఇట్లని స్తుతియించెను. దేవాధిదేవుడును భక్తాభీష్టప్రదుడును సర్వాంతరాత్మయునగు ఖాద్రి నృసింహునకు మంగళమగుగాక. అనంతుడు అప్రమేయుడు నిత్యుడు నిధనములేనివాడు విశ్వేశ్వరుడు లక్ష్మీపతియునగు ఖాద్రినృసింహునకు మంగళమగుగాక. విశుద్ధమగు మనసుచే తెలియదగినవాడును బాహ్యేంద్రియములకు గోచరముకానివాడును సర్వవ్యాప్తమగు జ్ఞానముకలవాడును గరుత్మానుని వాహనముగ కలవాడును నగు ఖాద్రినృసింహునకు మంగళమగుగాక. అధోక్షజుడును జగత్పతియు విశేషించి నాకు నాథుడును సనాతనుడును సర్వస్వరూపియునగు ఖాద్రినృసింహునకు మంగళమగుగాక. పరమాత్మస్వరూపుడును ముక్తపురుషులకును అంతరాత్మయు సద్రూపియు చిద్రూపియు ఆనందరూపియునగు ఖాద్రినృసింహునకు మంగళమగుగాక. (61-65)

భృగుముని పైవిధముగ భగవానుని స్తోత్రముచేసి తనయాశ్రమమునకు పోయెను. ఇతర ఋషులును బ్రహ్మయుభగవానుని మహత్త్వమును విని సంతుష్టులై 'సాలగ్రామమూర్తియొక్క తీర్థము అతిపాతకములను నశింపచేయగలదు. ఈ పుణ్యతీర్థము నొక్కమారు త్రాగిననయ్యది దారిద్ర్యము మృత్యువు పాపములు వీట్ల నుండి మమ్ములను కాపాడుగాక' అను మంత్రమును జపియించుచు ధౌతములగు హస్తపాదములు కలవారలై గోకర్ణాకృతియగునట్లు కుడిఅరచేతిని యెడమ అరచేతనుంచి పావనమగు నాతీర్థమును శ్రద్ధాశక్తులతో కూడినవారలై త్రాగి శ్రీనారసింహుని పలుమారులు నమస్కరించి భగవానుని యొద్ద అనుమతి పొంది తమతమ నెలవులకు పోయిరి (66-70)

నేనును అచ్చటి దేవతల నుద్దేశించి మనమిచ్చటనే ఉండెదమని చెప్పితిని. లక్ష్మియు భైరవుడు ఈ యిరువురు మాత్రము సన్నిధియందు నిలిచిపోయిరి. లక్ష్మీదేవి యెడమచేతిలో ఒక పండును కుడిచేతిలో పద్మమును ధరించి ద్విహస్తయైనిలిచియున్నది. భైరవుడును నాలుగు హస్తములలో ఖడ్గము డమరుకము త్రిశూలము కపాలమునను నాలుగాయుధములను ధరించి శిరసున రత్నకిరీటము కర్ణములందు కుండలములు కంఠమందు కపాలమాల ప్రకాశమానమగు యజ్ఞోపవీతము పాదకా అందెలు హస్తములందు కంకణములు ధరించి నిలుచున్నవాడై శ్రీకృష్ణ దేవుని మనసున ధ్యానించుచు రిపుభీకరుడై సన్నిధియం దుండిపోయెను.

'వ్యాసో నారాయణోహరి' యని భగవానుని యపరావతారమును స్తుతియింపబడిన శ్రీ వేదవ్యాసుని కావాసమగు వేదారణ్యక్షేత్రము, అందు శ్రీకృష్ణపరమాత్మ వసియించిన గోవర్ధనాచలము, విష్ణుపాదాంకనముచే పవిత్రతమగు స్తోత్రాద్రి, చతుర్ముఖుని కమండలునందలి పుణ్యోదకములచే భగవత్పాదసరసిజముల నభిషేకించినప్పుడేర్పడి ప్రవహించి కారణాంతరమువలన పాండవమధ్యముని పేరిట వ్యవహరింపబడిన అర్జుననది, శ్వేతపుష్కరిణి, భృగుతీర్థము, లక్ష్మీతీర్థము, వ్యోమగంగ, గరుడతీర్థము, సర్వపాపహరమగు భవనాశినీతీర్థము, శిష్టరక్షణ వ్యాజమున దుష్టరాక్షస సంహారముజేసిన నృసింహభగవానుడు, శ్రుతిమహితమగు వైఖానసార్చనము, ఇందు ఒక్కొక్కటియు మోక్షసామ్రాజ్యమునకు సాధకమై యున్నవి. ఇవియన్నియు కలసి ఖాద్రిక్షేత్రమందొక్క చోట నమరియుండుటచే ఖాద్రిక్షేత్రము సర్వక్షేత్రములలో నుత్తమమైనది. దాననే ఈ పుణ్యక్షేత్రమందు శ్రద్ధాశక్తులతో ఆచరింపబడెడి యజ్ఞము దానము తపము మొదలగు కార్యములన్నియు శీఘ్రకాలమున శతగుణితముగను సహస్రగుణితముగను ఫలించి సాధకులకు ఐహలౌకిక సర్వకామఫలావాప్తిని ప్రసాదించి దేహాంతమున శ్రీనారసింహుని నిత్యనిరత శయానంద శాశ్వత పరమపదమునకు గ్రహించుచున్నవి. ఇదియే ఈ క్షేత్రమునకు ఇతర క్షేత్రములపై గల వైశిష్ట్యము.

ఇట్లని పరమశివుడు సర్వర్షియగు నారదునకు అద్భుతమగు శ్రీ నరసింహదేవుని మహత్త్వమును ఖాద్రీక్షేత్రమందలి తీర్థరాజముల యొక్క పరమ ప్రయోజనసాధనమగు దివ్యచరిత్రమును వివరించెను. ఈ చరితమును వినినవారలకు సంసారభయము అనగా ఇహలోకమందు ఒడుదుడుకులు లేకుండుటయు దేహాంతమున పునర్జన్మము కలుగకుండుటయు నిశ్చయము. అత్యంత శ్రమసాధ్యములగు యజ్ఞదానతపంబులచే ఆయాయధికారులు మోక్షమును సాధింపయత్నించెదరు. ఫలభాక్కులు అరుదు. ఖాద్రిక్షేత్రమునకు తీర్థయాత్రవెడలుట ఖాద్రినిచేరుట తీర్థములందు స్నానానుస్థానదానాదులజేయుట శ్రీనృసింహభగవానుని సేవించి తీర్థప్రసాదములను స్వీకరించుట నను నీకార్యములు యజ్ఞదానతపంబు లంతటి కష్టసాధ్యములు కావు. ఫలము నిశ్చితము.

ఇది శ్రీ బ్రహ్మాండపురాణమున రుద్రనారదసంవాదమందు

ఖాదిరీ మహాత్మ్యగ్రంథమునందలి పదిమూడవ అధ్యాయము

జయత్యాత్మేశ్వరోన్ని ద్రధ్యాసౌధప్రియాతిథి :

శ్రీమత్పుత్రపురీవాస: శ్రీరామ: సీతయాగృహీ ॥

శ్రీ నృసింహార్పణమస్తు

శ్రీవిఖనసమహాగురువేనమ: